
జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# ప్రేమ



Telugu

జ్ఞాని పురుష్ దాదా భగవాన్ నిర్వచించిన

# ప్రేమ

మూల గుజరాతి సంకలనం - డా.నీరు బెహన్ అమీన్

తెలుగు అనువాదం - మహాత్మగణం

**ప్రకాశకులు :** అజీత్ సి.పటేల్
దాదా భగవాన్ విజ్ఞాన్ ఫౌండేషన్
1, వరుణ్ అపార్ట్‌మెంట్, 37,శ్రీమాలి సొసైటీ
నవరంగ్‌పురా పోలీస్ స్టేషన్ ఎదురుగా,
నవరంగ్‌పురా, అహ్మదాబాద్ – 380009
గుజరాత్, భారత్
**ఫోన్:** + 91 7935002100, +91 9328661166/77

**కాపీ రైట్ :** © Dada Bhagwan Foundation,
5, Mamta Park Society, B\h. Navgujarat College,
Usmanpura, Ahmedabad -380014, Gujarat, India.
**Email :** info@dadabhagwan.org
**Tel :** +91 9328661166/77

**All Rights Reserved. No part of this publication may be shared, copied, translated or reproduced in any form (including electronic storage or audio recording) without written permission from the holder of the copyright. This publication is licensed for your personal use only.**

**మొదటి ముద్రణ** : November 2025 (500 Copies)

**భావ మూల్యం** : 'పరమ వినయం', మరియు "నాకు
ఎంతమాత్రం తెలియదు. అదే భావన

**ధర** : Rs. 70

**ముద్రిక** : అంబా మల్టి ప్రింట్
హెచ్.బి.కపాడియా న్యూ హైస్కూల్ ఎదురుగా,
ఛత్రల్-ప్రతాప్పురా రోడ్, ఛత్రల్,
తాలూకా. కలోల్, జిల్లా.
గాంధీనగర్ – 382729, గుజరాత్.
**ఫోన్:** +91 79 3500 2142

**ISBN/eISBN** : 978-81-981667-6-0

**Printed in India**

# త్రిమంత్రం



నమో అరిహంతాణం

నమో సిద్ధాణం

నమో ఆయరియాణం





నమో ఉవజ్ఝాయాణం

నమో లోయే సవ్వ సాహూణం

ఏసోపంచణమోక్కారో,

సవ్వాపావప్పణాసణో

మంగళా ణం చ సవ్వేసిం,

పడమం హవయీ మంగళం

ఓం నమో భగవతే వాసుదేవాయ

ఓం నమో శివాయ

జై సచ్చిదానంద



# దాదా భగవాన్ ఎవరు?

అది జూన్ 1958 లో ఒక సాయంత్రం సమయం సుమారు 6:00, ప్రదేశం రద్దీగా ఉన్న సూరత్ పట్టణ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫార్మ్ నం.3.లో బెంచీ మీద కూర్చునివున్న శ్రీ అంబాలాల్ మూల్జీ భాయ్ పటేల్ అనే దేహమందిరంలో, ప్రకృతిపరంగా, అక్రమ రూపంలో, ఎన్నో జన్మలుగా వ్యక్తమయ్యేందుకు ఆత్రుతగా ఎదురుచూస్తున్న 'దాదా భగవాన్' పూర్ణ రూపంలో ప్రకటితమయ్యారు, ఆధ్యాత్మిక అద్భుతంలా. ఒక గంట సమయంలోనే ఆయనకు విశ్వ దర్శనం అయింది. "నేనెవరు? భగవంతుడు ఎవరు? విశ్వాన్నంతా ఎవరు నడిపిస్తున్నారు? కర్మ అంటే ఏమిటి? ముక్తి అంటే ఏమిటి?" ఇలాంటి ప్రపంచంలో ఆధ్యాత్మిక ప్రశ్నలన్నిటికీ సమాధానం వచ్చింది. ఈ విధంగా దైవం, విశ్వానికి సంబంధించిన ఒక అద్వితీయమైన పూర్ణ స్వరూప దర్శనం కావించింది, దాని ఫలస్వరూపమే శ్రీ అంబాలాల్ మూల్జీ భాయ్ పటేల్, గుజరాత్‌లోని చరోతర్ క్షేత్రంలోని భాదరణ్ గ్రామంలో పాటీదార్, ఒక కాంట్రాక్ట్ పని చేసే వ్యక్తి, అయినా కూడా సంపూర్ణ వీతరాగ పురుషుడు.

"వ్యాపారంలో ధర్మం పాటించాలి కాని, ధర్మాచరణలో వ్యాపారం చేయగూడదు" అనే సిద్ధాంతంతోనే ఆయన జీవితమంతా గడిపారు. ఆయన ఎప్పుడూ ఎవరి దగ్గరి నుంచీ డబ్బు తీసుకోలేదు సరికదా తన ఆదాయం నుంచే తీర్థయాత్రలు చేసే భక్తులకు ఆర్థిక సహాయం చేసారు.

ఆ విధంగా ఆయనకు కేవలం రెండు గంటలలోనే సిద్ధించిన అద్భుతమైన జ్ఞానాన్ని ఉపయోగించి, ఆయన ఎందరో ముముక్షువులకు ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించారు. దాన్ని ఆయన అక్రమ మార్గం అని అన్నారు. అక్రమ అంటే ఒక క్రమం లేని అర్థం. క్రమం అంటే ఒక మెట్టు పైన మరో మెట్టుని క్రమంగా ఎక్కుతూ వెళ్ళటం. అక్రమ మార్గమంటే షార్ట్‌కట్‌లో లిఫ్ట్ ద్వారా పైకి చేరుకోవటం.

ఆయన "దాదా భగవాన్ ఎవరు" అన్న రహస్యాన్ని స్వయంగా చెప్తూ, "మీ ముందు కనిపిస్తున్న ఈ ఆకారం దాదా భగవాన్ కాదు. ఈయన ఎ.ఎమ్.పటేల్. మేము ఒక జ్ఞానపురుషుడను, లోపల ప్రకటితమైనది దాదా భగవాన్. దాదా భగవాన్, 14 లోకాలకు నాధుడు. ఆయన మీలో కూడా ఉన్నాడు. అందరిలోనూ ఉన్నాడు. మీలో అవ్యక్త రూపంలో ఉన్నాడు, నాలో సంపూర్ణ రూపంలో వ్యక్తమై ఉన్నాడు. ఆ దాదా భగవాన్ గారికి నేను కూడా ప్రణామం చేస్తాను"

# ఆత్మజ్ఞానానికి ప్రత్యక్ష లింక్

"నేను నా చేతులతో కొందరికి సిద్ధిని ప్రసాదించబోతున్నాను. నా తర్వాత ముందుకు నడిపేవాళ్ళు ఉండాలి కదా! నా తర్వాత కూడా మనుషులకు మార్గం చూపించేవాళ్ళుండాలి కదా!"

–దాదాశ్రీ

పరమ పూజ్య దాదాశ్రీ పల్లెపల్లెకు దేశవిదేశాలలో తిరుగుతూ ముముక్షువులకు సత్సంగం, ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగిస్తూవచ్చారు. వీరు తమ జీవితకాలంలోనే పూజ్య డా.నీరు బెహన్ అమీన్ (నీరూ మా) కి ఆత్మజ్ఞానాన్ని కలిగించి జ్ఞానసిద్ధిని ప్రసాదించారు. దాదాశ్రీ దేహాన్ని చాలించిన తర్వాత నీరూ మా, ముముక్షువులకు సత్సంగం, ఆత్మజ్ఞాన ప్రాప్తిని నిమిత్త భావనతో చేస్తూవస్తున్నారు. పూజ్య దీపక్ భాయ్ దేశాయ్‌కి దాదాశ్రీ, సత్సంగాన్ని నిర్వహించే సిద్ధిని ప్రసాదించారు. నీరు మా సమక్షంలోనే, ఆమె ఆశీర్వాదంతోనే పూజ్య దీపక్ భాయి దేశవిదేశాలలో ఎన్నో ప్రాంతాలకు వెళ్ళి, ముముక్షువులకు ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగించి వచ్చారు. ఆ పని ఇప్పటికీ నీరూమా దేహాంతం తర్వాత కూడా కొనసాగుతూనేవుంది. ఆత్మజ్ఞాన ప్రాప్తి తర్వాత ఎందరో ముముక్షువులు ప్రపంచంలో ఉంటూ, తమ తమ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తూ, ముక్త పురుషులుగా ఆత్మానందాన్ని అనుభవిస్తున్నారు.

ఈ గ్రంథంలో ముద్రితమైన వాణి, మోక్షార్థుల మార్గదర్శనంలో ఎంతో ఉపయోగకరం. కానీ, మోక్షప్రాప్తి కోసం ఆత్మజ్ఞానాన్ని పొందటం అవసరం. అక్రమ మార్గంలో ఆత్మజ్ఞానాన్ని పొందేందుకు ఇప్పటికీ మార్గం తెరిచేవుంది. దీపకళిక మరో దీపాన్ని వెలిగించినట్లుగానే, ప్రత్యక్షంగా ఆత్మజ్ఞాని నుంచే ఆత్మజ్ఞాన ప్రాప్తిని కలిగించుకొని తన ఆత్మను జాగృతం చేసుకోవచ్చు.

# విన్నపం

జ్ఞాని పురుషులు పూజ్య దాదాభగవాన్ శ్రీముఖం నుంచి వెలువడ్డ ఆధ్యాత్మిక, వ్యావహారిక జ్ఞానానికి సంబంధించిన వాణిని రికార్డ్ చేసి, దానిని సంకలన సంపాదకీయాలతో పుస్తక రూపంలో ప్రచురించటం జరుగుతుంది. వివిధ విషయాల మీద వెలువడిన అద్భుతమైన సారస్వత సంకలనాన్ని ఈ పుస్తకాలలో చూస్తారు. అవి కొత్తగా చేరిన పాఠకులకు కూడా ఒక వరంలా పనిచేస్తుంది.

ఈ అనువాదాలలో, స్వయంగా దాదాజీ వాణిలాగానే వినిపించే విధంగా ఉండేందుకు విశేష ప్రయత్నాలు జరిగాయి. ఈ కారణంగా కొన్ని సందర్భాలలో తెలుగు వ్యాకరణానికి భిన్నంగా ఉందనిపించవచ్చు. కానీ, దాని వెనుకనున్న లక్ష్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది.

ఈ పుస్తకంలో ఎన్నో చోట్ల నిఘంటువులలోని వాక్యాలు కాక, దాదాశ్రీ ఉపయోగించిన వ్యాక్యాలను ఎక్కువ స్పష్టత రావటం కోసం తీసుకుని రాయటం జరిగింది. అందువలన కొన్ని చోట్ల ఇంగ్లీషు పదాలనే దీనికి మూలమైన హిందీ పుస్తకంలో హిందీ పదాలలా రాయటం జరిగింది. అదే దాదాశ్రీ శ్రీముఖం నుంచి వెలువడిన గుజరాతీ మాటలనైతే యథాతథంగా ఇటాలిక్స్‌లో రాయటం జరిగింది. ఎందుకంటే, వాటికి సమానమైన, వాటి పూర్తి అర్థాన్నిచ్చే హిందీ పదాలు లేవు కనుక. కాకపోతే వాటికి దగ్గర్లో ఉన్న హిందీ పదాలను ఆ పుస్తకాలలో చివర్లో ఇచ్చారు.

ఒక జ్ఞాని వాక్యాలను హిందీలో అనువాదం చేయటానికి వారి వంతు ప్రయత్నం చేసామని చెప్తున్నారు. అదే ప్రయత్నం తెలుగులో కూడా జరిగింది. కాకపోతే దాదాశ్రీ అందించిన ఆత్మజ్ఞానాన్ని యథాతథంగా పొందాలంటే, దాన్ని గుజరాతీలో చదివితేనే ఆ పని పూర్తిగా జరుగుతుంది. జ్ఞానపు లోతులలోకి వెళ్ళాలంటే, ఆ వాక్యాలలోని మర్మాన్ని పూర్తిగా అవగతం చేసుకోవాలంటే గుజరాతీ భాషను నేర్చుకోమని మేమివ్వగల సలహా.

అనువాదంలోని లోపాలకు మమ్మల్ని క్షమించవలసిందిగా ప్రార్థన.

# సంపాదకీయం

ప్రేమ అనే పదం వికృతీకరణకి ఎంతగా లోనయిందంటే, ప్రేమంటే ఇదేనా అనే ప్రశ్న ప్రతిసారి మొలకెత్తుతుంటుంది. ప్రేమ ఉన్నచోట అలా జరుగుతుందా? నిజమైన ప్రేమ ఎక్కడ లభిస్తుంది? నిజమైన ప్రేమ అని దేన్ని అనాలి?

ప్రేమ అనే పదానికి సరైన అర్థాన్ని ప్రేమమూర్తి అయిన జ్ఞాని మాత్రమే ఇవ్వగలరు. పెరగకుండా తరగకుండా ఉండేదే నిజమైన ప్రేమ. పెరిగిపోయి మళ్ళీ తరిగిపోయేది ప్రేమ కాదు, ఆసక్తి అనబడుతుంది. ఏమీ ఆశించేది లేనిది, స్వార్థం లేనిది, అవసరం అనేది లేనిది, వక్రదృష్టి లేనిది, ఎప్పుడూ ఒకేలా ఉండేది, పూలు కురిపిస్తే ఇష్టపడటం, తిట్టినపుడు అయిష్టం కలుగనిది, అటువంటి అఘటిత (ఎన్నటికీ తరగని) అమర ప్రేమే సాక్షాత్తూ పరమాత్మ ప్రేమ! అటువంటి అనుపమానమైన ప్రేమ జ్ఞాని పురుష్‌లోను వీతరాగ భగవాన్‌లోను కనపడుతుంది.

మోహాన్ని కూడా మనవాళ్ళు ప్రేమ అనుకుంటారు! మోహంలో ప్రతికార వాంఛ కూడా ఉంటుంది. అది లభించనపుడు లోపల కలిగే ఆవేదనను బట్టి మనం అర్థం చేసుకోవచ్చు అది శుద్ధమైన ప్రేమ కాదని! ప్రేమలో సిన్సియారిటీ ఉంటుంది కాని సంకుచితత్వం ఉండదు. వ్యావహారికంగా మాతృప్రేమని ఉత్కృష్టమైన ప్రేమ అని అంటారు. కానీ అక్కడ కూడా ఏదో మూల ఏదో ఆశించటం, అభావం ఉంటాయి. మోహానికి కారణం ఆసక్తి అని కూడా చెప్తారు.

కొడుకు పన్నెండవ తరగతిలో 90 శాతం మార్కులు తెచ్చుకుంటే తల్లిదండ్రులు సంతోషంతో పార్టీ ఇస్తారు, పిల్లవాడి తెలివితేటలను మెచ్చుకోవటంలో అలసిపోరు. అతనికి ఒక స్కూటర్ తెచ్చిస్తారు. అదే కొడుకు ఆ తర్వాత స్కూటర్‌ని దేనికో గుద్ది స్కూటర్‌ని చిత్తు చిత్తు చేస్తే, అదే తల్లిదండ్రులు అతన్ని ఏమంటారు? తెలివితక్కువ వెధవ, మూర్ఖుడు, ఇక నీకేమీ ఇవ్వం అని అంటారు! నాలుగు రోజుల్లోనే సర్టిఫికేట్‌ని వెనక్కి తీసేసుకున్నారు! ప్రేమ అంతా దిగిపోయింది! దీన్ని ప్రేమ అని అంటారా?

వ్యవహారంలో పిల్లవాడు కాని, నౌకరు కాని మరెవరైనా కాని ప్రేమతోనే ఆధీనంలోకి వస్తారు. మరి ఇతర తెలివితేటలన్నీ చివరకు పనికిరానివని నిరూపితమౌతాయి.

ఈ కాలంలో అటువంటి ప్రేమ వేలాదిమందికి పరమాత్మ ప్రేమ స్వరూపులైన శ్రీ దాదా భగవాన్ నుండి లభించింది. ఒకసారి ఎవరైనా ఆయనలోని అభేదతను రుచి చూసినవారు, ఎంత ప్రాపంచిక జంఝాటాలలో బందీలై ఉన్నప్పటికీ, నిరంతరం ఆయన నిధిధ్యాసన్‌లోను, ఆయన జ్ఞాపకాలతోను ఉంటారు.

వేలాదిమంది విషయంలో సంవత్సరాలతరబడి పూజ్యశ్రీ ఒక్క క్షణం కూడా వాళ్ళకి దూరంగా వెళ్ళరన్నదే ఈ కాలంలోని మహా ఆశ్చర్యకరమైన విషయం. వేలాదిమంది పూజ్యశ్రీ సంపర్కంలోకి వచ్చారు కానీ అందరూ ఆయన కరుణ, ప్రేమ జాలువారటాన్ని వాళ్ళందరి అనుభవంలోకీ వచ్చింది. ప్రతివారికీ, వాళ్ళ మీదనే అధికమైన కృపాకటాక్షం, రాజీపా (గురువుల ప్రసన్న దృష్టి) ఉన్నదనే అభిప్రాయం ఏర్పడుతుంది.

సంపూర్ణమైన వీతరాగుల ప్రేమకి సాటియైనది ఈ ప్రపంచంలో మరేదీ ఉండదు. ఒకసారి వీతరాగి, ఆయన వీతరాగతత్త్వ దర్శనం లభించినట్లయితే, ఆ తర్వాత జీవితమంతా తనకు తానుగా ఆయనకు సమర్పించుకుంటాడు. ఆ ప్రేమని ఒక క్షణమైనా మరచిపోలేడు!

ఎదుటి వ్యక్తికి అధికమైన మేలు ఏ విధంగా కలుగుతుంది అన్న లక్ష్యమే నిరంతరం ఉండటం వల్లనే అటువంటి ప్రేమ, కరుణ ఫలిస్తూ కనపడుతుంది. ఈ జగత్తు ఇంతవరకు చూడనిది, విననిది, దృష్టిలోకి రానిది, అనుభవంలోకి రానిది అయిన పరమాత్మ ప్రత్యక్ష ప్రేమ ప్రాప్తించాలంటే, ప్రేమస్వరూపులైన ప్రత్యక్ష జ్ఞానినే భజించాలి కానీ, ఈ విషయాన్ని వాటిని భాషాపరమైన పదాలలో ఎలా పెట్టి చెప్పగలం?

**–డా.నీరు బెహన్ అమీన్**

# ప్రేమ

## అలౌకికమైన భాషలో ప్రేమ అనే పదం

**ప్రశ్నకర్త:** వాస్తవానికి ప్రేమ అనేది ఏమిటి? నాకు ఈ విషయాన్ని విస్తారంగా వివరిస్తారా?

**దాదాశ్రీ:** ఈ జగత్తులో ప్రేమ అని దేన్ని అంటారో, వాళ్ళు ప్రేమ అనేదాన్ని సరిగ్గా అర్థం చేసుకోకపోవటం వలనే దాన్ని అలా అంటారు. ప్రేమకి పరిభాష ఒకటి ఉంటుందా ఉండదా? ప్రేమకి డెఫినిషన్ ఏమటి?

**ప్రశ్నకర్త:** కొందరు దాన్ని అటాచ్‌మెంట్ అంటారు, కొందరు వాత్సల్యంటారు. చాల రకాల ప్రేమలు ఉన్నాయి.

**దాదాశ్రీ:** లేదు. నిజానికి ప్రేమ అని దేన్ని అంటారో దానికో పరిభాషయితే ఉంటుంది కదా?

**ప్రశ్నకర్త:** నేను మీ నుండి ఎటువంటి ఫలాన్నీ ఆశించకపోతే దాన్ని మనం నిజమైన ప్రేమ అనవచ్చా?

**దాదాశ్రీ:** అసలు అది ప్రేమ కానేకాదు. ప్రేమ అనేది ప్రపంచంలోనే లేదు. అది ఒక అలౌకిక తత్త్వం. ప్రపంచంలో అలౌకికమైన భాషని ఎప్పటి నుంచి అర్థం చేసుకోవటం ప్రారంభిస్తారో, అప్పటి నుంచే ప్రేమ ఉపాదన జరుగుతుంది.

**ప్రశ్నకర్త:** ఈ జగత్తులో మనకి చెప్పిన ప్రేమ ఏమిటి?

**దాదాశ్రీ:** ఈ జగత్తులో ప్రేమ అనే పదం ఏదైతే ఉందో, అది అలౌకికమైన భాషకి చెందినది. దాన్ని లోక వ్యవహారంలోకి తీసుకునివచ్చారు. ఇకపోతే మనవాళ్ళు ప్రేమ అనేదాన్ని అర్థమే చేసుకోరు.

## ఇందులో నిజమైన ప్రేమ ఎక్కడుంది?

మీలో ప్రేమ అనేది ఉందా?

మీ పిల్లల మీద మీకు ప్రేమ ఉందా?

**ప్రశ్నకర్త:** ఉంటుంది కదా!

**దాదాశ్రీ:** మరి ఏదైనా ఒక రోజు వాళ్ళని కొడతారు కదా? ఏ రోజూ పిల్లలను కొట్టలేదా? కోప్పడలేదు కూడానా?

**పశ్నకర్త:** ఎప్పుడైనా కోప్పడవలసివస్తుంది కదా!

**దాదాశ్రీ:** ప్రేమ అనేది ఎలాంటిదంటే ఒక్క దోషం కూడా కనపడదు. కనుక తప్పు అనేది కనిపిస్తే అది ప్రేమే కాదు. మీకు అలా అనిపిస్తోందా? నాకు వీళ్ళందరి మీదా ప్రేమ ఉంది. నాకు ఇంతవరకు ఎవరి దోషమూ కనిపించలేదు. మరి మీకు ఎవరి మీద ప్రేమ ఉందో చెప్పండి నాకు? 'నా దగ్గర ప్రేమ సిలక్ (పెట్టుబడి) ఉంది' అంటారు. ఏది మరి అది?

## నిజమైన ప్రేమ ఏమీ ఆశించనిదై ఉంటుంది

**ప్రశ్నకర్త:** అంటే భగవంతుని మీద ప్రేమే, ప్రేమ అనబడుతుంది కదా?

**దాదాశ్రీ:** కాదు. భగవంతుని పట్ల మీద కూడా మీకు ప్రేమ లేదు! ప్రేమనేదే వేరు. ప్రేమ అనేది ఏమి ఆశించీ ఉండగూడదు, ఏమీ ఆశించనిదై ఉండాలి. భగవంతుని పట్ల ప్రేమే ఉంటే, ఇతరుల మీద ప్రేమ ఎందుకు లేదు?

వాళ్ళతో మీకేదో పని ఉంది. తల్లి ఎడల ప్రేమ ఉంటుందంటే అక్కడ ఏదో ఆశించేది ఉంటుంది. కానీ ప్రేమ అనేది దేన్నీ ఆశించనిదైయ్యుండాలి. నాకు మీమీద కూడా ప్రేమ ఉంది, వీళ్ళందరి మీదా ప్రేమ ఉంది. కానీ నాకు దాని వెనక ఆశిస్తున్నదేమీ లేదు.

## ప్రేమలో స్వార్థం ఉండదు

పోతే, ఈ జగత్తులో స్వార్థమే ఉంది. 'నేను' అనే అహంకారం ఉన్నంత వరకు స్వార్థం ఉంటుంది. ఇక, స్వార్థం ఉన్నచోట ప్రేమ ఉండదు. స్వార్థం ఉన్నచోట ప్రేమ ఉండటం జరగదు, ప్రేమ ఉన్నచోట స్వార్థం ఉండటం జరగదు.

అందువలన, స్వార్థం లేని చోట శుద్ధమైన ప్రేమ ఉంటుంది. స్వార్థం ఎప్పుడు ఉండదు? 'నాది, నీది' అనేది లేకపోతే స్వార్థం ఉండదు. 'నాది, నీది' అనేది ఉన్నచోట స్వార్థం తప్పక ఉంటుంది. 'నాది, నీది' అనే చోట అజ్ఞానం కూడా ఉంటుంది. అజ్ఞానం వలనే 'నాది, నీది' అనేవి ఏర్పడ్డాయి. 'నాది, నీది' అనుకోవటం వలనే స్వార్థం ఏర్పడింది. స్వార్థం ఉన్నచోటేమో ప్రేమ ఉండదు. మరి 'నాది నీది' అనేది ఎప్పుడు లేకుండా పోతుంది? 'జ్ఞానం' ఉన్నపుడు 'నాది నీది' అనేది ఉండదు. జ్ఞానం లేని చోట 'నాది నీది' అనేది ఉంటుంది కదా? అయినా ఇది అర్థమయ్యే విషయం కాదు.

లోకులు ప్రేమ అని అంటారే, అది భ్రాంతి భాషలోని పదం. మోసపూరితం. అలౌకిక ప్రేమని సంరక్షించుకోవటం విభిన్నంగా ఉంటుంది. ప్రేమ అనేది అన్నిటికన్నా గొప్పది.

## ప్రేమ అనే రెండున్నర అక్షరాలు

అందుకే కబీర్ సాహెబ్ గారు ఇలా అన్నారు,

*పుస్తకాలు చదివి, చదివి ఎందరో మృత్యువు పాలయ్యారు కానీ, పండితులు కాలేదు. ప్రేమ అనే రెండున్నర అక్షరాల చదివినవారు మాత్రం పండితులయ్యారు.*

ప్రేమ అనే రెండు అక్షరాలు చదివితే చాలు. ఇక పుస్తకాలు చదివేవారికి కబీర్ సాహెబ్ ఇంతింత పెద్ద పెద్ద పుస్తకాలను ఇచ్చేవారు. ఈ పుస్తకాలను చదివి లోకులు చనిపోయారు కానీ ఎవరూ పండితులవలేదు. ఒక్క ఈ రెండున్నర అక్షరాల ప్రేమ అనేది ఉంది అర్థం చేసుకోవటానికి. కానీ రెండున్నర అక్షరాలే పట్టుపడలేదు కాని దారితప్పి పోయారు. అందువలన పుస్తకంలో ఇలా వెతుకుతుంటారు కదా అదంతా మేడ్‌నెస్. కానీ రెండున్నర అక్షరాలను అర్థం చేసుకున్నవారు మాత్రం పండితులయ్యారు అని కబీర్ సాహెబ్ అన్నారు. కబీర్ సాహెబ్ మాటలను విన్నారా మీరంతా?

ప్రేమ అనేది ఉంటే ఎవరూ విడిపోవటం జరగదు. ఇదంతా అవసరార్థం పెట్టుకున్న ప్రేమ. స్వార్థంతో కూడిన ప్రేమ ప్రేమ అనిపించుకుంటుందా?

**ప్రశ్నకర్త:** దాన్ని ఆసక్తి అనవచ్చా?

**దాదాశ్రీ:** ఆసక్తే అది. ప్రేమ అనేది అనాసక్తమైన యోగం. అనాసక్త యోగంతో నిజమైన ప్రేమ ఉత్పన్నమౌతుంది.

## ప్రేమకి నిజమైన నిర్వచనం

**దాదాశ్రీ:** వాటీజ్ ద డెఫినిషన్ ఆఫ్ లవ్?

**ప్రశ్నకర్త:** తెలియదు. మీరు చెప్పండి.

**దాదాశ్రీ:** అరె, నేను కూడా చిన్నప్పటి నుంచి ప్రేమకి అర్థాన్ని వెతుకుతూ వస్తున్నాను కదా! ప్రేమ అంటే ఏమిటి అని నాకు అనిపించింది. వీళ్ళంతా 'ప్రేమ, ప్రేమ' అంటూవుంటారు, ఏమిటా ప్రేమ? ఆ తర్వాత పుస్తకాలన్నీ చూసాను, శాస్త్రాలన్నీ చదివాను. కానీ ప్రేమకి నిర్వచనం ఎక్కడా లభించలేదు. నాకు ఆశ్చర్యం వేసింది ఏమిటంటే, ఏ శాస్త్రంలోను 'ప్రేమంటే ఏమిటి?' అన్న నిర్వచనం ఇవ్వలేదు! తర్వాత కబీర్ సాహెబ్ పుస్తకాన్ని చదివిన తర్వాత హృదయానికి అనిపించింది ప్రేమకి నిర్వచనాన్ని ఆయన ఇచ్చారు అని. ఆ నిర్వచనం నాకు బాగనిపించింది. ఆయన,

*‘క్షణంలో పెరిగి, క్షణంలో పడిపోయేది ఏదైతే ఉందో అది ప్రేమ కాదు. ఎన్నటికీ తరగని ప్రేమ ఏదైతే ఉంటుందో అదే ప్రేమ అనిపించుకుంటుంది’* అన్నారు.

ఆయన నిర్వచించారు. నాకు ఆయన ఇచ్చిన నిర్వచనం చాలా బాగా అనిపించింది. ‘కబీర్ సాహెబ్ మీరు ధన్యులు’ అనాల్సిందే. ఇదే అన్నిటినీ మించిన ప్రేమ. క్షణంలో పెరిగి క్షణంలో తరిగిపోయేది ప్రేమ అనిపించుకుంటుందా?

**ప్రశ్నకర్త:** అయితే, నిజమైన ప్రేమ అని దేన్ని అనాలి?

**దాదాశ్రీ:** నిజమైన ప్రేమ పెరగదు, తరగదు! మా జ్ఞానుల ప్రేమ అలాగే ఉంటుంది, ఎక్కువతక్కువలు ఉండవు. అలా మా నిజమైన ప్రేమ వర్ల్డ్ అంతటి మీదా ఉంటుంది. ఆ ప్రేమే పరమాత్మ.

**ప్రశ్నకర్త:** ఐనప్పటికీ, లోకంలో ఎక్కడో ఒక చోట ప్రేమ ఉంటుంది కదా?

**దాదాశ్రీ:** ఎక్కడా ప్రేమే లేదు. ప్రేమ అనేది ఈ లోకంలో లేదు. అంతా ఆసక్తే. కాస్త వ్యతిరేకంగా మాట్లాడితే అంతా అర్థమైపోతుంది.

ఈ రోజు ఎవరైనా విదేశాల నుంచి వచ్చారంటే, ఈ రోజు వాళ్ళతో కలిసివుండటం బాగుంటుంది. వాళ్ళతోనే తినటం తిరగటం బాగనిపిస్తుంది. ఇక రెండవ రోజు అతను, ‘నాన్సెన్స్ అయిపోయావు’ అంటే ఇక అయిపోయింది! కాని ‘జ్ఞానిపురుష్’ ని ఏడుసార్లు నాన్‌సెన్స్ అని అన్నా కూడా ‘ఔను అన్నా, నువ్వు వచ్చి ఇలా కూర్చో ఇలా కూర్చో’ అంటారు. ఎందుకంటే, ‘జ్ఞాని’ కి తెలుసు అతను మాట్లాడటం లేదు, అతని రికార్డ్ పలుకుతోంది అని.

నిజమైన ప్రేమ ఎలాంటిదంటే, దాని వెనక ద్వేషం అనేదేమీ ఉండదు. ఎక్కడైనా ప్రేమలో కాని, ప్రేమ వెనుక కాని ద్వేషం ఉంటే, ఆ ప్రేమని ప్రేమ అని ఎలా అనగలరు? ప్రేమ ఎప్పుడూ ఒకేలా సమానంగా ఉండాలి.

## 'ప్రేమ' ఉన్నచోటే పరమాత్మ

**ప్రశ్నకర్త:** అంటే, నిజమైన ప్రేమలో ఎక్కువ తక్కువలు ఉండవు.

**దాదాశ్రీ:** నిజమైన ప్రేమ ఎక్కువ తక్కువలు లేకుండా ఉంటుంది. అలాంటి ప్రేమ ఉన్నపుడు, ఎప్పుడైనా తిట్టినా, అతనితో జగడం పెట్టుకున్నా, లేదా పూలమాల వేసినా తిరిగివచ్చి ఇతనికే అంటుకునిపోయి ఉంటారు.

**ప్రశ్నకర్త:** వ్యవహారంలో అయితే పెరగటం తగ్గటం అనేది ఉండే విధంగానే ఉంటుంది.

**దాదాశ్రీ:** వీళ్ళ ప్రేమ రోజు మొత్తంలో పెరగటం తరగటం అనేది జరుగుతునేవుంటుంది కదా! కొడుకులు, కూతుళ్ళ మీద చూస్తే తగ్గటం పెరగటం జరుగుతూనేవుంటుంది కదా! బంధువులలో, ఇతరులలో పెరగటం తరగటం జరుగుతూనేవుంటుంది కదా! అరె, స్వయంగా తన మీద కూడా తగ్గటం పెరగటుం జరుగుతుంటుంది. ఒక్క క్షణం అద్దంలో చూసుకుని 'నేను అందంగా ఉన్నాను' అనుకుని, మరో క్షణంలో, 'లేదు బాగోలేను' అనుకుంటారు. అంటే, తన మీద తనకున్న ప్రేమ కూడా పెరుగుతుంటుంది, తగ్గుతుంటుంది. ఈ బాధ్యత తెలుసుకోక పోవటం వలనే అలా జరుగుతుంది. ఎంతటి పెద్ద బాధ్యత!

**ప్రశ్నకర్త:** అందుకే అంటూవుంటారు కదా ప్రేమించటం నేర్చుకో, ప్రేమించటం నేర్చుకో అని!

**దాదాశ్రీ:** కానీ, ఇది అసలు ప్రేమే కాదు కదా! ఇదంతా లౌకికమైన మాటలు. దీన్ని ప్రేమ అని ఎవరంటారు మరి? పెరిగే, తగ్గే లోకుల ప్రేమ కేవలం ఆసక్తి, పూర్తిగా ఆసక్తి మాత్రమే! లోకంలో ఉన్నది ఆసక్తి మాత్రమే. లోకం ప్రేమ అనేదాన్ని చూడనే లేదు. నాది శుద్ధమైన ప్రేమ కనుకనే మనుషుల మీద దాని ప్రభావం కనపడుతుంది, వాళ్ళకి మేలు జరుగుతుంది. లేకపోతే మేలే జరగదు కదా! ఒకసారి జ్ఞాని పురుష్ లేక భగవాన్ అయినట్లయితే ప్రేమ ఏమిటో చూస్తారు, ప్రేమలో తక్కువెక్కువలు ఉండవు, అనాసక్తంగా ఉంటుంది, అటువంటి జ్ఞానుల ప్రేమ ఏదైతే

ఉంటుందో అదే పరమాత్మ. నిజమైన ప్రేమే పరమాత్మ. వేరే ఏదీ పరమాత్మ కాదు. నిజమైన ప్రేమ ఉన్నచోట పరమాత్మ ప్రకటితమౌతారు.

## ఎన్నటికీ తరగనిది 'జ్ఞాని' ప్రేమ

**ప్రశ్నకర్త:** అయితే ఈ ప్రేమ అనేది ఎన్ని రకాలుగా ఎలా ఉంటాయి అన్నది కాస్త వివరించరూ!

**దాదాశ్రీ:** రెండే రకాల ప్రేమలు ఉంటాయి. ఒకటేమో తగ్గేది పెరిగేది. తగ్గినపుడు దాన్ని ఆసక్తి అంటారు, పెరిగినపుడు దాన్ని ఆసక్తి అంటారు. ఇక తగ్గటం పెరగటం లేని అనాసక్త ప్రేమ జ్ఞానుల సొంతం.

జ్ఞాని ప్రేమ శుద్ధ ప్రేమ. అలాంటి ప్రేమ చూడటానికి ఎక్కడా కనపడదు. ప్రపంచంలో మీరు ఎక్కడ చూసినా, ఆ ప్రేమ అంతా స్వార్థపూరితమైన ప్రేమే. భార్యాభర్తలు, తల్లిదండ్రులు, తండ్రి–కొడుకు, తల్లి–కొడుకు, యజమాని–నౌకరు మధ్య ప్రతివారిదీ స్వార్థభరితమైన ప్రేమే ఉంటుంది. స్వార్థపూరితమైనదని ఎప్పుడు అర్థమౌతుందంటే, ఆ ప్రేమకి ఫ్రాక్చర్ అయినపుడు. అప్పటి వరకు తియ్యగానే ఉంటుంది. అప్పటి వరకు ఏమీ అనిపించదు. కానీ చేదు పరిస్థితి ఎదురైనపుడు తెలిసొస్తుంది. అరె, జీవితమంతా తండ్రి ఆజ్ఞ మేరకే ఉన్నా, ఒక్కసారి కోపంలో, అనుకోకుండా, తండ్రిని కొడుకు, 'మీకు తెలివి లేదు' అని అంటే, ఇక జీవితాంతం సంబంధం తెగిపోతుంది. నువ్వు నా కొడుకువి కావు, నేను నీ తండ్రిని కాను అంటాడు ఆ తండ్రి. ప్రేమ నిజమైనదైతే ఎల్లకాలం అలాగే ఉంటుంది, తిట్టుకున్నా జగడం పెట్టుకున్నా సరే. అది లేకపోతే దాన్ని నిజమైన ప్రేమ అని ఎలా అంటారు? స్వార్థపూరితమైన ప్రేమని ఆసక్తి అనే అనాలి. అది వ్యాపారి, వినియోగదారుని మధ్య ఉండే ప్రేమ లాంటిది– వ్యాపారపరమైనది. లోకంలో ఉన్న ప్రేమ ఆసక్తి అనబడుతుంది. ప్రేమ ఉంటే కలిసివుండటానికి ఇష్టపడతారు. వాళ్ళ మాటలన్నీ బాగనిపిస్తాయి. అందులో యాక్షన్, రియాక్షన్‌లుండవు. ప్రేమ ప్రవాహం ఒకేలా ప్రవహిస్తుంది. పెరగటం తరగటం ఉండవు. పూర్తవటం, కరిగిపోవటం ఉండదు. ఆసక్తి మాత్రమే పూర్తివటం, కరిగిపోవటం అనే స్వభావం కలిగివుంటుంది.

ఎవరైనా తెలివితక్కువతనంతో, 'దాదాజీ, మీకు నేను ఇక తినటానికి పిలవను, తాగటానికి కూడా ఏమీ ఇవ్వను' అన్నా, ఈ దాదాజీ ప్రేమ తరిగిపోదు, అతను ఒకవేళ మంచి భోజనం పెట్టినా పెరగదు. దాన్నే ప్రేమ అంటారు. అంటే, బోజనం పెట్టినా ప్రేమే, పెట్టకపోయినా ప్రేమే. తిట్టినా ప్రేమే, తిట్టకపోయినా ప్రేమే. అన్ని వైపులా ప్రేమే కనిపిస్తుంది. అందువలన నిజమైన ప్రేమ అని నాదే పించుకుంటుంది. ఎలా ఉంటే అలానే కదా? మొదటి రోజున ఎలా ఉందో అలాగే కదా! అరె, మీరు నన్ను ఇరవై సంవత్సరాల తర్వాత కలిసినా ప్రేమ తగ్గదు, పెరగదు. ప్రేమ ఎలా ఉందో అలాగే ఉండి కనిపిస్తుంది.

## ప్రపంచంలో స్వార్థం లేని స్నేహం లేదు

**ప్రశ్నకర్త:** అమ్మ ప్రేమ ఎక్కువ గొప్పదని అంటారు, వ్యావహారికంలో.

**దాదాశ్రీ:** మరి రెండవ నెంబరులో?

**ప్రశ్నకర్త:** రెండవది ఏదీ లేదు. మిగతా అంతా స్వార్థమైన ప్రేమ!

**దాదాశ్రీ:** ఔనా? అన్నావన్నా అన్నీ స్వార్థమేనా? లేదు. మీరు ప్రయోగాత్మకంగా చూడకపోవచ్చు.

**ప్రశ్నకర్త:** అంతా అనుభవమే.

**దాదాశ్రీ:** ఇక ఈ ఏడిచేవాళ్ళున్నారే, వాళ్ళు నిజమైన ప్రేమతో ఏడవరు. స్వార్థంతో ఏడుస్తారు. అది ప్రేమే కాదు. అదంతా ఆసక్తి అనిపించుకుంటుంది. స్వార్థంతో ఆసక్తి ఉత్పన్నమౌతుంది. ఇంట్లో మనం అందరితోను తరగని, పెరగని ప్రేమని కలిగివుండాలి. కాని వాళ్ళతో మనం ఏమనాలి, 'మీరు లేకపోతే నాకు బాగుండదు' అని వ్యావహారికంగా అనాల్సివుంటుంది కదా! కానీ ప్రేమని మాత్రం తగ్గకుండా పెరగకుండా చూసుకోవాలి.

ఈ ప్రపంచంలో ఎవరైనా, 'భార్య ప్రేమ ప్రేమ కాదా?' అంటే నేను అర్థం చేసుకునేది ఏమిటంటే, తగ్గి, పెరుగుతూ ఉండే ప్రేమ ప్రేమే కాదు అని. మీరు

రవ్వల దుద్దులు తెచ్చివ్వండి, ఆ రోజు ప్రేమ పెరిగిపోతుంది. దుద్దులు తేకపోతే ప్రేమ తగ్గిపోతుంది. దాని పేరు ప్రేమ అనిపించుకోదు.

**ప్రశ్నకర్త:** నిజమైన ప్రేమ తగ్గదు, పెరగదు అంటే, దాని స్వరూపం ఎలా ఉంటుంది?

**దాదాశ్రీ:** అది తగ్గటం, పెరగటం ఉండదు. ఎప్పుడు చూసినా ఆ ప్రేమ అలాగే ఒకేలా ఉంటుంది. మీతో పనిపడ్డప్పుడు నీ మీద అతని ప్రేమ ఉంటుంది, పని చెయ్యకపోతే ప్రేమ తెగిపోతుంది. అలాంటిదాన్ని ప్రేమ అని ఎలా అనగలరు?

అందువలన నిజమైన ప్రేమకి నిర్వచనం ఏమిటి? పూలు కురిపించేవారు, తిట్లు తిట్టేవాళ్ళు, ఇద్దరి మీదా సమానమైన ప్రేమ ఉంటే, దాని పేరే ప్రేమ. మిగతావన్నీ ఆసక్తులే. ఇదే ప్రేమకి డెఫినిషన్ అంటాను. ప్రేమంటే అలా ఉండాలి. అదే పరమాత్మ ప్రేమ. అలాంటి ప్రేమ ఉత్పన్నమైతే వేరే ఏమీ అవసరం లేదు. అంతా ప్రేమకి ఉన్న విలువే.

## మోహంతో కూడిన ప్రేమ పనికిరానిది

**ప్రశ్నకర్త:** ప్రేమ లేకుండా మనిషి జీవించగలడా?

**దాదాశ్రీ:** ప్రేమించినవారి నుంచే డైవర్స్ తీసుకున్నాడు. మరి అతను ఎలా జీవించాలి? చెప్పరెందుకు మీరు? మీరు చెప్పాలి కదా?

**ప్రశ్నకర్త:** నిజమైన ప్రేమ ఉంటే జీవిస్తాడు. మోహం ఉంటే జీవించలేడు.

**దాదాశ్రీ:** నిజం చెప్పారు. నేను ప్రేమిస్తే అతను డైవర్స్ తీసుకుంటే, అది ఎందుకు పనికొచ్చే ప్రేమ? దాన్ని ప్రేమ అని ఎలా అంటారు? మన ప్రేమ ఎన్నటికీ తెగిపోగూడదు, అలా ఉండాలి. ఏమైనా కానీ ప్రేమ తెగిపోగూడదు. అంటే, నిజమైన ప్రేమ ఉంటే జీవించగలుగుతాడు.

**ప్రశ్నకర్త:** కేవలం మోహమే అయితే జీవించలేదు.

**దాదాశ్రీ:** మోహంతో కూడిన ప్రేమ అంతా పనికిరానిది. కనుక అటువంటి ప్రేమలో ఇరుక్కునిపోవద్దు. నిర్వచించిన ప్రేమ ఉండాలి. ప్రేమ లేకుండా మనిషి జీవించలేడన్న మాట నిజమే కానీ ఆ ప్రేమ నిర్వచించిన ప్రేమ అయ్యుండాలి.

ప్రేమకి నిర్వచనం ఏమిటో తెలిసిందా మీకు? అటువంటి ప్రేమని వెతుకు. తెల్లవారికల్లా డైవర్స్ ఇచ్చేసే ప్రేమ వద్దు. అటువంటివారి మీద ఏమిటి నమ్మకం?

**ప్రశ్నకర్త:** ప్రేమ, మోహం వీటిలో మోహంలో పడిపోతే, ప్రతీకార వాంఛ కలిగే అవకాశం ఉంటుంది కాని ఈ ప్రేమలో ప్రతీకారమనేదేమీ ఉండదు కనుక ప్రేమలో అంకితమైతే పూర్ణ పద ప్రాప్తి కలుగుతుందా?

**దాదాశ్రీ:** ఈ ప్రపంచంలో ఏ వ్యక్తయినా నిజమైన ప్రేమని ప్రారంభిస్తే అతను భగవాన్ అయిపోతాడు. నిజమైన ప్రేమ కల్తీ లేనిదిగా ఉంటుంది. ఆ సత్యమైన ప్రేమలో కోరికలుండవు, లోభం ఉండదు, మానం ఉండదు. అటువంటి కల్తీ లేని ప్రేమ భగవంతుని చేస్తుంది. సంపూర్ణునిగా తయారుచేస్తుంది. మార్గాలన్నీ సులభమైనవే కానీ, అలా అవటం కష్టం కదా!

**ప్రశ్నకర్త:** అలా ఎవరైనా మోహంలో జీవితాన్ని అంకితం చేసే శక్తిని సంపాదిస్తే దాని పరిణామస్వరూపంగా పూర్ణత్వం లభిస్తుందా? అప్పుడు అతను తన ధ్యేయానికి పూర్ణత్వాన్ని ప్రాప్తించుకోగలుగుతాడా?

**దాదాశ్రీ:** మోహంలో అంకితం చేసినట్లయితే మోహాన్నే పొందుతాడు. మరి మోహప్రాప్తిని పొందారుగా లోకులు!

**ప్రశ్నకర్త:** ఈ కాలంలో అబ్బాయిలు, అమ్మాయిలు ప్రేమించుకుంటూ వుంటారు కదా, వాళ్ళు మోహంతో చెయ్యటం వలన ఫెయిల్ అవుతుంటారా?

**దాదాశ్రీ:** కేవలం మోహం! పైకి ముఖం అందంగా కనిపిస్తుంది కనుక ప్రేమగా కనపడుతుంది. కానీ దాన్ని ప్రేమ అనబడదు కదా! మరి ఇక్కడ

ఒక కురుపు అయినట్లయితే ఇక దగ్గరికే పోరు. మామిడి పండుని లోపలి నుంచి రుచి చూస్తేనే తెలుస్తుంది కదా, అలాంటిదే ఇది. ముఖం పాడైతే పాడైంది కాని నెలల తరబడి తిండి సహించదు. పన్నెండు నెలల వరకు ఇక్కడ ఒక పెద్ద గడ్డ అయినట్లయితే, ముఖమే చూడరు. మోహం వీడిపోతుంది. అదే నిజమైన ప్రేమయితే ఒక కురుపు కాదు రెండు కురుపులైనా సరే పోదు. కనుక అలాంటి ప్రేమని వెతికి పట్టుకోండి. లేకపోతే అసలు పెళ్ళే చేసుకోవద్దు. లేకుంటే ఇరుక్కుంటావు. లేకపోతే ఆమె ముఖం చిట్లించి అంటుంది, 'ఇతని ముఖం చూడు నాకు ఇష్టం లేదు'. అరె, బాగా చూసావు, అతను నచ్చాడు కదా, ఇప్పుడు నచ్చటం లేదా?' అతను తియ్యగా మాట్లాడుతాడు కాబట్టి నచ్చుతాడు. చేదుగా మాట్లాడితే అంటారు, 'నాకు నువ్వు నచ్చటం లేదు' అని.

**ప్రశ్నకర్త:** అది కూడా ఆసక్తే కదా?

**దాదాశ్రీ:** అన్నీ ఆసక్తే. 'నచ్చాడు, నచ్చలేదు, నచ్చాడు, నచ్చలేదు' అలా కలహపడుతూనేవుంటారు. అలాంటి ప్రేమని ఏం చేసుకోవాలి?

## మోహంలో దగాపడటం

మోహంలో ఉన్నపుడు బాగా దెబ్బతింటారు కదా, అప్పుడు ఆ మోహం అంతా వీడిపోతుంది. అది కేవలం మోహమే అయినా అందులో కూడా దెబ్బతింటూ వుంటారు.

**ప్రశ్నకర్త:** మోహం, ప్రేమ, ఈ రెండిటి మధ్య భేదం ఏమిటి?

**దాదాశ్రీ:** ఈ దీపపు పురుగు ఉంది కదా, ఇది దీపం ఆకర్షణలో పడి దగ్ధమైపోతుంది కదా? అది స్వయంగా తన చావుని కొనితెచ్చుకుంటుంది. అదే మోహం అంటే. ప్రేమ నిలిచివుంటుంది. ప్రేమ శాశ్వతంగా ఉంటుంది కాని మోహం అలా కాదు.

మోహం అంటే యూజ్‌లెస్ జీవితం. అది గుడ్డితనంతో సమానం. గుడ్డివాడు పురుగులా తిరుగుతూ దెబ్బతింటూ వుంటాడు. కానీ ప్రేమ శాశ్వతంగా

నిలిచివుంటుంది. అందులో జీవితాంతం సుఖం ఉంటుంది కానీ తాత్కాలికమైన సుఖాన్ని వెతికేటువంటిది కాదు.

అంటే ఇదంతా మోహమే కదా! మోహమంటే బాహాటంగా చేసే మోసం. మోహం అంటే హండ్రెడ్ పర్సెంట్ మోసకారి అవుతుంది.

**ప్రశ్నకర్త:** మరి సామాన్య వ్యక్తికి ఇది మోహం, ఇది ప్రేమ అని ఎలా తెలుస్తుంది? ఒక వ్యక్తికి నిజమైన ప్రేమ ఉందా లేక మోహం ఉందా అన్నది స్వయంగా ఎలా తెలుసుకోగలుగుతారు?

**దాదాశ్రీ:** ఒకసారి విదిలిస్తే దానంతటదే తెలిసివస్తుంది. ఒకసారి విదిలించినపుడు అవతలి మనిషి కోపగించుకుంటే, అతను యూజ్‌లెస్ అని తెలుసుకోవచ్చు. ఇక దశ ఎలా ఉంటుంది? ముందుగానే పరికించి చూడండి. రూపాయి నాణేన్ని ఎగిరేసి చూస్తారు అది నిజమైనదా లేక సత్తుదా అని. అది వెంటనే తెలిసిపోతుంది కదా? ఇప్పుడున్నది పూర్తిగా భయంకర స్వార్థం. స్వార్థం కోసమే ప్రేమని చూపిస్తారు. కానీ ఒకరోజు ఎగిరేసి చూస్తే తెలుస్తుంది అది నిజమైన ప్రేమా కాదా అన్నది.

**ప్రశ్నకర్త:** నిజమైన ప్రేమయితే ఎలా తెలుస్తుంది దాన్ని ఎగిరేసి చూసినప్పటికీ?

**దాదాశ్రీ:** ఎగిరేసినా శాంతంగా ఉంటూ నష్టం చేయకుండా ఉంటారు. నిజమైన ప్రేమ ఉన్నపుడు దాన్ని గొంతులో వేసుకుని మింగేస్తాడు. పూర్తిగా బద్మాష్ కాకపోతే ప్రేమ ఉన్నపుడు అతనొక్కడు దాన్ని లోపలికి మింగేస్తాడు.

## అది ప్రేమా లేక బలా (మూర్ఖత్వమా) ?

**ప్రశ్నకర్త:** ఇద్దరు ప్రేమికులున్నారు. వాళ్ళ కుటుంబంలో వాళ్ళకి ఇష్టం ఉండకపోవటంతో ఆత్మహత్య చేసుకుంటూవుంటారు. అలా చాలా సందర్భాలలో జరుగుతుంటుంది. దాన్ని ప్రేమ అని అనవచ్చా?

**దాదాశ్రీ:** ఆవారా ప్రేమ! దాన్ని ప్రేమ అని ఎలా అనగలం? ఇమోషనల్ అవుతారు, రైలు పట్టాల మీద పడుకుంటారు. ఇంకా, 'వచ్చే జన్మలో ఇద్దరం కలుద్దాం' అనుకుంటారు. అలాంటి ఆశ ఎవరూ పెట్టుకోవద్దు. కర్మ ప్రకారం తిరుగుతుంటారు. వాళ్ళు మళ్ళీ కలవకపోవచ్చు!!

**ప్రశ్నకర్త:** కలవాలనే కోరిక ఉన్నా కలవరా?

**దాదాశ్రీ:** కోరిక ఉంటే రోజులు గడుస్తాయా? వచ్చే జన్మ అనేది కర్మ ఫలం కదా! ఇదయితే ఇమోషనల్‌తనం.

మీకు చిన్నతనం నుంచే మూర్ఖత్వం ఉంది, ఎలాంటిదది? పురావే (సాక్ష్యం) అన్నీ జమకూడుతాయి, ఎవిడెన్స్‌లన్నీ జమకూడుతాయి, అప్పుడిక *బలా* (మూర్ఖత్వం) పెనవేసుకుంటుంది.

**ప్రశ్నకర్త:** *బలా* అంటే ఏమిటి?

**దాదాశ్రీ:** ఆc. అది నేను చెప్తాను. ఒక నాగర్ బ్రాహ్మణుడు ఉండేవాడు. అతను ఒక ఆఫీసరు. అతను తన కొడుకుతో, 'నువ్వు తిరుగుతూవున్నావు నేనది చూసాను. నువ్వు *బలా* నీ వెంట తీసుకుని ఎందుకు తిరుగుతున్నావు?' అంటాడు. కొడుకు కాలేజ్‌లో చదువుతున్నాడు, ఎవరో గర్ల్ ఫ్రెండ్‌తో తిరగటం అతని తండ్రి చూసాడు. ఆమెని ఈ కాలంవాళ్ళు *బలా* అని అనరు కాని, పాతకాలం వాళ్ళు *బలా* అంటారు. ఎందుకంటే ఫాదర్ మనసులో, 'ఈ మూర్ఖుడు అర్థం చేసుకోడు ప్రేమంటే ఏమిటో. ప్రేమ అంటే ఏమిటో తెలియక దెబ్బతినిపోతాడు. ఆ మూర్ఖత్వం వీడిని పెనవేసుకుంది కనుక దెబ్బతినిపోతాడు' అనుకుంటాడు. ప్రేమను కాపాడుకోవటం సులభం కాదు. ప్రేమించటం అందరికీ తెలుసు కానీ దాన్ని కాపాడుకోవటం సులభం కాదు. అందుకే అతని ఫాదర్, 'ఈ బలా (మూర్ఖత్వాన్ని) ఎందుకు పెట్టుకున్నావు?' అంటాడు.

అప్పుడు కొడుకు, 'నాన్నగారు, మీరేమంటున్నారు? ఆమె నా గర్ల్‌ఫ్రెండ్. ఆమెని మీరు *బలా* అని ఎలా అంటారు? నాకు అవమానం కలుగుతుంది అలా

అంటే. అలా అనకూడదు' అంటాడు. అప్పుడు తండ్రి, 'ఇక అనను' అంటాడు. ఆ గర్ల్‌ఫ్రెండుతో రెండు సంవత్సరాలు స్నేహం జరిగింది. ఆ తర్వాత ఆమె మరెవరితోనో సినిమాకి వెళ్ళింది, అది ఇతను చూసాడు. అందువలన అతని మనసులో నాన్నగారు అంటూనేవున్నారు 'ఈ *బలా* అంటుకుంటుంది' అని. అటువంటి మూర్ఖత్వమే ఇది అనుకుంటాడు.

అందువలన, పురావే (ఘటనలు, పరిస్థితులు) కలిసినపుడు *బలా* అలా పెనవేసుకుంటుంది, ఇక వదలదు. మరెవరితోనో తిరిగితే ఇక అబ్బాయికి రాత్రింబవళ్ళు నిద్రే ఉండదు. అలా జరుగుతుందా లేదా? ఆ అబ్బాయి 'ఇది *బలాయే*. నాన్నగారు చెప్పింది సత్యం' అని తెలుసుకున్న తర్వాత *బలా* వీడిపోతుంది. అంటే గర్ల్‌ఫ్రెండ్ అనే అనుకుంటూ *బలా* అని తెలుసుకోనంత వరకు ఎలా వీడిపోతుంది?

**ప్రశ్నకర్త:** అయితే మరి మోహమా లేక ప్రేమా అన్నది నిర్ణయం చేసుకోవాలంటే ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ:** ప్రేమ అనేదే లేనప్పుడు ప్రేమ అనే మాట ఎందుకు ఎత్తుతావు? ప్రేమే లేదు. ఇదంతా మోహమే. మోహం! వశం తప్పిపోతాడు. తెలియనితనం. ఏమీ తెలియనితనం.

## సిన్సియారిటీ నిజమైన ప్రేమ

ఎదుటివారి తరపు నుంచి ఎన్ని నియమాలను ఉల్లంఘించటం జరిగినా, అన్ని ప్రత్యక్షంగా చేసుకున్న వాగ్దానాలు ఎన్ని తప్పినా, సిన్సియారిటీ పోకూడదు. సిన్సియారిటీ కేవలం ప్రవర్తనలోనే కాదు, కళ్ళల్లో కూడా పోగూడదు. అప్పుడు అది ప్రేమ అని తెలుసుకోవచ్చు. అందువలన, అలాంటి ప్రేమను వెతుక్కోండి. దీన్ని ప్రేమ అని అనుకోవద్దు. బయట నడుస్తున్నదంతా బజారు ప్రేమ ఆసక్తి మాత్రమే. అది వినాశనాన్ని తెచ్చిపెడుతుంది. అయినా వదలదు. దానికోసం నేను ఒక మార్గాన్ని సూచిస్తాను. ఆసక్తిలో పడకపోతే దాన్నుంచి ముక్తే ఉండదు కదా!

## భగవాన్ ప్రేమ ప్రాప్తి

**ప్రశ్నకర్త:** అయితే, భగవానుని పరమ, పవిత్ర, ప్రబల ప్రేమను సంపాదించేందుకు ఏం చెయ్యాలి?

**దాదాశ్రీ:** మీకు ఈశ్వర ప్రేమ ప్రాప్తి పొందాలని ఉందా?

**ప్రశ్నకర్త:** ఔను పొందాలి. ప్రతి మనిషి అంతిమ ధ్యేయం అది కదా? నా ప్రశ్న ఇదే, ఈశ్వర ప్రేమను సంపాదించటం ఎలా?

**దాదాశ్రీ:** ప్రేమ అనేది ఇక్కడ అందరికీ కావాలి. కానీ అది తియ్యగా ఉంటేనే కదా కావాలి? ఆ విధంగా ఈశ్వరుడు ఎక్కడైనా తియ్యగా అనిపిస్తే నాకు చూపించండి!

**ప్రశ్నకర్త:** ఎందుకంటే ఈ జీవుడు అంతిమ క్షణంలో దేహాన్ని వదిలే సమయంలో కూడా, ఈశ్వరుని పేరు తలచడు.

**దాదాశ్రీ:** ఈశ్వరుని ఎలా తలుస్తాడు? అతనికి ఎక్కడ ఇష్టం ఉంటుందో ఆ పేరు తలుస్తాడు. ఎక్కడ ఇష్టమనేది ఉంటే అక్కడ అతనికి అది రమణీయంగా ఉంటుంది. ఈశ్వరుడంటే ఇష్టమే లేనపుడు అక్కడ రమణీయత ఉండదు. భయం వేసినపుడు ఈశ్వరుడు గుర్తుకొస్తాడు.

**ప్రశ్నకర్త:** ఈశ్వరుని మీద ఇష్టం ఉంది కానీ కొన్ని ఎలా ఆవరించి బంధం వేసివుంటాయి కనుక ఈశ్వరుని పేరు తలవరేమో.

**దాదాశ్రీ:** కానీ ఈశ్వరుని మీద ప్రేమ కలుగకుండావుంటే ఎవరి పేరు తలుస్తారు? ఈశ్వరుని మీద ప్రేమ కలగాలి కదా! ఇక ఈశ్వరుని ఎక్కువ ప్రేమిస్తే లాభమేముంటుంది? నేను చెప్పేదేమిటంటే ఈ మామిడి పండు ఉందిగా, అది తీపిగా అనిపిస్తేనే ప్రేమ కలుగుతుంది. కానీ చేదుగా కాని పుల్లగా కాని ఉంటే? అలాగే ఈశ్వరుడు మీకు తీపిగా ఎక్కడ అనిపించాడు మీకు ప్రేమ కలగటానికి?

అసలు సంగతేమిటంటే, జీవులలో భగవాన్ కూర్చునివున్నారు. చేతన రూపంలో ఉన్నారు. జగత్తు లక్ష్యంలోనే లేనటువంటి చేతనని, చేతనే కానిదాన్ని, చేతన అనుకుంటున్నారు. ఈ శరీరంలో భాగంగా లేని చేతనని చేతన అనుకుంటున్నారు అసలు చేతన అయినది వాళ్ళ దృష్టిలోనే లేదు, అవగాహనలో లేదు. శుద్ధ చేతన అంటే శుద్ధాత్మ, ఆయనే పరమేశ్వరుడు. ఆయన పేరు ఎప్పుడు గుర్తుకొస్తుంది? ఆయన నుంచి మనమేమైనా లాభాన్ని ఆశించినపుడు మాత్రమే. అప్పుడే మనకు ఆయన మీద ప్రేమ కలుగుతుంది. ఎవరి మీద ప్రేమ ఉంటే వాళ్ళు మనకి గుర్తుకొస్తారు, మనం వాళ్ళ పేరు తలుస్తాము. అందువలన ప్రేమ కలిగే విధంగా ఎవరైనా మనకి దొరికితే, వాళ్ళు అప్పుడు మనకి గుర్తుంటారు. మీకు 'దాదా' గుర్తుకొస్తారా?

**ప్రశ్నకర్త:** ఆс.

**దాదాశ్రీ:** ఆయనకి మీమీద ప్రేమ ఉన్నది కనుకనే మీకు గుర్తుకొస్తారు. ఇక ఆ ప్రేమ ఎలా వచ్చింది? ఎందుకంటే 'దాదా' మీకు ఏదో ప్రయోజనం కలిగించారు, అందుకే మీకు ప్రేమ ఉత్పన్నమైంది, ప్రేమ ఉత్పన్నమైనపుడు మర్చిపోలేరు కదా! దాన్ని గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉండదు.

అంటే, భగవాన్ ఎప్పుడు గుర్తుకొస్తారు? భగవాన్ మన మీద తన కృప చూపిస్తే, మనకేమైనా ప్రయోజనం కలిగిస్తే, అప్పుడు గుర్తుకొస్తారు. ఒక మనిషి నాతో, 'నాకు భార్య లేనపుడు బాగుండదు' అన్నాడు. అరె ఎలా? భార్య లేకపోతే ఏమౌతుంది? అందుకు అతను, 'అప్పుడు నేను చచ్చిపోతాను' అన్నాడు. కానీ, అరె, ఎందుకని అంటే, దానికి అతను, 'భార్య నాకు సుఖాన్నిస్తుంది' అన్నాడు. సుఖాన్నివ్వకుండా దెబ్బలు వేస్తుంటే మరి అప్పుడు? అప్పటికీ ఆమె అతనికి గుర్తుకొస్తుంది. అందుకే రాగద్వేషాలు రెండిటిలోను గుర్తుకొస్తుంది.

## పశుపక్ష్యాదులలో కూడా ప్రేమ

అంటే విషయాన్ని అర్థం చేసుకోవాలి కదా! ఇప్పుడు మీకు అనిపిస్తుంది ప్రేమ అనేది ప్రపంచంలో ఉందా అని.

**ప్రశ్నకర్త:** ఇప్పుడైతే పిల్లలను ప్రేమగా చూస్తుంటాం కదా దాన్నే ప్రేమ అనుకుంటున్నాం.

**దాదాశ్రీ:** అవునా? ప్రేమ అనేది ఈ పిచ్చుకకు కూడా తన పిల్లల మీద ఉంటుంది. ఈ పక్షి ప్రశాంతంగా గింజలు తీసుకునివచ్చి గూటిలోకి పోతుంది. అందువలన ఆ పిల్లలు 'అమ్మ వచ్చింది, అమ్మ వచ్చింది' అని అంటారు. అప్పుడా పక్షి పిల్లల నోళ్ళల్లో గింజలు పెడుతుంది. 'ఆ గింజలను నోట్లో ఎన్ని పెడుతుండవచ్చు. ఒక్కో గింజని ఎలా ఏరివుంటుంది?' అని నేను ఆలోచనలో పడ్డాను. అది నాలుగు నాలుగు పిల్లలకు నోట్లో ఒక్కో గింజ పెడుతూవుంటుంది.

**ప్రశ్నకర్త:** మరి వాటిలో ఆ ఆసక్తి ఎక్కడి నుండి కలిగింది? వాటిలో బుద్ధి అనేది లేదు కదా?

**దాదాశ్రీ:** ఆ అదే నేను చెప్తా కదా! అందుకే ఇది ఒకటి చూడమని చెప్తాను. అసలైతే అది ప్రేమే అనిపించుకోదు. ప్రేమ అనేది అర్థం చేసుకుని చేసైదై ఉండాలి. కానీ దాన్నీ ప్రేమ అనలేము. కానీ రెండిటిలోనూ ఉన్న భేదాన్ని అర్థం చేసుకునేందుకే ఉదాహరణనిస్తాను. మనవాళ్ళు, ఈ ఆవుకి తన దూడ మీద ఎంత ప్రేమ ఉంది అని అనరూ? కానీ దాన్ని కూడా ప్రేమ అనలేము. మీకు అర్థమైందా? వాటిలో ప్రతీకార వాంఛ అనేది ఉండదు కదా!

## ప్రతీకార వాంఛ ఉన్న చోట ఆసక్తి

అంటే ఆసక్తి ఎక్కడ ఉంటుంది? ప్రతీకార వాంఛ ఉండేచోట ఆసక్తి ఉంటుంది. మరి ప్రతీకార వాంఛ లేనివాళ్ళు ఎంతమంది ఉండొచ్చు హిందుస్తాన్‌లో?

మామిడి మొక్కను పెంచుతారు కదా మనవాళ్ళు, వాళ్ళు కేవలం మామిడి చెట్టుని పెంచటానికే దాన్ని నాటుతారా? 'ఎందుకు బాబూ మీరు అలా మామిడి చెట్టు కోసం అంత కష్టపడతారు?' అంటే, మొక్క పెద్దదౌతుంది కదా, అప్పుడు నా పిల్లల పిల్లలు తింటారు, ముందుగా నేను తింటాను' అంటారు. అందుకే ఫలాన్ని

ఆశించే మామిడి చెట్టుని పెంచటం జరుగుతుంది. మీరేమనుకుంటున్నారు? నిష్కామ కర్మగా పెంచుతారనా? నిష్కామంతో ఎవరూ పెంచరు. అందుకే అందరూ తనకి చాకిరీ చేయించుకునేందుకే పిల్లలను పెంచి పెద్ద చేస్తారేమో లేక, తిండిపెడతారనో.

**ప్రశ్నకర్త:** చాకిరి చేస్తారని.

**దాదాశ్రీ:** కానీ ఇప్పుడు *బాఖిరీ* (తిండి) పెడుతున్నారు. నాతో ఒక మనిషి, 'నా కొడుకు నాకు పని (చాకిరీ) చేయడు' అన్నాడు. అప్పుడు నేను, 'తిండి పెట్టకపోతే ఏం చేస్తావు? ఇప్పుడు నీకు లడ్డూ ఎవరూ చేసిపెట్టరు కనుక అన్నం తింటే చాలు అవసరం తీరిపోతుంది' అన్నాను.

## తల్లి ప్రేమ

**ప్రశ్నకర్త:** కానీ శాస్త్రాలలో రాసివుంది కదా తల్లిదండ్రులకు వాళ్ళ పిల్లలు అందరి మీదా సమానమైన ప్రేమ ఉంటుందని. అది నిజమేనా?

**దాదాశ్రీ:** లేదు. తల్లిదండ్రులేమీ భగవాన్ కారు సమానమైన ప్రేమ కలిగివుండటానికి. అలాంటి సమానమైన ప్రేమయితే భగవాన్ చూపించగలుగుతారు. ఇకపోతే తల్లిదండ్రులేమీ భగవాన్ కారు పాపం, వాళ్ళు తల్లిదండ్రులే. వాళ్ళకి పక్షపాతం ఉంటుంది. ఒకేలాంటి ప్రేమ భగవాన్ మాత్రమే చూపిస్తారు. వేరెవరూ అలా చేయలేరు. నాకు ఇప్పుడు అందరి మీదా ఒకే లాంటి ప్రేమ ఉంటుంది.

మిగతా అంతా లైకికమైన ప్రేమ. లోకులు 'ప్రేమ ప్రేమ' అంటూ పాట పాడుతుంటారు. భార్య మీద కూడా ఎలాంటి ప్రేమ ఉంటుంది వీళ్ళకి. వీళ్ళంతా స్వార్థంతో కూడినవారు. ఇక ఈ తల్లి ఉందే, ఆమయితే మోహంతోనే జీవిస్తుంది. తన గర్భంలోంచి వచ్చినందువలన ఆమెకి మోహం ఉత్పన్నమౌతుంది. అలాగే ఆవుకి కూడా మోహం ఉత్పన్నమౌతుంది. కాకపోతే ఆరు నెలల వరకు ఆ మోహం ఉంటుంది. కానీ ఈ మదర్‌కి అరవై సంవత్సరాలు వచ్చినా మోహం పోదు.

**ప్రశ్నకర్త:** కానీ అమ్మకి పిల్లవాని మీద కలిగే ప్రేమ నిష్కామమే కదా?

**దాదాశ్రీ:** అది నిష్కామ ప్రేమ కాదు. అమ్మకి బాలుని మీద నిష్కామ ప్రేమ ఉండదు. ఆ పిల్లవాడు పెద్దయిన తర్వాత, 'నువ్వు నా తండ్రికి భార్యవి కదా' అంటే? ఆ సమయంలో తెలుస్తుంది అది నిష్కామమా కాదా అన్నది. 'నువ్వు నా ఫాదర్ వైఫ్‌వి' అని కొడుకు అన్న రోజున అమ్మకుండే మోహం దిగిపోతుంది, 'నీ ముఖం నాకు చూపించకు' అంటుంది. ఫాదర్‌కి వైఫ్ అంటే అమ్మ కాదా? అప్పుడు అమ్మ 'అలా ఎందుకు అన్నావు?' అంటుంది. ఆమెకి కూడా తియ్యదనం కావాలి. అంతా మోహమే.

అందుకే ఆ ప్రేమ కూడా నిష్కామం కాదు. అది మోహంతో కలిగిన ఆసక్తి. మోహం, ఆసక్తి ఉన్నచోట నిష్కామమనేది ఉండదు. నిష్కామ మోహం ఆసక్తి రహితంగా ఉంటుంది.

**ప్రశ్నకర్త:** మీరు చెప్పింది నిజం. పిల్లవాడు పెద్దవుతూవుంటే ఆసక్తి కూడా పెరుగుతూవుంటుంది. కానీ పిల్లవాడు ఆరు నెలల కంటే చిన్నగా ఉన్నపుడు?

**దాదాశ్రీ:** అప్పుడు కూడా ఆసక్తే ఉంటుంది. రోజంతా ఆసక్తే ఉంటుంది. ప్రపంచమంతా ఆసక్తితోనే బంధించబడివుంది. జగత్తులో ఎక్కడా ప్రేమ ఉండలేదు.

**ప్రశ్నకర్త:** అలా తండ్రికి ఉంటుందని నేను ఒప్పుకుంటాను. కానీ 'అమ్మ' విషయంలో ఇది నాలోపలికి పూర్తిగా జీర్ణమవటం లేదు.

**దాదాశ్రీ:** అలాగా, తండ్రి స్వార్థపరుడు, తల్లేమో పిల్లల పట్ల స్వార్థం కలిగివుండదు. అంటే అంత తేడా ఉంటుంది. అమ్మకేమనిపిస్తుంది? ఆమెకి ఆసక్తి మాత్రమే, మోహం!! మిగతా అంతా మర్చిపోతుంది. అవగాహన పెట్టుకోదు. ఇందులో నిష్కామమనేది క్షణమాత్రమైనా ఉండదు. మనిషి నిష్కాముడు అవలేడు. నిష్కాములు 'జ్ఞాని' తప్ప మరెవరూ కాలేరు. నిష్కాములుగా చెప్పుకుని తిరుగుతుంటారే, వాళ్ళంతా ప్రపంచంలో లాభాన్ని ఆశిస్తుంటారు. నిష్కామమనేదానికి అర్థం ఉండాలి కదా!

## తిట్టినట్లయితే అర్థమౌతుంది

**ప్రశ్నకర్త:** ఐతే, తల్లిదండ్రుల ప్రేమ ఏదైతే ఉందో, దాన్ని ఏమనాలి?

**దాదాశ్రీ:** తల్లిదండ్రులను ఒకసారి తిట్టినట్లయితే ఎదురెదురు అవుతారు. ఈ వర్ల్డ్‌లీ ప్రేమ నిలిచేది కాదు. ఐదు సంవత్సరాలలోనో, పది సంవత్సరాల లోనో అది తిరిగి ఎగిరిపోతుంది. ఎదుట ప్రేమ ఉండాలి, పెరిగేది తరిగేదు కాని ప్రేమ ఉండాలి.

అయినా తండ్రి, తన పిల్లల మీద ఏదో ఒక సమయంలో కోప్పడితే అందులో హింసాత్మకమైన భావన ఉండదు.

**ప్రశ్నకర్త:** అదే కదా అసలు ప్రేమ?

**దాదాశ్రీ:** అది ప్రేమ కానే కాదు. ప్రేమ ఉన్నప్పుడు కోపం ఉండదు. కాకపోతే దానివెనుక హింసాత్మక భావన లేదు. కాబట్టి దాన్ని క్రోధం అనలేము. క్రోధం హింసాత్మక సహితంగా ఉంటుంది.

## వ్యావహారికంగా అమ్మ ప్రేమ ఉత్కృష్టమైనది

నిజమైన ప్రేమయితే ఏ సందర్భం వలనైనా కానీ తెగిపోకుండా ఉండాలి. అందుకే, ఎన్నటికీ తెగనిదే ప్రేమ అంటే అని చెప్తారు. ఇది ప్రేమకి ఒక గీటురాయి లాంటిది. అయినా కొద్దోగొప్పో ప్రేమంటూ ఉంటే అది తల్లి ప్రేమే.

**ప్రశ్నకర్త:** తల్లికి ప్రేమ ఉండవచ్చు కాని తండ్రికి ప్రేమ ఉండదు అని మీరు అన్నారు. అది వీళ్ళకి చెడ్డగా అనిపించవచ్చా?

**దాదాశ్రీ:** అయినా తల్లి ప్రేమ ఉంది, అది నమ్మకంగా చెప్పవచ్చు. తల్లి తన పిల్లని చూసినపుడూ ఆనందపడుతుంది. అందుకు కారణం ఏమిటి? ఎందుకంటే తన ఇంట్లో, తన శరీరంలోనే తొమ్మిది నెలలు పిల్లలు నివాసమున్నారు. అందువలన తల్లికి వాళ్లు తన కడుపు నుంచి పుట్టారు అనిపిస్తుంది. వీళ్ళకీ అమ్మ

కడుపు నుంచి నేను పుట్టాను అనిపిస్తుంది. అంత ఎక్కువగా ఏకత్వం ఏర్పడింది. తల్లి తిన్న ఆహారం నుంచి పిల్లలకు రక్తం ఏర్పడుతుంది. అందువలన అది ఒక రకంగా ఏకత్వ ప్రేమ. కానీ వాస్తవంగా, రియల్లీ స్పీకింగ్ అది ప్రేమ కాదు. రిలేటివ్‌లీ స్పీకింగ్ ప్రేమ అది. అందువలన ప్రేమ అనేది ఉంటే అది తల్లికే ఉంటుంది. అక్కడ ప్రేమకి గుర్తు కనిపిస్తుంది. కానీ అది కూడా *పౌద్గాలిక్* (స్థూలమైన భౌతికపరమైన) ప్రేమ. ఆ ప్రేమయినా ఎంత భాగంలో ఉంటుంది? ఏదైనా ఒక విషయంలో అమ్మకి ఇష్టమనిపించి, దానికి వ్యతిరేకంగా కొడుకు కాదంటే ఇద్దరూ దెబ్బలాటకి దిగుతారు, అప్పుడు ప్రేమకి ఫ్రాక్చర్ అవుతుంది. కొడుకు విడిగా ఉండటానికి వెళ్ళిపోతాడు. 'అమ్మా, నీతో నాకు సరిపడదు' అంటాడు.

ఇది రిలేటివ్ సంబంధం. నిజమైన సంబంధం కాదు. నిజమైన ప్రేమ ఉంటే తండ్రి చనిపోయినపుడు కొడుకు ఇరవై సంవత్సరాల వయసులో ఉన్నా సరే అతనితోపాటు వెళ్ళిపోవాలి. అది ప్రేమ అనిపించుకుంటుంది. అలా ఎవరైనా ఒక్క పిల్లవాడైనా పోతాడా నిజంగా?

**ప్రశ్నకర్త:** ఎవరూ పోలేదు.

**దాదాశ్రీ:** అందుకు విరుద్ధంగా లేదా? తండి చనిపోతే ఆ కొడుకు, 'నా తండ్రి చనిపోయాడు' అన్నది, అతను కూడా తండ్రితో పాటు పోవటానికి సిద్ధపడేంత ఎక్కువ ప్రభావం పడటం జరిగిందా? అలాంటి సంఘటన ఏమైనా ఇక్కడ ముంబైలో జరిగిందా?

**ప్రశ్నకర్త:** లేదు.

**దాదాశ్రీ:** మరి స్మశానానికి పోయి అతనేం చేస్తాడు?

**ప్రశ్నకర్త:** కాలుస్తాడు.

**దాదాశ్రీ:** ఔనా? తిరిగి వచ్చి అన్నం తినడేమో, లేదు కదా? తింటాడు కదా! కాబట్టి ఇదేమిటంటే ఔపచారికత. అందరికీ తెలుసు ఇది రిలెటివ్ సంబంధమని. పోయినవారు పోయారు. ఇక ఇంటికి వచ్చి హాయిగా తింటారు.

**ప్రశ్నకర్త:** అంటే, ఎవరైనా వ్యక్తి చనిపోతే మనం ఆ వ్యక్తిపట్ల ఉన్న మోహం వలన ఏడుస్తామా లేక శుద్ధమైన ప్రేమ ఉండటం వలన ఏడుస్తామా?

**దాదాశ్రీ:** శుద్ధ ప్రేమ అనేది ఈ ప్రపంచంలో ఎక్కడా ఉండనే ఉండదు. అంతా మోహం వలనే ఏడుస్తారు. స్వార్థం లేకుండా అసలు ఈ ప్రపంచమే లేదు. ఇక స్వార్థం ఉన్నచోట మోహం ఉంటుంది. అమ్మది కూడా స్వార్థమే. అమ్మ అంటే శుద్ధమైన ప్రేమ అని లోకంలో అనుకుంటూవుంటారు. కానీ అమ్మ కూడా స్వార్థం లేకుండా ఉండదు. కాని అది పరిమితమైన స్వార్థం కనుక ఆమెని ప్రశంసించటం జరుగుతుంది. కనీసం పరిమితమైన స్వార్థం ఉంది. కాకపోతే అది కూడా మోహ పరిణామమే.

**ప్రశ్నకర్త:** అది నిజమే. కానీ అమ్మ ప్రేమ నిస్వార్థమైనదే అవుతుంది కదా?

**దాదాశ్రీ:** నిస్వార్థం అవుతుంది చాలా విషయాలలో. అందుకే తల్లి ప్రేమని ప్రేమ అంటారు.

**ప్రశ్నకర్త:** అయినా మీరు దాన్ని మోహం అంటారేం?

**దాదాశ్రీ:** ఎవరైనా, 'ఈ ప్రపంచంలో ప్రేమ అనేది లేదా?' అని అడిగితే అందుకు ప్రమాణంగా అమ్మ ప్రేమను చూపించవచ్చు, అది ప్రేమ అని చెప్తూ. అక్కడ కాస్త ప్రేమ అనేది ఉందని చూపించవచ్చు. ఇక వేరే విషయంలో సరుకేమీ లేదు. కొడుకు మీద తల్లికి ప్రేమ ఉంటుంది. మిగతా అన్ని ప్రేమల కంటే ఈ ప్రేమ ప్రశంసనీయం. ఎందుకంటే ఈ ప్రేమలో త్యాగం ఉంది.

**ప్రశ్నకర్త:** మదర్ విషయంలో ఇది సత్యమైతే మరి తండ్రి పాత్ర ఏమిటి, ఇలాంటి ప్రేమ....

**దాదాశ్రీ:** తండ్రిది అవసరార్థం ఉండే ప్రేమ. నా పేరు నిలబెడతాడు అని, అలా చెప్తుంటాడు. కేవలం అమ్మ విషయంలోనే కాస్త ప్రేమ ఉంటుంది, అది

కూడా చాల కొద్దిగానే ఉంటుంది. అదైనా, పెద్దయి నాకు పనిచేస్తాడు, నన్ను బాగా చూసుకుంటాడు, అదే చాలు నాకు అని మనసులో ఉంటుంది. ఆశించటమనేదిది. ఆశించటం ఉన్నచోట అది ప్రేమ అవదు. ప్రేమ అనేదే భిన్నమైనది. మీరు నా ప్రేమని చూస్తున్నారు కదా, అది అర్థమైతే. నాకు ఈ ప్రపంచం నుంచి ఏమీ వద్దు, మీరు లక్షలాది డాలర్లు, లక్షలాది పౌండ్లు ఇచ్చినా సరే. ప్రపంచంలోని బంగారమంతా ఇచ్చినా నాకు ఎందుకూ పనికిరాదు. ప్రాపంచకమైన స్త్రీ వ్యామోహం నాకు లేదు. నేను ఈ శరీరానికి భిన్నంగా ఉంటాను. ఒక పొరుగువానిలా ఉంటాను. ఈ శరీరానికి విడిగా పొరుగువాడు– 'ఫస్ట్ నైబర్'.

## ప్రేమ నార్మాలిటీలో కలుగుతుంది

అమ్మ అంటే మాత స్వరూపం. మనం మాతను నమ్ముతాం కదా, ఆమె అమ్మ స్వరూపం. అమ్మ ప్రేమ సత్యమైనది. కాని అది ప్రాకృతిక ప్రేమ. రెండవది, భగవాన్‌కి అలాంటి ప్రేమ ఉంటుంది. ఇక్కడ మనం ఎవరిని భగవాన్ అంటామన్నది తెలుసుకోవాలి. ఆయనకి వ్యతిరేకంగా చెయ్యి, వ్యతిరేకంగా మాట్లాడు, అయినా ప్రేమిస్తూనే వుంటాడు. పూలతో పూజించినా అలాగే ప్రేమిస్తుంటాడు. అది తరగదు, పెరగదు. అటువంటిది ఆ ప్రేమ. అందుకే దాన్ని ప్రేమ అని అంటాము. ఆయన ప్రేమ స్వరూపుడు. అదే పరమాత్మ స్వరూపం.

ఇకపోతే ప్రపంచం ప్రేమని చూడనే లేదు. భగవాన్ మహవీర్ పోయిన తర్వాత ప్రేమ అనేదే కనపడకుండాపోయింది, అంతా ఆసక్తే. ఈ ప్రపంచంలో ప్రేమ అనే పదాన్ని ఉపయోగించటం జరుగుతుంది. ఆసక్తి విషయంలో దాన్ని ఉపయోగిస్తారు. ప్రేమ ఒకవేళ ఆ లెవెల్‌లో ఉంటూ, నార్మలిటీలో ఉన్నంతవరకు దాన్ని ప్రేమ అనవచ్చు. నార్మలిటీని వదిలిపెడితే ఆ ప్రేమ ఆసక్తి అనబడుతుంది. తల్లి ప్రేమని ప్రేమ అంటారులే కాని అందులో నార్మలిటీ వీడిపోతుంది. కనుకనే దాన్ని ఆసక్తి అంటారు. కానీ ప్రేమ పరమాత్మ స్వరూపం. నార్మల్ ప్రేమ పరమాత్మ స్వరూపం.

## గురు, శిష్యుల ప్రేమ

శుద్ధమైన ప్రేమతో తలుపులన్నీ తెరుచుకుంటాయి. గురువు మీద ప్రేమతో ఏం దొరకదని? సద్గురువు, శిష్యుని మధ్య ఉండే ప్రేమ లెక్క ఎంతటి సుందరమైనదంటే, గురువు ఏం చెప్పినా అతనికి చాల ఇష్టమౌతుంది. అలా ఉంటుంది ప్రేమ లెక్క. కానీ ఇప్పుడు ఈ రోజుల్లో అయితే జగడాలే నడుస్తుంటాయి.

ఒక దగ్గర శిష్యుడు, గురు మహరాజ్ ఇద్దరూ కొట్టుకుంటున్నారు. అప్పుడు ఒకతను 'పైకి పదండి' అన్నాడు. అందుకు నేను, 'చూడగూడదు అది. అరె, మూర్ఖుడా, బాగుండదు. అది అంతే అలాగే నడుస్తుంది. ఈ ప్రపంచమే అంత. అత్త కోడళ్ళు దెబ్బలాడుకోరా? అలాంటిదే ఇది కూడా. వైరబంధం ఏర్పడింది. ఆ వైరం పూర్తవుతుంది. వైర బంధం పడుతుంటుంది. ఒకవేళ ప్రేమ పూర్వకమైన జగత్తయివుంటే రోజంతా అతని దగ్గరి నుంచి లేవటానికే ఇష్టపడివుండేవాడు కాదు. లక్ష రూపాయలు ఆదాయం ఉన్నా సరే, పోనిద్దూ అనుకుంటాడు. ఇక్కడ ఆదాయం లేకపోయినా బయటకు వెళ్ళిపోతాడు మూర్ఖుడు. బయటకు ఎందుకు పోతాడు? ఇంట్లో నచ్చదు, ప్రశాంతత ఉండదు!' అన్నాను.

## భర్తా ? కాదు కంపానియన్

అంతా రాంగ్ బిలీఫ్. 'నేను చందూభాయ్‌ని' అన్నది రాంగ్ బిలీఫ్. అయినా ఇంటికి పోయినపుడు, 'ఇతనెవరు?' అని అడిగితే, 'గుర్తుపట్టలే? నేను ఈవిడ భర్తని' అంటాడు. అబ్బో వచ్చాడు పెద్ద భర్త! ఆ భర్తకి మరెవరు భర్త లేనట్లుగా మాట్లాడుతాడు. పతికి పతి ఉండడా? అలాంటప్పుడు పైనుండే పతికి ఇతను భార్య అవుతాడు, అతనికి ఈమె భార్య అవుతుంది. ఇదేం గొడవలో పడ్డాం? పతి ఎలా అయ్యాడు? నా కంపానియన్ అనండి ఏం నష్టం?

**ప్రశ్నకర్త:** దాదా చాల మోడ్రన్ భాషని ఉపయోగించారు ఇక్కడ.

**దాదాశ్రీ:** అయితే ఏమిటి? టస్సెల్ తగ్గిపోతుందా? ఒక రూములో కంపానియన్, ఈమె ఇద్దరూ కలిసివుంటున్నారు. ఆమె టీ పెడుతుంది, అతను

తాగుతాడు, అందుకోసం అతను ఆమె కోసం మరో పనేదో చేస్తాడు. అలా నడుస్తుంది కంపానియన్

**ప్రశ్నకర్త:** కంపానియన్‌లో ఆసక్తి ఉంటుందా ఉండదా?

**దాదాశ్రీ:** వారిలో కూడా ఆసక్తి ఉంటుంది. కానీ ఆ ఆసక్తి వీరిలాంటిది కాదు. ఆ పదమే అలాంటిది ఆసక్తిగలవారు అన్నది! ఈ పదం ప్రగాఢమైన ఆసక్తి కలిగినది. *'ధణీపన్, ధణియాణీ'* (భర్త, భార్యామణి) ఈ పదాలలో ఎంతటి ఆసక్తి ఉంటుందంటే, కంపానియన్ అనేసరికి ఆసక్తి తగ్గిపోతుంది.

## నాది కాదు....

ఒక వ్యక్తి ఉండేవాడు. అతని భార్య ఇరవై సంవత్సరాల క్రితం చనిపోయింది. మరో వ్యక్తి నాతో, 'ఈ బాబాయిని నేను ఏడిపించనా?' అన్నాడు. 'ఎలా ఏడిపిస్తావు? ఈ వయసులో అయితే ఏడవడు' అని నేను అంటే, 'చూడు ఆయన ఎంతటి సెన్సిటివో' అన్నాడు. తర్వాత ఆ అబ్బాయి, 'బాబాయ్, పిన్ని సంగతే వేరు. ఎంత మంచి స్వభావం!' అన్నాడు. అతను అలా అంటుంటే ఆ బాబాయి నిజంగానే ఏడవసాగాడు. అరె, ఏమిటీ వింత! అరవై సంవత్సరాల వయసులో ఇప్పటికీ భార్య కోసం ఏడుపు వస్తుందా? ఇతనెంత వింత మనిషి? మనుషులు సినిమాలో కూడా ఏడుస్తుంటారు కదా? అందులో ఎవరైనా చనిపోతే చూసేవాళ్ళు కూడా ఏడుస్తుంటారు.

**ప్రశ్నకర్త:** మరి ఈ ఆసక్తి తెగిపోదెందుకు?

**దాదాశ్రీ:** అదైతే వదలదు. 'నాది నాది' అనుకునేవాడు కదా, 'నాది కాదు నాది కాదు' అనే జపం చేస్తే అది ఆగిపోతుంది. అతను ఏ స్క్రూలను బిగించాడో వాటిని వదిలేయాల్సివుంటుంది కదా!

## భేదాభిప్రాయాలు పెరుగుతాయి, అలాగే ప్రేమ పెరుగుతుందా?

భార్యతో భేదాభిప్రాయాలు కలుగుతాయా లేదా? వైఫ్‌తో భేదాభిప్రాయమా?

**ప్రశ్నకర్త:** భేదాభిప్రాయాలు లేకపోతే భార్యాభర్తలు అనిపించుకోరు కదా?

**దాదాశ్రీ:** ఓ, అలాగా! అటువంటి నియమం ఒకటి ఉందా. పుస్తకాలలో అలాంటి నియమం రాసివుంటుంది– భేదాభిప్రాయాలు ఉంటేనే హస్బెండ్ అండ్ వైఫ్ అనిపించుకుంటారని? కొద్దో గొప్పో భేదాభిప్రాయాలైతే ఉంటాయా లేదా?

**ప్రశ్నకర్త:** ఔను.

**దాదాశ్రీ:** అప్పుడు హజ్బెండ్ అండ్ వైఫ్ తక్కువౌతుందా లేదా?

**ప్రశ్నకర్త:** ప్రేమ పెరుగుతుంది.

**దాదాశ్రీ:** ప్రేమ పెరుగుతుంటే భేదాభిప్రాయాలు తగ్గుతాయా లేదా?

**ప్రశ్నకర్త:** భేదాభిప్రాయాలు ఎంత పెరిగితే, ఎంత జగడమాడితే, అంత ప్రేమ పెరుగుతుంటుంది.

**దాదాశ్రీ:** ఔను. ప్రేమ కాదు పెరిగేది, ఆసక్తి పెరుగుతుంది. ప్రేమ అనేది ఎలా ఉంటుందో ప్రపంచం చూడనే లేదు. ప్రేమ అనే మాటని జగత్తు చూడనే లేదు. ఇవన్నీ ఆసక్తులే. ప్రేమ స్వరూపమే వేరే విధంగా ఉంటుంది. మీరు నాతో మాట్లాడుతున్నారు కదా, ఇక్కడ మీరు ప్రేమని చూడవచ్చు. మీరు నన్ను విదిలించి కొట్టినప్పటికీ నేను మీమీద ప్రేమతోనే ఉంటాను. అప్పుడు మీకనిపిస్తుంది, ఓహోహో, ప్రేమ స్వరూపమంటే ఇలా ఉంటుంది అని. ఈ మాట మీకు ఉపయోగకరంగా ఉందా?

**ప్రశ్నకర్త:** పూర్తిగా ఉపయోగకరంగా ఉంది.

**దాదాశ్రీ:** సరే జాగ్రత్తగా ఉండండి. లేకపోతే మూర్ఖుడవయ్యావని తెలుసుకో. మరి ప్రేమ అనేది ఉంటుందా? మీలో ప్రేమ ఉందా, అతనిలో ఉంటుందా? మనలో ప్రేమ ఉంటే ఎదుటివారిలో ఉంటుంది. మనలో ప్రేమ లేకుండా ఎదుటివారిలో వెతికుతాం మనం, 'మీలో ప్రేమ లేదు' అంటూ. మూర్ఖుడా ప్రేమని

వెతుకుతారా? అతను ప్రేమికుడే కాడు. అతను ప్రేమను వెతుక్కుంటున్నాడు. జాగ్రత్తగా ఉండండి. ప్రేమనేది ఉందా? ఎవరి చేతికి ఏది చిక్కితే దాన్ని అనుభవిస్తుంటాడు, లూటీ చేస్తాడు.

## ఇందులో ప్రేమ ఎక్కడుంది?

భార్యాభర్తల మధ్య ఉండే ప్రేమలో, భర్త ఒకవేళ సంపాదించి తేకపోతే ప్రేమ బయటపడుతుంది. భార్య ఏమంటుంది, 'పొయ్యిలో నీ కాలు పెట్టాలా ఏమిటి?' అంటుంది. భర్త సంపాదించకపోతే భార్య అలాగే అంటుంది కదా? ఆ సమయంలో ఆమె ప్రేమ ఎక్కడికి పోయింది? ఈ ప్రపంచంలో ప్రేమ అనేది ఉందా? ఉన్నది ఆసక్తి. తినటానికి, తాగటానికి అంతా ఉంటే అది ప్రేమ (!) ని కనబరుస్తుంది. ఒకవేళ భర్త బయట ఎక్కడైనా పనిలో ఇరుక్కుపోయి వుంటే ఆమె, 'మీరు ఇలా చేస్తే నేను వెళ్ళిపోతాను' అంటుంది. అంటే భార్యే భర్తను దులుపుతుంది. అతను పాపం నేరస్తుడు కనుక మెత్తగా ఉండిపోతాడు. మరి ఇందులో ప్రేమించటమనేది ఎక్కడుంది? ఇది ఎలాంటిదంటే, ఏదో విధంగా చేసి బండిని నెట్టుకుపోవటం వంటిది. తినటానికి, తాగటానికి భార్య తయారుచేస్తుంది, మనం డబ్బు సంపాదించి తెస్తాం. అలా ఏదో ఒక విధంగా భార్యాభర్తల బండి ముందుకు సాగుతుంటుంది!

## ఆసక్తి ఉన్న దగ్గర రియాక్షనే

**ప్రశ్నకర్త:** కానీ చాలసార్లు మనం ద్వేషించవలసిన అవసరం లేకపోయినా, ద్వేషం కలుగుతుంది. అందుకు కారణం ఏమిటి?

**దాదాశ్రీ:** ఎవరి మీద?

**ప్రశ్నకర్త:** ఎప్పుడైనా భర్త మీద అలా అయినట్లయితే?

**దాదాశ్రీ:** దాన్ని ద్వేషం అనరు. ఎప్పుడూ ఉండే ఆసక్తి ప్రేమ ఏదైతే ఉందో అది రియాక్షనరీ. అందువలన కోపం వస్తే వ్యతిరేకంగా నడుస్తారు. వ్యతిరేకంగా పోవటం ఎందుకంటే కాసేపు విడిగా ఉండటం, దాని వలన మళ్ళీ ప్రేమ కలగటం

కోసం. తిరిగి ప్రేమ కలిగిన తర్వాత మళ్ళీ ఘర్షణ కలుగుతుంది. అందువలన తిరిగి ప్రేమ కలుగుతుంది. ప్రేమ చాల ఎక్కువగా ఉన్నచోట కాస్త గొడవలు పడటం జరుగుతుంది కదా. అందువలన ఎక్కువగా గొడవలు పడుతున్నట్లయితే అక్కడ వాళ్ళ లోపల ప్రేమ ఉంటుంది! అలా ప్రేమ ఉన్నప్పుడే గొడవపడటాలూ ఉంటాయి. పూర్వ జన్మలో ప్రేమ ఉంటే గొడవలు జరుగుతాయి. చాల ఎక్కువ ప్రేమ ఉంటే. లేదంటే కలహాలే ఉండవు కదా! ఈ గొడవల స్వరూపమే ఇది.

దాన్ని లోకులు ఏమంటారు? 'ఘర్షణ జరిగితేనే మాకు ప్రేమ కలుగుతుంది' అలాంటప్పుడు ఆ మాట నిజమే. అక్కడ ఆసక్తి ఘర్షణ వలనే కలిగింది. ఘర్షణ తక్కువగా ఉన్నచోట ఆసక్తి ఉండదు. ఏ ఇంట్లో అయితే స్త్రీపురుషుల మధ్య ఘర్షణ అనేది తక్కువగా ఉంటుందో, అక్కడ ఆసక్తి తక్కువగా ఉంటుంది అని అర్థం చేసుకోవాలి. అర్థమౌతుందో ఈ మాట?

**ప్రశ్నకర్త:** ఆ. ఎక్కువ ఆసక్తి ఉన్నచోట ఒకరినొకరు పట్టించుకోక పోవటం కూడా జరుగుతుంది కదా?

**దాదాశ్రీ:** అదంతా ఆసక్తి వలనే ఎదురయ్యే చికాకులు. ఏ ఇంట్లో అయితే ఇద్దరూ ఎదురుపడి బాగా దెబ్బలాడుకుంటారో, అక్కడ ఆసక్తి ఎక్కువగా ఉందని మనం అర్థం చేసుకోవాలి. అంత తెలుసుకుంటే చాలు. అందువలన మనం దానికి ఏం పేరు పెడతాం? 'దెబ్బలాడుకుంటారు' అని అనకూడదు. ఎదురుగా వెళ్ళి చెంపలమీద వేసుకుంటున్నా సరే 'దెబ్బలాడుకుంటారు' అనకూడదు. దాన్ని నేను చిలుకల పరాచికాలు అంటాను. చిలుక ముక్కుతో ఇలా కొడుతుంది (వీళ్ళు కూడా ముక్కుతో కొట్టుకుంటారు), అప్పుడు రెండవ చిలుక మళ్ళీ ఇలా కొడుతుంది. చివరకు రక్తం చిందించటాలేమీ ఉండవు. అదే పరాచికాలు! మీరు ఎప్పుడూ చూడలేదా చిలుకల పరాచికాలు?

ఇలాంటి నిజాలు మాట్లాడుకుంటే మన తప్పులు, మూర్ఖత్వం మీద మనకే నవ్వు వస్తుంది. సత్యం మాట్లాడుకున్నపుడు మనిషికి, నేను అలాంటి తప్పెందుకు చేసాను అనే విరాగం వస్తుంది. అరె, తప్పులే కాదు దెబ్బలు కూడా బాగానే తిన్నారు!

## తప్పులు, ఆక్షేపణలు ఉన్నచోట ప్రేమ ఎక్కడిది?

మనిషి ఆసక్తిని ప్రేమ అనుకుని చిక్కుల్లో పడతాడు. స్త్రీకి తన భర్తతో పని, భర్తకి తన భార్య పని, అలా పనులుపడబట్టే ఇదంతా నడుస్తోంది. పనేపడకపోతే లోపల అందరూ అరుస్తారు, గొడవలు చేస్తారు. ప్రపంచంలో ఒక నిమిషం కూడా మనవాళ్ళు ఎవరూ కాలేదు. మనవాళ్ళంటూ ఎవరూ ఉండరు. ఇందులో ఏదైనా అడ్డుపడ్డప్పుడు తెలిసివస్తుంది. గంటసేపు మనం కొడుకుని కోప్పడితే, అప్పుడు అర్థమౌతుంది కొడుకు మనవాడా పరాయివాడా అన్నది. దావా వెయ్యటానికి కూడా సిద్ధమౌతాడు. అప్పుడు తండ్రి కూడా ఏమంటాడు? 'నా ఆదాయం నాది. నీకు ఒక్క పైసా కూడా ఇవ్వను' అంటాడు. దానికి కొడుకు, 'నేను మిమ్మల్ని కొట్టి తీసుకుంటాను' అంటాడు. ఇందులో *పోతాపణుం* (నేను, నాది అనే నా సొంతం) అనే భావన ఉంటుందా? ఒక జ్ఞానిపురుష్‌కి మాత్రమే తనవాళ్ళంటూ ఉంటారు.

ఇకపోతే ఇందులో ప్రేమ అనేదేమీ లేదు. ఈ ప్రపంచంలో ప్రేమని వెతక్కండి. ఎక్కడా ప్రేమ అనేది ఉండదు. ప్రేమ జ్ఞానిపురుష్ దగ్గరే ఉంటుంది. మిగతా చోట్ల ప్రేమ పడిపోతుంటుంది, ఆ తర్వాత లడాయి-జగడాలు జరుగుతాయి. లడాయి-జగడాలు ఉంటాయా లేదా? దాన్ని ప్రేమ అనలేము. అదంతా ఆసక్తి. దాన్ని మన జగత్తులోనివారు ప్రేమ అని అంటారు. వ్యతిరేకంగా అనటమే పని! ప్రేమ పరిణామం జగడం కాదు. ఎవరి తప్పులను ఎంచనిదాని పేరే ప్రేమ.

ప్రేమలో ఉన్నపుడు జీవితాంతం కొడుకులోని తప్పులు కనపడవు, భార్యలోని తప్పులు కనపడవు, దాని పేరే ప్రేమ. ప్రేమలో ఉన్నపుడు ఎదుటివారిలో దోషాలు కనపడవు. మరి ఇక్కడ మనుషులకు ఎన్ని తప్పులు కనిపిస్తుంటాయి? 'నువ్వు ఇలాంటిదానివి, నువ్వు ఇలాంటివాడివి'. అరె, ప్రేమ ఉందని అంటావు కదా! ఎక్కడికి పోయిందా ప్రేమ? అంటే, అది ప్రేమ కాదన్నమాట! ప్రపంచంలో ప్రేమ ఎక్కడైనా ఉంటుందా? ప్రేమలో వెంట్రుక మందం కూడా ప్రపంచం చూడలేదు. ఇదైతే ఆసక్తి.

ఆసక్తి ఉన్నచోట ఆక్షేపణలు లేకుండా ఉండలేవు. అది ఆసక్తి స్వభావం. ఆసక్తి ఉండబట్టే ఆక్షేపణలు ఉంటాయి, 'మీరు ఇలా మీరు అలా' అని అంటారు. 'మీరు ఇలాంటివాడివి, నువ్విలాంటిదానివి' అని అనరు కదా? మీ ఊళ్ళో అంటారా అనరా? అంటారు! ఆ ఆసక్తి కారణంగా. కానీ ప్రేమ ఉన్నచోట తప్పులే కనపడవు.

ప్రపంచంలో ఈ జగడాల కారణంగానే ఆసక్తి ఉంటుంది. ఈ ప్రపంచంలో జగడమనేది ఆసక్తికి విటామిన్. జగడాలు లేకపోతే అప్పుడు వీతరాగులు అవుతారు కదా.

## ప్రేమ అయితే వీతరాగులదే

ఈ ఆడపిల్లలు భర్తని ఎంపికచేసుకుంటారు. ఒట్టిగా అలా చూసే ఎంపిక చేసుకుంటారు. మరి జగడమాడరా? జగడమాడుతారు. అప్పుడు దాన్ని ప్రేమ అనలేరు కదా. ప్రేమ అనేది శాశ్వతంగా ఉంటుంది. ఎప్పుడు చూసినా అదే ప్రేమ, అలాగే కనిపిస్తుంది. దాన్ని ప్రేమ అనవచ్చు, అక్కడ భరోసా పెట్టుకోవచ్చు.

ఇక్కడేమిటంటే మనకి ప్రేమ కలిగినా, ఒకరోజు ఆమె అలిగి కూర్చుంటే ఎందుకొచ్చిన ప్రేమ నీది! ఇక్కడి నుంచి కాలవలో పడేయి. ముఖం మాడ్చుకుని తిరుగుతావుంటే ఆ ప్రేమని ఏం చేసుకోవాలి? మీకు ఎలా అనిపిస్తుంది?

**ప్రశ్నకర్త:** నిజమే.

**దాదాశ్రీ:** ఎప్పటికీ ముఖం మాడ్చుకోకుండా ఉండే ప్రేమ కావాలి. ఆ ప్రేమ నా దగ్గర లభిస్తుంది.

భర్త దులిపినా ప్రేమ ఎక్కువ తక్కువ కాగూడదు, అలాంటి ప్రేమ కావాలి. రవ్వల దుద్దులు తెచ్చిస్తే ఆ సమయంలో ప్రేమ పెరుగుతుందంటే అది కూడా ఆసక్తే. అందువలన ఈ జగత్తు ఆసక్తితో నడుస్తూవుంది. ప్రేమ అనేది జ్ఞానిపురుష్ నుండి గొప్ప భగవాన్ వరకు లభిస్తుంది. వాళ్ళ దగ్గర ప్రేమకి లైసెన్స్ ఉంటుంది. వాళ్ళు ప్రేమతోనే మనుషులకు సౌఖ్యాన్నందిస్తారు. వాళ్ళు ప్రేమతోనే బంధిస్తారు,

అందులోంచి తిరిగి వెనక్కి రాలేరు. గొప్ప జ్ఞానిపురుష్ దగ్గర నుండి గొప్ప తీర్థంకరుల వరకు అందరూ ప్రేమమూర్తులే, అలౌకమైన ప్రేమ! అందులో లౌకికం నామమాత్రమైనా ఉండదు.

## బాగా దగ్గరి వారి నుండే దూరం

ఎక్కువ ప్రేమ ఉన్నచోటనే అయిష్టం ఉంటుంది. అది మానవ స్వభావం. ఎవరి మీదయితే ప్రేమ ఉంటుందో, వాళ్ళు జబ్బుపడితే, వాళ్ళ సాన్నిధ్యం విసుగు తెప్పిస్తుంది. అది మనకి నచ్చదు. 'మీరు ఇక్కడి నుంచి పోండి. దూరంగా కూర్చోండి' అనవలసివస్తుంది. ఇక భర్త నుండి ప్రేమని ఆశించనే వద్దు. అలా ప్రేమని ఆశిస్తే వాళ్ళు మూర్ఖులే. ఇక్కడ ఎంత అవసరమో అంతే. హోటలతనితో సంసారం చేద్దామనుకుంటామా, అలాగే ఇది కూడా. టీ తాగటానికి పోతే డబ్బులు చెల్లించి తిరిగి వచ్చేయటమే. అలా అవసరం మేరకే వ్యవహారం పెట్టుకోవాలి మనం.

## ప్రేమ బంధం వేసుకోవటంలో అందరు చేసేవీ తప్పులే

ఇంటివాళ్ళ వలన లాభం కలిగితే, మా ఇంటివాళ్ళకి నా మీద ప్రేమ కలిగింది అంటారు. మనం లేకుండా వాళ్ళకి బాగుండదు, ఎప్పుడొస్తారో ఎప్పుడొస్తారో అని చూస్తారు. మనుషులు పెళ్ళి చేసుకుంటారు కాని ప్రేమ ఉండదు. ఇది కేవలం విషయాసక్తి మాత్రమే. ప్రేమేగనక ఉంటే పరస్పరం ఎంత విరుద్ధమైన భావనలు వచ్చినా ప్రేమ పోదు. ప్రేమ లేనిచోట దాన్ని ఆసక్తి అంటారు. ఆసక్తి అంటే టాయ్‌లెట్. ఇంతకు ముందు ప్రేమనేది ఉండేది. భర్త వేరే దూరప్రదేశానికి వెళ్ళి, తిరిగి రాకపోతే చిత్తమంతా అతని మీదనే ఉంటుంది, వేరే ఏమీ గుర్తుకు రాదు. ఈ కాలంలో రెండు సంవత్సరాల వరకు భర్త రాకపోతే, రెండవ భర్తని వెతుక్కుంటారు. దీన్ని ప్రేమ అని ఎలా అంటాము? ఇది టాయ్‌లెట్. టాయ్‌లెట్‌ని మార్చినట్లు! కరిగిపోయేది ఏదైతే ఉందో దాన్ని టాయ్‌లెట్ అంటాము. ప్రేమలో అయితే అర్పణ భావం ఉంటుంది!

ప్రేమ అంటే బంధం (అటాచ్‌మెంట్) పడేది. వాళ్ళు రోజంతా గుర్తుకు వస్తుండాలి. పెళ్ళి రెండు రకాలుగా పరిణామం చెందుతుంది. ఒకోసారి

సఫలమౌతుంది, మరోసారి విఫలమౌతుంది. ప్రేమ బాగా పొంగితే, తిరిగి కిందకు పడిపోతుంది. పొంగి పొరలేది ఆసక్తి. అందువలన బాగా పొంగుతుంటే దానికి దూరంగా ఉండాలి. అటాచ్‌మెంటు అంతరంగంలో ఉండాలి. బయటి కవరు చెడిపోయినా లేక పాడైపోయినా, ప్రేమ అలాగే ఉండిపోవాలి. ఇదెలాంటిదంటే, చెయ్యి కాలి, 'కాస్త కడగవా' అంటే భర్త, 'లేదు నేను చూడలేను అది' అన్నట్లు. అరె, ఆ రోజు చెయ్యి నిమురుతూ ఉన్నావు, ఈ రోజు ఎందుకిలా? ఇలా అయిష్టత ఎందుకు కలిగింది? ప్రేమ ఉన్నచోట అయిష్టత ఉండదు. ప్రేమ ఉన్నచోట ద్వేషం ఉండదు, ద్వేషం ఉన్న చోట ప్రేమ ఉండదు. సంసారంలో ప్రేమ కూడా అలాగే ఉండాలి. ఒకేసారి పడిపోకూడదు, ఒకేసారి పెరగటమూ జరగకూడదు. నార్మలిటీలో ఉండాలి. జ్ఞాని ప్రేమ ఎన్నటికీ ఎక్కువ తక్కువ అవదు. ఆ ప్రేమ పూర్తిగా వేరు. దాన్ని పరమాత్మ ప్రేమ అంటారు.

ప్రేమ అన్ని చోట్లా ఉండాలి. ఇల్లంతా ప్రేమతో నిండివుండాలి. ప్రేమ ఉన్నచోట తప్పులు ఎంచరు ఎవరూ? ప్రేమలో తప్పులు కనపడవు. ఇది ప్రేమ కాదు, ఇగోయిజమ్. నేను భర్తను అనే భావన. ప్రేమ అనేదాన్ని దేన్ని అనాలంటే, తప్పులే అనిపించనిదాన్ని. ప్రేమలో ఎన్ని తప్పులనైనా సహిస్తాము. మీకు అర్థమైందా?

**ప్రశ్నకర్త:** అయిందండి.

**దాదాశ్రీ:** అందవలన, తప్పొప్పులుంటే వాటిని ప్రేమ కోసం వదిలేయాలి. ఈ కొడుకు మీద మీకు ప్రేమ ఉంటే మీకు మీ కొడుకులో తప్పులేమీ కనపడవు. ఉండచ్చు కానీ ఏం పరవాలేదు. ప్రేమ అన్నిటినీ సర్దుకుపోతుంది. సర్దుకుపోతుందా లేదా?

ఇక ఇదంతా ఆసక్తి. ఒకసారి ఆమె భార్య. మెడలో చేతులు వేసి దగ్గరకు హత్తుకుంటుంది. మరోక్షణంలో తిరిగి నోరుచేసుకుంటూవుంటుంది. 'నువ్విలా చేసావు, నువ్వలా చేసావు'. ప్రేమలో తప్పులనేవే ఉండవు. ప్రేమలో తప్పులు కనపడవు. ఇక్కడ ప్రేమ ఎక్కడుంది? బాబూ వద్దా?

మనకు తప్పులు కనిపించకపోతే, అతనితో ప్రేమ ఉన్నట్లు అర్థం చేసుకుంటాము. వీళ్ళకి వాస్తవంగా ప్రేమ ఉంటుందా?

అంటే దాన్ని ప్రేమ అని ఎలా అంటాము?

అసలు ఈ కాలంలో ప్రేమ చూడటానికి కూడా కనపడదు. నిజమైన ప్రేమ అని అంటామే అది చూడటానికి కూడా లేదు. అరె, ఒక వ్యక్తి నాతో, 'నా ప్రేమ ఎంత గొప్పదో. అయినా నా భార్య తిరస్కరిస్తుంది!' అన్నాడు. నేను, 'ఇది ప్రేమ కాదు. ప్రేమని ఎవరూ తిరగేసి కొట్టలేదు' అన్నాను.

## భర్త బుద్ధిని వెతికితే, భార్య తెలివిని చూస్తుంది

ఏ ప్రేమలోనైతే తనను తాను అర్పించుకుంటాడో, తన సేఫ్‌సైడ్ చూసుకోకుండా తనను తాను సమర్పించుకుంటాడో అదే నిజమైన ప్రేమ. ఇది ఇప్పుడు కష్టమైన పని.

**ప్రశ్నకర్త:** అలాంటి ప్రేమని ఏమనాలి? అనన్య ప్రేమ అనవచ్చా?

**దాదాశ్రీ:** దీన్ని ప్రపంచంలో ప్రేమ అనవచ్చు ఇది ఆసక్తిలోకి రాదు, దాని ఫలితం కూడా ఉచ్ఛస్థాయిలో ఉంటుంది. కానీ తనకు తాను అర్పణ చేసుకునేది జరగని పని. ఎవరైనా తమ సేఫ్‌సైడ్ చూసుకుని పనిచేస్తారు. సేఫ్‌సైడ్ చూసుకోని స్త్రీలు ఎంతమంది, పురుషులు ఎంతమంది ఉన్నారు?

ఇలాంటివాళ్ళు సినిమాకి వెళ్ళే సమయంలో ఆసక్తి వలన కలిగే సరదాలో ఉంటారు, తిరిగి వచ్చేటప్పుడు 'తెలివితక్కువదానా' అంటారు. అప్పుడామె, 'మీలో ఉందా తెలివి?' అంటుంది. అలా మాట్లాడుకుంటూ ఇంటికి చేరుకుంటారు. ఆమె అతనిలో తెలివితేటలను చూస్తుంటుంది.

**ప్రశ్నకర్త:** ఇది వీళ్ళందరి అనుభవం. ఎవరూ బయటకి చెప్పరు. కానీ ప్రతివారికీ, 'దాదా' చెప్పిన మాటలు సత్యమని తెలుసు.

## ప్రేమతోనే గెలుపు సాధ్యం

**ప్రశ్నకర్త:** ప్రపంచంలో జీవిస్తూ ఎన్ని బాధ్యతలను నెరవేర్చవలసి వుంటుంది, ఆ బాధ్యతలను నెరవేర్చటం కూడా ఒక ధర్మమే. ఆ ధర్మాన్ని పాటిస్తూ సకారణంగానో, అకారణంగానో ఏమైనా కటువుగా మాట్లాడితే, అది పాపం లేక దోషం అనిపించుకుంటుందా? ప్రాపంచిక వ్యవహారాలలో కొన్ని మాటలు కటువుగా అనవలసివస్తుంది కదా అది పాపం లేక దోషం అవుతుందా?

**దాదాశ్రీ:** అదేమిటంటే, కటువుగా మాట్లాడినప్పుడు మన ముఖం ఎలా అయిపోతుంది? గులాబీ పువ్వులాగా కదా? మనం ముఖం వికృతంగా అయినట్లయితే పాపం తగిలిందని అర్థం చేసుకోండి. మన ముఖం వికృతంగా తయారయ్యేటువంటి మాటలు వెలివడితే, పాపం అంటుకుందని గ్రహించండి. కటువుగా మాట్లాడగూడదు. నెమ్మదిగా మృదువుగా మాట్లాడాలి. కొద్దిగా ఏమైనా మాట్లాడు కాని, నెమ్మదిగా, ఆలోచించి అర్థం చేసుకుని మాట్లాడు, ప్రేమగా ప్రవర్తించు, ఏదో ఒక రోజు విజయం సాధిస్తావు. చేదు మాటలతో గెలవలేవు. లేకపోతే ఎదుటి మనిషి విరోధం పెట్టుకుంటాడు, దానివలన వ్యతిరేక పరిణామ బంధం ఏర్పడుతుంది. కొడుకు వ్యతిరేక పరిణామ బంధం ఏర్పడేటట్లుగా చేస్తాడు. 'ఇప్పుడు నేను చిన్న వయసులో ఉన్నాను. అందుకే నన్ను ఇంతగా దులుపుతున్నావు. పెద్దయిన తర్వాత అంతా తిరిగిస్తాను' అనే పరిణామాన్ని లోపల పెట్టుకుంటాడు. అందువలన అలా చెయ్యవద్దు. అతనికి వివరించు. ఒక రోజున ప్రేమ గెలుస్తుంది. దాని ఫలితం రెండే రోజుల్లో అయితే రాదు. పది రోజులు, పదిహేను రోజులు, నెల రోజుల వరకు ప్రేమగా ఉండు. ఇక చూడు ఆ ప్రేమ ఫలితం ఎలా వస్తుందో! మీకు నచ్చిందా ఈ మాట? కటువుగా మాట్లాడినప్పుడు మీ ముఖం వికృతమవదా?

**ప్రశ్నకర్త:** నేను చాలసార్లు అర్థమయ్యేట్లుగా చెప్పాను. అయినా అర్థం చేసుకోకపోతే ఏం చెయ్యను?

**దాదాశ్రీ:** అర్థమయేట్లుగా చెప్పవలసిన అవసరమే లేదు. ప్రేమగా ఉండు. అయినా అతనికి నెమ్మదిగా చెప్పు. మన పొరుగువారితో కూడా అలా కటువుగా మాట్లాడుతామా?

**ప్రశ్నకర్త:** కానీ అలా నెమ్మదిగా ఉండాలి కదా?

**దాదాశ్రీ:** కొండ మీది నుంచి రాయి దొర్లిపడి మీ తల మీద పడిందనుకోండి, మీరు పైకి చూస్తారు కానీ ఎవరి మీద క్రోధం చూపిస్తారు? ఆ సమయంలో నెమ్మదిగా ఉంటారు కదా? ఎవరూ కనపడరు కనుక మనం, దీన్ని ఎవరూ పడేయలేదు అనుకుంటాం. అంటే దానంతటదే పడింది. కనుక మనం దాని తప్పుగా భావించం. ఇప్పుడూ తనంతటతానుగానే పడుతుంది. కాకపోతే దాన్ని వేసే వ్యక్తి కనిపిస్తున్నాడు. కాని తనంతటదే పడుతుంది. మీ ఖాతాలో రావలసినదాన్నే చెల్లిస్తున్నారు అందరూ. ఈ ప్రపంచంలో బాకీలు అన్నీ చెల్లిపోతూవున్నాయి. కొత్తగా ఖాతాలలో బాకీలు పెంచుకుంటున్నారు, పాత బాకీలు చెల్లిస్తున్నారు. అర్థమైందా? అందువలన కొడుకుతో మంచిగా మాట్లాడండి, మంచి భాషలో మాట్లాడండి.

## మొక్కని ప్రేమతో పెంచి పెద్దచేయండి

**ప్రశ్నకర్త:** వ్యావహారికంగా ఎవరైనా తప్పు చేస్తే, అతన్ని ఆపవలసి వుంటుంది. అప్పుడతనికి బాధ కలుగుతుంది. మరి దాన్ని ఎలా తీసివేయాలి?

**దాదాశ్రీ:** ఆపటంలో తప్పు లేదు. కానీ మనకి రావాలి కదా! మాట్లాడటం రావాలి కదా, ఏమంటారు?

**ప్రశ్నకర్త:** ఎలా?

**దాదాశ్రీ:** పిల్లవానితో, 'నీకు బుద్ధి లేదు. గాడిదవి' అనండి. అలా అంటే అక్కడ ఏమౌతుంది? అతనికీ అహంకారం ఉంటుందా లేదా? మిమ్మల్నయినా మీ బాస్ 'నీకు బుద్ధి లేదు. నీవు గాడిదవు' అంటే ఎలా ఉంటుంది? అలా అనగూడదు. అపటం తెలియాలి.

**ప్రశ్నకర్త:** ఎలా ఆపాలి?

**దాదాశ్రీ:** అతన్ని కూర్చోబెట్టు. ఆ తర్వాత, మనం భారతీయులం, మనం ఆర్యులం, మనం చేతకానివాళ్ళం కాము. మనం అలా చెయ్యగూడదు. అలా

ఇలా అర్థమయ్యేటట్లుగాను, ప్రేమగాను చెప్తూ, దారికొస్తాడు. అలా కాకుండా మీరు లెఫ్ట్ అండ్ రైట్, లెఫ్ట్ అండ్ రైట్ వేస్తూ పోతే పనిచేస్తుందా?

ప్రేమతో చెయ్యకపోతే పరిణామం రాదు. ఒక మొక్కనైనా పెంచి పెద్ద చేయాలంటే, ప్రేమతో చేస్తావు, అప్పుడే అది మంచిగా పెరుగుతుంది. అలాగే నీరు పోయకుండా, అరచి కేకలు వేస్తే ఏమవదు. ఒక మొక్కను పెంచాలంటే! మీరు అంటారు ఓహోహో, చాల బాగా పెరిగిందీ మొక్క అని. అప్పుడు దానికది బాగనిపిస్తుంది. అది కూడా మంచి పువ్వులను ఇస్తుంది పెద్దపెద్దవి. మరి ఈ మనుషుల మీద ఎంత పెద్ద ప్రభావం పడుతుండవచ్చు?

## చెప్పే విధానాలు

**ప్రశ్నకర్త:** కానీ, మరి నేనేం చెయ్యాలి?

**దాదాశ్రీ:** మనం చెప్పేదానికి ప్రయోజనం లేనప్పుడు మాట్లాడకుండా ఉండాలి. నేను మూర్ఖుడను. నాకు మాట్లాడటం రాదు, అందుకని ఆగిపోవాలి. మనం చెప్పేదానికి ప్రయోజనం ఉండదు, పైగా మన మనస్సు చెడిపోతుంది, మన అవతారం (జన్మ) చెడిపోతుంది. అలా ఎందుకు చేయాలి ఎవరైనా మరి?

అందువలన, ఒక మనిషిని బాగు చేయటం అనేది ఈ కాలంలో జరిగేది కాదు. అతనే చెడిపోయి ఉన్నపుడు ఎదుటివారిని ఏం బాగు చేస్తాడు? తనే వీక్‌నెస్ మూర్తీభవించి వున్నవాడైనపుడు ఎదుటివారిని ఏం బాగు చేస్తాడు? అందుకు బలవంతుడై వుండాలి. అందువలన ప్రేమ అవసరం.

## ప్రేమ పవర్

ఎదుటివారిలో అహంకారం పైకి లేవదు. అధికారంతో మాట్లాడే మాట మనది కాదు. అందువలన అధికారం ఉండవద్దు. కొడుకుతో మీరు మాట్లాడినప్పుడు అధికార స్వరంతో మాట్లాడవద్దు.

**ప్రశ్నకర్త:** ఔను. మీరు ఒకసారి చెప్పారు– ఎదుటివాడు ముఖం మీద తలుపు వేసే ముందుగా మనమే ఆగిపోవాలి అని.

**దాదాశ్రీ:** ఔను. అది నిజం. వాళ్ళు తలుపులు వేయక ముందే మనం ఆగిపోవాలి. అతను తలుపులు వేయవలసి రావటం మన మూర్ఖత్వం అనిపించుకుంటుంది కదా? అలా జరగకూడదు. ఇక అధికారంతో మాట్లాడటమనేది జరగలేదు. అందువలన అధికారంతో మాట్లాడగూడదు. చిన్నవాడయినపుడు అధికారం చూపించవలసివుంటుంది. మాట్లాడకుండా కూర్చో. అప్పటికీ నేనయితే ప్రేమే చూపిస్తాను. నేను ప్రేమతోనే చాలించాలని చూస్తాను.

**ప్రశ్నకర్త:** ప్రేమలో ఉన్నంత పవర్ అధికారంలో లేదు కదా?

**దాదాశ్రీ:** లేదు కానీ, మీలో ప్రేమ ఉత్పన్నమే అవదు కదా? ఆ రద్దీ అంతా బయటకు పోనంతవరకు! చెత్త అంతా తీసేస్తావా లేదా? లేకపోతే మంచి హార్ట్ ఉన్నవారెలా అవుతారు? హార్ట్‌లీగా ఉన్నవారితో తలపడకండి. వాళ్ళతో నీవు మంచిగా ప్రవర్తించాలి. బుద్ధి ఉన్నవాడితో తలపడండి, ఒకవేళ ఆ పని చెయ్యాలంటే.

మొక్కని నాటి, దాన్ని తిడుతూవుండద్దు, చూడు నువ్వు వంకరగా పెరగవద్దు, పెద్ద పెద్ద పూలు పూయాలి అంటూ. వాటికి ఎరువు వేయాలి, నీరు పోస్తుండాలి. గులాబీ మొక్క ఈ పనులన్నీ చేయగా లేనిది, ఈ పిల్లలైతే మనుషులు. తల్లిదండ్రులు అతన్ని కొట్టటం చేస్తుంటారు.

ఎల్లప్పుడూ ప్రపంచం ప్రేమతోనే బాగుపడుతుంది. అది తప్ప వేరే మార్గమేదీ లేదు. బలవంతంగా బాగు చేయగలిగితే ఈ గవర్నమెంటు, డెమాక్రసీ, ప్రభుత్వం, లోకతంత్రం వీటన్నిటినీ తీసేసి, ఎవరు తప్పు చేసినా జైలులో వేసి, ఉరి తీయి. ప్రేమతోనే బాగుపడుతుంది జగత్తు.

**ప్రశ్నకర్త:** చాలసార్లు ప్రేమగా చెప్పినా ఎదుటి వ్యక్తి అర్థం చేసుకోడు.

**దాదాశ్రీ:** ఏం చేద్దాం మరి? కొమ్ములతో కుమ్ముదామా?

**ప్రశ్నకర్త:** తెలియదు. ఏం చెయ్యాలి మరి?

**దాదాశ్రీ:** లేదులే కొమ్ములతో పొడుద్దాం. మనం కొమ్ములతో పొడుద్దాం, అతనూ కొమ్ములతో తలపడతాడు, ఇక యుద్ధం ప్రారంభమౌతుంది. జీవితం క్లేశమయం అయిపోతుందిక.

**ప్రశ్నకర్త:** అలాంటి సందర్భంలో మరి మనం సమతా భావాన్ని ఎలా పెట్టుకోవాలి? అలా మనకి జరిగినపుడు అక్కడ ఎలా ప్రవర్తించాలి? అలాంటప్పుడు ఏం చెయ్యాలి అన్నది అర్థం కావటం లేదు.

**దాదాశ్రీ:** ఏం జరిగితే?

**ప్రశ్నకర్త:** మనం ప్రేమగా ఉన్నా ఎదుటి వ్యక్తి అర్థం చేసుకోకుండా, నా ప్రేమని అర్థం చేసుకోకపోతే ఏం చెయ్యాలి మరి?

**దాదాశ్రీ:** ఏం చెయ్యాలా? శాంతంగా ఉండాలి. శాంతంగా ఉండాలి కాని, వేరే ఏం చెయ్యగలం అతన్ని? కొడతమా ఏమిటి?

**ప్రశ్నకర్త:** కానీ మేము ఆ తరగతికి ఇంకా రాలేదు శాంతంగా ఉండేందుకు.

**దాదాశ్రీ:** ఆ సమయంలో దూకేద్దామా మరి! వేరే ఏం చేస్తాం? పోలీసాయన కొడుతూవుంటే అప్పుడు శాంతంగా ఉండవా?

**ప్రశ్నకర్త:** పోలీసులకి అథారిటీ ఉంది, అతనికి అధికారం ఉంది.

**దాదాశ్రీ:** అయితే మనం అతనికి అథారిటీ ఇచ్చేయాలి. పోలీసుల ముందు తిన్నగా ఉంటాం కదా ఇక్కడ తిన్నగా ఉండలేమా?

## పిల్లవాడు, ప్రేమ కోసం అల్లాడుతున్నాడు

ఈ కాలం పిల్లలు బయటకు పోవటానికి ఇష్టపడకుండా చేయండి. అంటే ఇంట్లో వాళ్ళు ప్రేమ, ప్రేమ, ప్రేమ మాత్రమే చవిచూస్తుండాలి. అప్పుడు మన సంస్కారం నడుస్తుంది.

మనం వాళ్ళని బాగుచేయాలంటే కూరగాయలలా శుభ్రం చేయటం (కడగటం, కట్ చేయటం) వంటివి పిల్లల మీద చేయవద్దు. వీళ్ళకి కూరగాయలను బాగుచేయటం తెలుసు. కూరగాయలను బాగుచేయటం తెలియదా?

## ప్రేమని ఇలా కురిపించండి

అతన్ని చెంప మీద కొడితే అతను ఏడుస్తాడు. అందుకు కారణం ఏమిటి? అతనికి దెబ్బ తగిలింది కనుక! కాదు అతనికి తగిలినందుకు బాధ లేదు. అవమానం జరిగింది అతనికి. అందుకే దుఃఖం.

## ప్రేమతోనే వశంలోకి వస్తారు

ఈ ప్రపంచంలో బాగుచేయటానికి ఉన్న మార్గమే ప్రేమ. ప్రపంచంలో ప్రేమ అని దేన్ని అంటారో అది ప్రేమ కాదు. అది ఆసక్తి. ఈ బేబీ మీద ప్రేమ చూపించు. కానీ ఆమె కప్పుని పగలగొడితే ఆ ప్రేమ ఉంటుందా? అప్పుడు కోపగించుకుంటావు. అందువలన అది ఆసక్తి.

## ప్రేమతోనే జగత్తు బాగుపడుతుంది

ప్రేమతోనే బాగుపడతారు. ఇదంతా బాగుచేయాలంటే, ప్రేమతో బాగుపడుతుంది. వీళ్ళందరినీ నేను బాగుచేస్తాను కదా అది ప్రేమతోనే బాగుచేస్తాను. అది నేను ప్రేమతోనే చెప్తాను కదా! ప్రేమగా చెప్తాను కనుక వ్యవహారం చెడిపోకుండా ఉంటుంది. సహజ ద్వేషంతో చెప్తే వ్యవహారం చెడిపోతుంది. పాలల్లో పెరుగు పడకపోతే, కాస్త గాలి తగిలినట్లయితే ఆ పాలు తోడుకుని పెరుగౌతుంది.

అందుకే, ప్రేమతో ఏమైనా చెప్పవచ్చు. ప్రేమగల మనిషి ఏమైనా చెప్పగలుగుతాడు. అంటే నేను చెప్పేదేమిటి? ప్రేమస్వరూపుడు అయిపోతే ఈ జగత్తంతా మీదే. అయిష్టత ఉన్నచోటి నుంచి నెమ్మది నెమ్మదిగా ప్రేమ స్వరూపంలోకి వచ్చేయి. అయిష్టత వలన ఈ జగత్తు ఎంతో ఎక్కువ రఫ్‌గా కనిపిస్తుంది. చూడండి ఇక్కడి ప్రేమ స్వరూపాన్ని. ఎవరికీ కాస్త కూడా చెడ్డగా అనిపించదు. పైగా అందరూ ఎంత ఆనందిస్తుంటారు!

## విలువను కోరుకున్నచోట ప్రేమ ఎలా ఉంటుంది?

ఇకపోతే ఈ కాలంలో ప్రేమ అనేది చూడటానికి దొరకదు. నిజమైన ప్రేమ అని అనేది చూడటానికే ఎక్కడా దొరకదు. అరె, ఒక వ్యక్తి నాతో, 'నా ప్రేమ ఇంత అధికంగా ఉంటుంది, అయినా తిరస్కరిస్తారు' అంటాడు. అందుకు నేను, 'ఇది ప్రేమే కాదు. ప్రేమని ఎవరూ తిరస్కరించరు' అన్నాను.

**ప్రశ్నకర్త:** మీరు అనే ప్రేమలో, ప్రేమని ఆశించటం ఉంటుందా?

**దాదాశ్రీ:** ఆశించటమా? ప్రేమలో ఆశించేదేమీ ఉండదు. మద్యం తాగేవాడుంటే అతని మీదా ప్రేమ ఉంటుంది, మద్యం తాగనివాడు ఉంటే అతని మీదా ప్రేమ ఉంటుంది. ప్రేమలో ఆశించేదేమీ ఉండదు. ప్రేమ సాపేక్షమైంది కాదు.

**ప్రశ్నకర్త:** కానీ, ప్రతి మనిషికీ ఇతరులు తన గురించి రెండు మాటలు మంచిగా చెప్పాలని, విలువనివ్వాలని ఎప్పుడూ ఉంటుంది. తిట్లు తినటం ఎవరికీ ఇష్టం ఉండదు.

**దాదాశ్రీ:** తనకి విలువనివ్వాలని ఆశిస్తే అది ప్రేమే కాదు. అదంతా ఆసక్తి. అదంతా మోహం.

మనుషులు ప్రేమని ఆశిస్తే వాళ్ళు మూర్ఖులే అంతా. ఫూలిష్. మీకు పుణ్యం మిగిలివుంటే ఎవరైనా ప్రేమగా పిలుస్తారు. ఆ పుణ్యం వలనే ప్రేమ లభిస్తుంది, మీ పాపం పండితే మీ సోదరుడు కూడా, 'చేతగానివాడివి నువ్వు. ఇలాంటివాడివి, అలాంటివాడివి' అంటాడు– ఎంత ఉపకారం చేసినా సరే. ఇది పుణ్య పాపాల ప్రదర్శన. మనం ఏమనుకుంటాం అంటే ఇది వాళ్ళే ఇలా చేస్తారని.

అంటే ఇది పుణ్యమని చెప్తున్నది. కనుక 'జ్ఞాని పురుష్' దగ్గరకు పోతే ప్రేమ అనేది ఏమిటో కనపడుతుంది. కానీ, జగత్తులో ప్రేమ అనేది ఉండనే వుండదు.

## లోపలి పట్టుని జాగ్రత్త చేసుకోండి

ఈ మనుషులు, బయట ఏమైనా గొడవలు జరిగితే స్నేహాన్ని వదిలేస్తారు. ముందు స్నేహం అవుతుంది, చాల ప్రేమగా మెలుగుతారు. అప్పుడు లోపల, బయట కూడా ప్రేమే ఉంటుంది! మరి ఇక గొడవేమైనా జరిగితే, బయటా గొడవలే, లోపలా గొడవలే. లోపల గొడవ పెట్టుకోవద్దు. అతనికి అర్థం కాదు కానీ లోపలి ప్రేమని అలాగే ఉంచుకోవాలి. లోపల ప్రేమ డిపాజిట్‌గా ఉంటే, మానవత్వం నశించదు. ప్రేమ ఉన్న ప్రేమ డిపాజిట్ వెళ్ళిపోతే మానవత్వం కూడా పోతుంది.

## ప్రేమలో సంకుచితత్వం ఉండదు

నాలో ప్రేమ ఉంటుందా ఉండదా? మీ ఒక్కరేనా ప్రేమ కలిగినవారు? వీళ్ళంతా తమ ప్రేమను సంకచితం చేసారు, 'ఈమె వైఫ్, వీళ్ళు పిల్లలు' అని. కానీ, నా ప్రేమ విస్తారమైనది.

**ప్రశ్నకర్త:** ప్రేమ, ఒకే పాత్రకి పరిమితమై ఉండేంత సంకుచితం అవగలుగుతుందా?

**దాదాశ్రీ:** సంకుచితం అవలేనిదాని పేరే ప్రేమ. ఇంతే ఏరియా వరకు అని సంకుచితమైంది అనుకోండి, అది ఆసక్తి అనిపించుకుంటుంది. అది సంకుచితం ఎందుకు? నలుగురు సోదరులు, వాళ్ళు నలుగురికీ ముగ్గురు ముగ్గురు సంతానం కలిసి వుంటున్నారనుకోండి, అందరూ ఇంట్లో మనది మనది అంటారు. కప్పు పగిలితే 'మన కప్పు పగిలిపోయింది' అని అంతా అలాగే అంటారు. కానీ ఆ నలుగురు విడిపోతే, ఆ రెండవ రోజే, అంటే ఈ రోజు బుధవారం విడిపోతే ఆ తర్వాత గురువారం నాడు వేరుగానే మాట్లాడుతారు– 'ఇది మీది ఇది నాది' అంటూ. అలా సంకుచితత్వం వచ్చేస్తుంది. అందువలన ఇల్లంతతా విస్తరించివున్న ప్రేమ, వీళ్ళు విడిపోవటంతో సంకుచితమైంది. తర్వాత ఆ వాడంతా కలిసి, యువ మండలిలా ఏమైనా చెయ్యాలంటే తిరిగి వాళ్ళ ప్రేమ ఒకటౌతుంది. కానీ ప్రేమ అనేది సంకుచితంగా ఉండదు, విశాలతత్వంతో ఉంటుంది.

## రాగము, ప్రేమ

**ప్రశ్నకర్త:** అయితే, ఈ రాగము, ప్రేమ అనే రెండు పదాలను వివరించండి!

**దాదాశ్రీ:** రాగమనేది *పౌద్గలికం* (భౌతికం) అయిన వస్తువయితే, ప్రేమ అనేది సత్యమైన వస్తువు. ఇక ప్రేమ అనేది ఎలా ఉండాలి? పెరగకూడదు, తగ్గకూడదు. అప్పుడు అది ప్రేమ అవుతుంది. పెరిగేది తగ్గేది, రాగమౌతుంది. అందవలన రాగం, ప్రేమలలో తేడా ఏమిటంటే, అది ఒక్కసారిగా పెరిగిపోతే దాన్ని రాగం అంటారు. అందుకే ఇరుక్కుంటారు రెండవసారి. ప్రేమ పెరిగినట్లయితే అది రాగం లోకి పరిణమిస్తుంది. ప్రేమ తగ్గిపోతే అది ద్వేషంలోకి పరిణామం చెందుతుంది. అందువలన దాన్ని ప్రేమ అని అననే అనరు. అది ఆకర్షణ, వికర్షణ. అందుకే మనవాళ్ళు ప్రేమ అని అనేదాన్ని భగవాన్ ఆకర్షణ అంటారు.

## రాగము కాజెస్, అనురాగం ఎఫెక్ట్

**ప్రశ్నకర్త:** కానీ దాదా, రాగం ఉంటుంది, అందులోంచి అనురాగం పుడుతుంది, మళ్ళీ అందులోంచి ఆసక్తి పుడుతుంది.

**దాదాశ్రీ:** అదెలా అంటే, రాగం కాజెస్, అనురాగం, ఆసక్తి, దాని ఎఫెక్ట్ అవుతుంది. ఆ ఎఫెక్ట్‌ని ఆపగూడదు, కాజెస్‌ని ఆపాలి. ఎందుకంటే ఆ ఆసక్తి ఎలాంటిది? ఒక సోదరి అంటుంది, 'మీరు నాకు జ్ఞానం ఇచ్చారు, నా కొడుకుకి కూడా జ్ఞానం ఇచ్చారు. అయినా నాకు వాడి మీద ఎంత అధికమైన రాగమంటే, మీరు ఈ జ్ఞానం ఇచ్చినా ఆ రాగం పోవటం లేదు.' అప్పుడు ఆమెతో నేను, 'అది రాగం కాదు సోదరి, అది ఆసక్తి' అన్నాను. అందుకు ఆమె అంటుంది, 'అటువంటి ఆసక్తి ఉండగూడదు కదా?' అని. ఆసక్తి 'మీకు', 'శుద్ధాత్మ' కి కాదు.

## దృష్టి మార్పు వలన ఆసక్తి

**ప్రశ్నకర్త:** మనిషికి జగత్తు పట్ల ఆసక్తి ఎందుకు ఉంటుంది?

**దాదాశ్రీ:** జగత్తంతా ఆసక్తిలోనే ఉంది. సెల్ఫ్‌లో ఉండగలిగే శక్తి ఉత్పన్నం కానంత వరకు, అందరూ ఆసక్తిలోనే పడివుంటారు. సాధు-సన్యాసి-ఆచార్య, అందరూ ఆసక్తిలోనే పడివున్నారు. ఈ ప్రపంచంలో భార్యా పిల్లల పట్ల ఆసక్తి వదిలిపోతే, పుస్తకం మీద ఆసక్తి కలుగుతుంది. లేకపోతే, 'మేము', 'మేము' అనే ఆసక్తి! అవన్నీ ఆసక్తులే ఎక్కడకు పోయినా.

## ఆసక్తి అంటే వికృత ప్రేమ

పెరిగి తగ్గే ప్రేమ ఆసక్తి అనబడుతుంది. నా ప్రేమ పెరగటం, తరగటం జరగదు. మీది తగ్గుతుంది, పెరుగుతుంది కనుకనే అది ఆసక్తి అనబడతుంది. ఒకవేళ ఋణానుబంధంతో ప్రేమ తక్కువ ఎక్కువలౌతే, 'నేను' వాళ్ళను 'తెలుసుకుంటాను'. ప్రేమ తక్కువ-ఎక్కువ అవగూడదు. లేకపోతే ప్రేమ ఒక్కసారిగా పెరిగిపోయినా అది ఆసక్తి అనబడుతుంది, తగ్గిపోయినా ఆసక్తి అనబడుతుంది. ఆసక్తిలో రాగద్వేషాలు ఎప్పుడూ ఉంటాయి. ఆసక్తినే ప్రేమ అనుకుంటున్నారు. అది లౌకికమైన భాష కదా! తిరిగి రెండవదాన్ని కూడా అలాగే అంటారు. దాన్నే ప్రేమ అంటారు. లౌకికంలో భాష పూర్తిగా అలాగే అయిపోయింది.

**ప్రశ్నకర్త:** ప్రేమ, ఆసక్తిలలో భేదాన్ని కాస్త వివరించరూ!

**దాదాశ్రీ:** వికృత ప్రేమే ఆసక్తి. ఈ జగత్తు అంటే వికృతి. అందులో దేన్నయితే ప్రేమ అని అంటారో, అది వికృత ప్రేమ అనిపించుకుంటుంది. దాన్ని ఆసక్తి అనే అనాలి.

అంటే, జగత్తు అంతా ఆసక్తిలోనే పడివుంది. అరె, లోపల కూర్చున్నవారు అనాసక్తులు, అకాములు (కోరికలు లేనివారు). వీళ్ళేమో అంతా కోరికలు కలిగినవారు (కాముకులు). ఆసక్తి ఉన్నచోట కోరిక ఉంటుంది. 'నేను నిష్కాముడను అయ్యాను'

అంటూవుంటారు. కానీ ఆసక్తిలోనే ఉంటారు. వాళ్ళు నిష్కాములు అనబడరు. ఆసక్తితో కోరిక ఉంటుంది. చాలమంది, 'నేను నిష్కామ భక్తిలో ఉంటాను' అంటారు. నేను వాళ్ళతో, 'చెయ్యండి. మీరు మీ భార్య ఇద్దరూ చేయండి. కానీ ఆసక్తి పోలేదు అంటే అప్పటి వరకు నీవు నిష్కామ భక్తి కలిగివుంటావు?' అన్నాను.

ఆసక్తి ఎంత అంటుకుంటుందంటే, కప్పు ప్లేట్ మంచివి ఉంటే, వాటికి కూడా అంటుకుంటుంది. అరె, ఇక్కడ ఎవరు జీవిస్తున్నారు? నేను ఒక వ్యాపారి దగ్గరకు పోయాను. అతను రోజులో ఐదుసార్లు కట్టెలను చూసి వస్తాడు. అప్పుడే అతనికి సంతోషం కలుగుతుంది. ఆహా, ఈ అందమైన మెరుస్తూ గుండ్రంగా ఉంది! ఇక తన చేతితో దాన్ని నిమురుతాడు. అప్పుడే అతనికి సంతోషమనిపిస్తుంది. అంటే ఆ కట్టెల మీద ఎంత ఆసక్తి! భార్య మీదనే ఆసక్తి ఉంటుందా అంటే అలా కాదు. వికృత ప్రేమ ఎక్కడ అంటుకుంటే అక్కడ ఆసక్తి.

## ఆసక్తి నుండి ముక్తిని పొందే మార్గం...

**ప్రశ్నకర్త:** ఆసక్తి సూక్ష్మస్వరూపాన్ని మీరు వివరించారు. ఇప్పుడు ఆ ఆసక్తి నుంచి విముక్తి ఎలా పొందాలి?

**దాదాశ్రీ:** 'నేను అనాసక్తుడను' అనే అవగాహన 'అతని' కి వస్తే ముక్తి లభిస్తుంది. ఆసక్తిని తీసివేయవద్దు, 'అనాసక్తుడను' అనే అవగాహన పెంచుకోవాలి. ఇక పోతే, ఆసక్తి పోయేది కాదు. ఇప్పుడు మీరు జిలేబీ తిన్న తర్వాత టీ తాగితే ఏమౌతుంది?

**ప్రశ్నకర్త:** టీ చప్పగా ఉంటుంది.

**దాదాశ్రీ:** ఔను. అలాగే తన 'స్వస్వరూపం' ప్రాప్తి కలిగిన తర్వాత, ఈ ప్రపంచమంతా చప్పగా అనిపిస్తుంది, ఆసక్తి ఎగిరిపోతుంది. స్వస్వరూపాన్ని పొందిన తర్వాత దాన్ని జాగ్రత్తగా పెట్టుకుంటే, నేనేమంటాను, దాని అనుసారం ఆజ్ఞాపూర్వకంగా ఉంటే, అతనికి ఈ ప్రపంచం చప్పగా అనిపిస్తుంది.

ఆసక్తిని తీసేద్దామంటే పోదు. ఎందుకంటే అయస్కాంతం, పిన్ను ఈ రెండిటి మధ్య ఉన్న ఆసక్తి పోయేది కాదు. అలాగే మనుషుల ఆసక్తి కూడా పోదు. తగ్గుతుంది, పరిణామం తగ్గిపోతుంది కానీ పూర్తిగా పోదు. ఆసక్తి ఎప్పుడు పోతుంది? 'స్వయం' అనాసక్తుడైనపుడు. 'స్వయం' ఆసక్తి కలిగేవున్నాడు. నామ్‌ధారీ (పేరు కలిగివున్నవాడు) అంటే ఆసక్తి. పేరు మీద ఆసక్తి, అన్నిటి మీదా ఆసక్తి. భర్త ఆశించే ఆసక్తి కలిగినవాడు, తండ్రి ఆశించే ఆసక్తి కలిగినవాడు!!

**ప్రశ్నకర్త:** అంటే, సంయోగాల ప్రభావం లేకపోతే నిజమైన అనాసక్తుడే అవుతాడా?

**దాదాశ్రీ:** లేదు. అహంకారం పోయిన తర్వాత అనాసక్తుడౌతాడు. అంటే అహంకారం, మమకారం రెండూ పోయినట్లయితే అనాసక్తుడౌతాడు! అలా ఎవరూ అవరు.

**ప్రశ్నకర్త:** అంటే, ఇవన్నీ చేయాలి కాని, అందులో ఆసక్తి ఉండగూడదు. కర్మ నిర్లక్ష్యం అంటుకోగూడదు....

**దాదాశ్రీ:** కానీ మనుషులకు ఆసక్తి ఉంటుంది, స్వాభావికంగానే. ఎందుకంటే వాళ్ళ మూల గుణమైన తప్పుచేయటం పోలేదు. రూట్‌కాజ్ పోవాలి. ఏమిట రూట్ కాజ్? అదేమిటంటే, 'నేను చందూభాయ్‌ని' అనే బిలీఫ్ అతనిలో తిష్ఠవేసుకుంది. అందువలన చందూభాయ్ కోసం ఎవరైనా, 'చందూభాయ్‌ని ఇలా చేయబోతున్నారు, ఇలా నష్టం జరుగుతుంది' అంటూ అలా ఇలా చందూభాయ్ మీద ఆరోపణలు చేస్తుంటే అతనికి కోపం వచ్చేస్తుంది. 'అతనికి' ఉన్న బలహీనత బయటకు వస్తుంది.

ఇది రూట్‌కాజ్. పెద్ద తప్పు ఇదే. వేరే తప్పులంటూ ఏమీ లేనేలేవు. తప్పు మౌలికంగా ఏమిటంటే, 'మీరు' ఎవరన్నది మీకు తెలియదు. లేనిది ఆరోపించు కుంటున్నావు. మీకు ఒక పేరు పెట్టారు అంటే, అది మిమ్మల్ని గుర్తించటానికి ఉన్న ఒక సాధనం, 'అయ్యా, ఈయన చందూభాయ్, ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసర్'. అదంతా

గుర్తు కోసం పెట్టుకున్న సాధనాలు. ఇతను ఆమె భర్త అన్నది కూడా ఆ మనిషిని గుర్తించే సాధనమే. కానీ 'అసలు మీరెవరు?' అది తెలియదు కనుకనే ఈ తిప్పలన్నీ కదా?

**ప్రశ్నకర్త:** అంతిమంగా కష్టమైన పని అక్కడే ఉంది కదా?

**దాదాశ్రీ:** అంటే ఇది రూట్‌కాజ్. ఆ రూట్‌కాజ్‌ని పగలగొడితే పని జరిగిపోతుంది.

మంచి–చెడు అనేది బుద్ధి మీద ఆధారపడివుంది. బుద్ధి చేసే పని ఏమిటి? ప్రతిచోటా ప్రాఫిట్ అండ్ లాస్ అనేది చూస్తుంటుంది. బుద్ధి ఎక్కువ పనేమీ చేయలేదు, ప్రాఫిట్ అండ్ లాస్‌ని తప్పించి. దాన్నుంచి దూరంగా ఉండు. అనాసక్త యోగంలో ఉండు. ఆత్మ స్వభావమేమిటి? అనాసక్త స్వరూపం. తనదైన స్వభావం అలా ఉంది. నీవు కూడా స్వాభావికంగా అనాసక్తుడవు కా. ఆత్మ స్వభావం ఎలా ఉందో, అలాంటి స్వభావంలోనే మనమూ ఉందాం. అప్పుడు ఏకత్వం వస్తుంది, ఇక అది మనకి భిన్నంగా ఉండదు. స్వభావాన్నే మార్చుకోవాలి.

మనం ఆసక్తిని పెట్టుకుని, భగవాన్‌లా అయిపోవాలంటే అది ఎలా సాధ్యం? ఆ అనాసక్తి, ఆసక్తికి మధ్య పొంతన ఎలా వస్తుంది? మీలో క్రోధం ఉండగా, భగవాన్‌తో ఏకమవటం ఎలా కుదురుతుంది?

భగవాన్‌లోని ధాతువు ఏదైతే ఉందో అదే ధాతు రూపంలోకి వెళ్ళు. సనాతనమే మోక్షం. సనాతనం అంటే నిరంతరం. నిరంతరం ఉండటమే మోక్షం.

## ఏం చేద్దామనుకుని వెళ్తే ఏం జరిగింది?

**ప్రశ్నకర్త:** దాదా, మీరు అనాసక్తులు ఎలా అయ్యారు?

**దాదాశ్రీ:** అంతా దానంతటదే, బట్ నేచురల్ ప్రకటమైంది. అది ఎలా జరిగింది అన్నది నాకు తెలియనే తెలియదు.

**ప్రశ్నకర్త:** కానీ, ఇప్పుడైతే మీకు తెలుసు కదా? ఆ సోపానం ఏమిటో మాకు చెప్పండి.

**దాదాశ్రీ:** నేనేదో చెయ్యటానికి పోలేదు, ఏదో జరగలేదు. నేను ఏం చెయ్యటానికి పోయాను, ఏం జరిగింది? నేను కాస్తంత పరమాన్నం చెయ్యటానికి పోయాను, పాలలో బియ్యం వేసి కానీ, అది అమృతమైంది! పూర్వం ఉన్న సామానంతా ఒకచోటికి చేరింది. నాలోపల కచ్చితంగా ఏదో ఉందన్నదైతే తెలుస్తోంది. అది ఖేమరాజీ (నా సామాన్లను ఇతరులకు తుచ్ఛమైనవి అనుకోవటం) అయితే ఉండేది.

**ప్రశ్నకర్త:** అనాసక్తి మీకు ఏ విధంగా కలిగింది అన్నది, నాకు ఇలా కలిగింది అని మీరు వర్ణిస్తే, ఆ విధానమేమిటో నాకు అర్థమౌతుంది.

**దాదాశ్రీ:** అదేమిటంటే, ఈ 'జ్ఞానం' తీసుకుని నా ఆజ్ఞలో ఉంటే, అది అనాసక్తి అవుతుంది. బాగా తినటం, తాగటం, నల్ల కోటు వేసుకోవటం లేదా తెల్ల కోటు, ప్యాంటు వేసుకోవటం చేస్తారో లేక మరేమైనా ధరిస్తారో కాని, నా ఆజ్ఞలో ఉన్నట్లయితే అది అనాసక్తి అనిపించుకుంటుంది. ఈ ఆజ్ఞ, అనాసక్తికే ప్రొటెక్షన్.

## ఆసక్తి, పరమాణువుల సైన్స్

ఇది ఎలా ఉంది? ఇది అయస్కాంతం, అక్కడ పిన్ను పడివుంది. అయస్కాంతాన్ని అటు ఇటు జరిపితే, పిన్ను కూడా పైకి కిందికి అవుతుంటుంది కదా? అవదా? ఔతుంది. అయస్కాంతానికి దగ్గరికి తీసుకెళ్ళి పెడితే ఆ పిన్ను దానికి అతుక్కుంటుంది. ఆ పిన్నులో ఆసక్తి ఎక్కడి నుంచి వచ్చింది? అలాగే ఈ శరీరంలోను అయస్కాంతంలాంటి గుణం ఉంది. ఎందుకంటే, లోపల ఉన్నది ఎలక్ట్రికల్ బాడీ కనుక, దాని ఆధారంగా ఎలక్ట్రిసిటీ అంతా తయారౌతోంది. దానివలన అయస్కాంత గుణం ఉత్పన్నమౌతుంది. అప్పుడు మన పరమాణువులు ఎక్కడ కలిస్తే అక్కడ ఆకర్షణ ఉంటుంది కానీ, వేరే ఇతర వస్తువులతో కాదు. ఆ ఆకర్షణనే మనవాళ్ళు రాగద్వేషాలు అంటారు. 'నా శరీరం లాగుతోంది' అంటారు కానీ, మీ ఇచ్ఛే లేకపోతే శరీరం ఎందుకు లాగుతుంది అలా? అందువలన, అక్కడ నీవెవరు?

ఈ శరీరంతో మీరు 'ఎక్కడికీ పోవద్దు' అని చెప్పండి. అయితే లేచి వెళ్తుంది. ఎందుకంటే పరమాణువులతో తయారైవుంది కదా, పరమాణువులు లాగటమే అది. అనుకూలమైన పరమాణువులు ఎదురౌతే, శరీరం అక్కడకి లాగబడుతుంది. లేకపోతే మన ఇచ్ఛ లేకపోయినా శరీరం ఎలా ఈడ్చుకుపోయింది? దాన్ని లోకులు, 'నాకు దీని మీద రాగం ఎక్కువ' అంటారు. నేను వాళ్ళని, 'అరె, నీ ఇచ్ఛ లాగేందుకు ఉందా?' అని అడిగితే, 'లేదు నా ఇచ్ఛేమీ లేదు ఇందులో కానీ, లాగబడ్డాను' అంటారు. అంటే ఇది రాగం కాదు. ఇది ఆకర్షణ గుణం. కానీ, జ్ఞానం లేనంత వరకు దీన్ని ఆకర్షణ అని అనుకోరు. ఎందుకంటే మనసులో, 'ఈ పని నేనే చేసాను' అని నమ్ముతున్నాడు కనుక. ఇక ఈ జ్ఞానం కలిగితే, నేనేమీ చెయ్యలేదు, ఆకర్షణ వలనే లాగబడ్డాను అన్నది స్వయంగా అర్థం చేసుకుంటాడు. అందువలన ఈ శరీరం ఆకర్షించబడ్డప్పుడు క్రియాశీలకం అవుతుంది. ఇదంతా పరమాణువులు ఆకర్షణే.

మనోవాక్కాయకర్మలు ఆసక్తి స్వభావం కలిగి ఉన్నవి. ఆత్మది ఆసక్తి స్వభావం కాదు. ఈ దేహం ఆసక్తి కలిగినది. అది అయస్కాంతం, పిన్ను వంటిది. ఎందుకంటే, అది ఎంతటి అయస్కాంతమైనా రాగిని ఆకర్షించలేదు. దేన్ని ఆకర్షిస్తుంది? కేవలం ఇనుమునే. రాగి అయితే ఆకర్షించి లాగలేదు. అంటే స్వజనులనే ఆకర్షిస్తుంది. అలాగే మన శరీరంలో ఉండే ఈ పరమాణువులు అయస్కాంతం వంటివి. అది స్వజాతీయులనే ఆకర్షిస్తుంది. సమాన స్వభావం కలిగిన పరమాణువులనే ఆకర్షించి లాగుతుంది. పిచ్చి ఉన్న భార్యతో కలుస్తుంది, అవగాహన కలిగిన సోదరి పిలిచినా, ఆమెతో కలవదు. ఎందుకంటే అక్కడ పరమాణువులు కలవవు కనుక.

కాబట్టి, ఈ అబ్బాయి మీద ఉన్నది కేవలం ఆసక్తే. పరమాణువులు పరస్పరం కలుస్తాయి. మన పరమాణువులు మూడు, అతని పరమాణువులు మూడు అలా పరమాణువులు కలిస్తే, ఆసక్తి కలుగుతుంది. నావి మూడు, మీవి నాలుగైతే అక్కడ ఇచ్చిపుచ్చుకునేది ఏమీ ఉండదు. అంటే ఇదంతా విజ్ఞానం.

ఈ ఆసక్తి దేహానికి ఉన్న గుణం, పరమాణువుల గుణం. అది ఎలా? అయస్కాంతం, పిన్నులకు మధ్య ఉన్న సంబంధం లాంటిది. దేహాల మధ్య సామరస్యం ఉన్నట్లుగానే పరమాణువులలో కూడా దేహం లాగుతుంది, అదే ఆసక్తి.

ఆసక్తి అబౌ నార్మల్, బిలో నార్మల్ కూడా అవవచ్చు. ప్రేమ నార్మలిటీలో ఉంటుంది. ఒకేలా ఉంటుంది. అందులో ఏవిధమైన మార్పులూ చోటుచేసుకోవు. ఆసక్తి అనేది మూలంలో ఉన్న ఆసక్తే కాని చేతనలో ఏ మాత్రం లేదు.

వ్యవహారంలో అభేదత ఉంటే, అందుకు కూడా కారణం ఉంటుంది. అది పరమాణు, ఆసక్తి గుణాలు. కానీ, అందులో ఏ క్షణంలో ఏం జరుగుతుందన్నది చెప్పలేము. పరమాణువులలో పొంతన ఉన్నంత వరకు ఆకర్షణ ఉంటుంది. అందుకు కారణం అభేదత. ఇక పరమాణువులలో పొంతన లేకపోతే, వికర్షణ ఏర్పడుతుంది, వ్యతిరేకత ఏర్పడుతుంది. అందువలన ఆకర్షణ ఉంటే అక్కడ వ్యతిరేకత తప్పకుండా ఉంటుంది. ఆసక్తి ఉన్నపుడు హితాహితాల ధ్యాస ఉండదు. ప్రేమలో హితాహితాల ధ్యాస ఉంటుంది.

ఇది పరమాణువుల సైన్స్. ఇందులో ఆత్మకి ఎటువంటి సంబంధమూ లేదు. కానీ మనుషులు, పరమాణువుల మధ్య ఆకర్షణను, 'నేను ఆకర్షించాను' అనుకుంటారు కానీ, ఆత్మ ఆకర్షించదు.

## భ్రాంతిని నమ్మటం ఎక్కడ! ఎక్కడ వాస్తవికత!

అయస్కాంతం, ఇనుము మధ్య ఉన్న ఆకర్షణ కారణంగా, నాకు ప్రేమ ఉండబట్టే ఆకర్షించి లాగుతున్నాను అనిపిస్తుంది. కానీ అది ప్రేమ వంటి వస్తువే కాదు.

**ప్రశ్నకర్త:** అంటే ఈ మనుషులకు అర్థం కాదా తమకి ప్రేమ ఉందో లేదో అని?

**దాదాశ్రీ:** ప్రేమ అందరికీ అర్థమౌతుంది. సంవత్సరంన్నర పిల్లవానికి కూడా అర్థమౌతుంది, దాని పేరు ప్రేమ అని. మిగతా అంతా ఆసక్తే. ఏ సందర్భాల కారణంగానైనా సరే, ప్రేమ పెరగటం కాని, తరగటం కాని జరగకపోతే దాని పేరు ప్రేమ అనబడుతుంది. ఇకపోతే, దీన్ని ప్రేమ అని ఎలా అంటారు. అది భ్రాంతికి చెందినది. భ్రాంతి భాషకి చెందిన పదం.

## ఆసక్తి లోనుంచే ఉద్భవిస్తుంది ద్వేషం

అందుకే జగత్తు అంతా చూసింది కాని ప్రేమని చూడలేదు, జగత్తు ప్రేమ అని అనేదైతే ఆసక్తి. ఆసక్తి లోనుంచే ఈ గందరగోళమంతా ఎదురౌతుంది.

లోకంలో అంతా, ప్రేమతోనే ఈ జగత్తు అంతా నడుస్తూవుంది అనుకుంటారు. కానీ ఈ జగత్తు ప్రేమతో నడవటం లేదు. ద్వేషంతో నడుస్తూవుంది. ప్రేమ ఫౌండేషన్ కూడా లేదు. ఇది ద్వేషం ఫౌండేషన్ మీద నిలబడివుంది. ఫౌండేషనే ద్వేషానిది. అందువలన ద్వేష భావాలను వదిలిపెట్టు. అందుకే కదా నేను ద్వేషాలను తీసెయ్యండి అని చెప్తాను! సమభావంతో బయటపడవలసిన కారణమే ఇది.

భగవాన్ అంటారు, ద్వేష *పరిషహ* (సహనం) ఉపకారి అని. ప్రేమ *పరిషహ* ఎన్నటికీ వదిలిపెట్టదు. ప్రపంచమంతా ప్రేమ *పరిషహ* లో ఇరుక్కునిపోయివుంది. అందుకే అందరికీ దూరంగా ఉండి, 'జై శ్రీకృష్ణ' అని తప్పుకుపోవాలి. ఎవరి పట్లా ప్రేమ పెట్టుకోవద్దు, ఎవరి ప్రేమలోను ఇరుక్కుపోవద్దు. ప్రేమని తిరస్కరించి కూడా మోక్షానికి పోకుండా ఉండచ్చు. అందువలన జాగ్రత్తగా ఉండండి. మోక్షానికి పోవాలంటే విరోధుల ఉపకారాన్ని సమ్మతించండి. ప్రేమించేవారే బంధంలో పడేస్తారు. విరోధి వలన ఉపకారం, హెల్పింగ్ అవుతుంది. మీ మీద ప్రేమ కురిపించినవారిని తిరస్కరించకుండా తప్పించుకుని పోండి. ఎందుకంటే ప్రేమ తిరస్కారం మీద ప్రపంచం నిలిచివుంది.

## 'స్వయం' అనాసక్త స్వభావులం

'మీరు' అనాసక్తులే. అనాసక్తిని నేను మీకేమీ ఇవ్వలేదు. అనాసక్తి మీ స్వభావమే. మీరు అలా అనుకుంటున్నారు, దాదా అనాసక్తిని ఇచ్చారు, అది ఆయన ఉపకారమని అనుకుంటున్నారు. లేదు లేదు మీరు నేను చేసిన ఉపకారమని అనుకోవలసిన పని లేదు. 'నేను ఉపకారం చేసాను' అని నేను అనుకుంటే నా ప్రేమంతా తరిగిపోతుంటుంది. 'నేను ఉపకారం చేసాను' అని నేను అనుకోలేను. అందుకే అందరూ తన అవగాహనలో తాను ఉండవలసివుంటుంది, సంపూర్ణమైన జాగృతిలో ఉండవలసివుంటుంది.

అంటే, అనాసక్తి మీ స్వభావం. మీకేమనిపిస్తుంది? నేను ఇచ్చానా లేక స్వయం మీ స్వభావమేనా?

**పశ్నకర్త:** మా స్వభావమే కదా!

**దాదాశ్రీ:** ఆ. అలా అను కాస్త. ఇదంతా 'దాదా ఇచ్చారు, దాదా ఇచ్చారు' అంటే ఎప్పుడు బయటపడతారు?

**ప్రశ్నకర్త:** కానీ, ఆ అవగాహనైతే మీరే ఇచ్చారు కదా?

**దాదాశ్రీ:** అవగాహన అయ్యేటట్లు చేసాను అంతే! 'అంతా నేనే ఇచ్చాను' అని అంటే, అది మీదే మీకే ఇచ్చాను.

**ప్రశ్నకర్త:** ఔను. మాదే మాకు ఇచ్చారు. కానీ అది మాదే అని మాకు తెలిసింది ఎక్కడ?

**దాదాశ్రీ:** తెలియదులే కాని, చివరకు తెలుసుకున్నారు కదా! నేను తెలుసుకున్నాను అనే దర్పమే వేరుగా ఉంటుంది కదా! ఆ దర్పం ఎలా కలుగుతుందా? లేదా? ఎవరైనా తిట్లుతిట్టినా అతని దర్పం పోనిది. దర్పం ఎలా కలుగుతుందా? ఆ దర్పం ఉన్నతనికి? 'ఇలా, ఇలా' చేస్తే చల్లబడతారు. 'ఇలా ఇలా' చెయ్యకపోతే రిసెప్షన్ లో అయితే చల్లబడిపోతారు. 'అందరికీ చేసారు, నన్ను వదిలిపెట్టారు'. చూడండి, ఈ దర్పం, ఆ దర్పంలో ఎంత తేడా ఉందో!

**ప్రశ్నకర్త:** అందువలన, ఎందులో అయితే ముందుగానే ఆసక్తి ఉందో, అక్కడే అనాసక్తిలోకి పోతారు.

**దాదాశ్రీ:** అవును. అదే కదా మార్గం! అది దానికి స్టెప్పింగ్ అంతా. ఇక చివరకు అనాసక్త యోగానికి రావాలి.

## అభేద ప్రేమ ఉన్నచోట బుద్ధి అంతమౌతుంది

భగవాన్ ఎలా ఉంటారు? అనాసక్తంగా! దేని మీదా ఆసక్తి ఉండదు.

**ప్రశ్నకర్త:** మరి జ్ఞాని కూడా అనాసక్తులే కదా!

**దాదాశ్రీ:** అవును. అందుకే నాది నిరంతర ప్రేమ కదా, అది అన్ని చోట్లా ఒకేలా, సమానంగా ఉంటుంది. తిట్టినా సరే అతని మీద సమానంగానే, పూలు కురిపించినా, అతని మీదా సమానంగానే. నా ప్రేమలో భేదం ఉండదు. అభేద ప్రేమ ఉన్నచోటనే బుద్ధి మరి వెళ్ళిపోతుంది. ఎప్పుడైనా ప్రేమ ముందుగా బుద్ధిని బద్దలు చేస్తుంది. లేదా, బుద్ధి ప్రేమని ఆసక్తిగా తయారుచేస్తుంది. అందువలన బుద్ధి ఉన్నచోట ప్రేమ ఉండదు, ప్రేమ ఉన్నచోట బుద్ధి ఉండదు. బుద్ధి లేదా అహంకారం పోవాలంటే అభేద ప్రేమ ఉత్పన్నమవాలి. ఇక ఏమీ మిగలకుండా, మమత అనేది లేకుండా ఉంటేనే ప్రేమ స్వరూపులౌతారు. నేను అఖండమైన ప్రేమ కలిగినవాడిని. నాకు ఈ దేహం మీద మమత లేదు. నా వాక్కు మీద మమత లేదు. నా మనసు మీద కూడా మమత లేదు.

## వీతరాగం నుండే ప్రేమ ఉద్భవిస్తుంది

అందువలన, నిజమైన ప్రేమను ఎక్కడి నుంచి తీసుకునిరావాలి? అహంకారం, మమత వెళ్ళిపోయిన తర్వాతనే ప్రేమ వస్తుంది. అహంకారం, మమత పోకుండా నిజమైన ప్రేమ కలుగనే కలుగదు. నిజమైన ప్రేమ అనేది వీతరాగం నుంచి ఉత్పన్నమయ్యే వస్తువు. ద్వంద్వాతీతం అయిన తర్వాతనే వీతరాగులౌతారు. ద్వైతము, అద్వైతము ద్వంద్వాలు. అద్వైతం వాళ్ళు ద్వైతానికి ప్రత్యామ్నాయంగా

నిలబడతారు. 'ఆ ద్వైతులు, ఆ ద్వైతులు, ఆ ద్వైతులు!' అప్పుడు ద్వైతులు వస్తారు వ్యతిరేకంగా. కానీ అద్వైతపదం మంచిది. కానీ అద్వైతానికి లక్ష మైళ్ళ దూరం వెళ్తే వీతరాగ పదం వస్తుంది. వీతరాగత్వ పదం వచ్చిన తర్వాత లోపల ప్రేమ ఉత్పన్న మౌతుంది. అలా ఉత్పన్నమైన ప్రేమ పరమాత్మ ప్రేమ. రెండు గుద్దులు గుద్దినా సరే, ఆ ప్రేమ తగ్గదు. అలా తగ్గితే అది ప్రేమ కాదని మనం అర్థం చేసుకోవచ్చు.

ఎదుటివారి నుంచి మనకు తోపిడి కలిగినా పరవాలేదు కాని, మన వలన ఎదుటివారికి తోపిడి కలగకుండా చూసుకోవాలి. ప్రేమ సంపాదన అవుతుంది. ఇక, ప్రేమను సంపాదించాలంటే, ఒట్టిగా అయిపోదు. అందరూ నెమ్మది నెమ్మదిగా శుద్ధ ప్రేమ స్వరూపులైపోవాలి.

**ప్రశ్నకర్త:** శుద్ధ ప్రేమ స్వరూపులంటే ఎలా ఉండాలి?

**దాదాశ్రీ:** ఎవరైనా వ్యక్తి ఇప్పుడు తిట్టుకుంటూ వెళ్ళాడనుకోండి, మళ్ళీ తిరిగి మీ దగ్గరకు వచ్చినా కూడా మీ ప్రేమ తగ్గదు. దాని పేరే శుద్ధ ప్రేమ. అలాంటి ప్రేమ పాఠాన్ని నేర్చుకోవాలి అంతే. వేరే ఏమీ నేర్చుకోనవసరం లేదు. నేను ఎలా చూపిస్తున్నానో, అలాంటి ప్రేమ ఉండాలి. జీవితం పూర్తయ్యే లోపులో అంతా వస్తుంది కదా? ఆ ప్రేమను నేర్చుకో ఇప్పుడు!

## ప్రేమ స్వరూపులు అవవలసిన రీతి

నిజానికి జగత్తు ఎలా ఉందో అది తెలుసుకుని అప్పుడు అనుభవంలోకి తెచ్చుకుంటే ప్రేమ స్వరూపమే అవుతుంది. జగత్తు ఎలా ఉందో అలా అంటే ఏమిటి? అంటే, ఎవరూ దోషులనేవారే లేరు. జీవులు అందరూ నిర్దోషులే. ఎవరైనా దోషిగా కనిపిస్తే భ్రాంతి వలనే అలా కనపడతారు.

మంచిగా కనిపిస్తే అది కూడా భ్రాంతి, దోషుల్లా కనిపిస్తే అది కూడా భ్రాంతే. రెండూ అటాచ్‌మెంట్-డిటాచ్‌మెంట్లే. అంటే దోషి ఎవరూ లేనేలేరు. దోషిలా కనిపించబట్టే ప్రేమ కలుగదు. అందువలన జగత్తు మీద ప్రేమ ఉంటే, నిర్దోషులుగా కనిపిస్తే, అప్పుడు ప్రేమ ఉత్పన్నమౌతుంది. ఈ నాది నీది అన్నది ఎప్పటి వరకు

ఉంటుంది? ఇతరులను వేరుగా చూస్తున్నంత వరకు. వారితో భేదం ఉన్నంత వరకు, ఇది నాది అనిపిస్తుంది దాని వలన. కాబట్టి ఈ అటాచ్‌మెంట్ వాళ్ళని నావాళ్ళు అనుకుంటారు, డిటాచ్‌మెంట్ వాళ్ళని పరాయి అనుకుంటారు. ఆ ప్రేమ స్వరూపం ఎవరి పట్లా ఉండదు.

అందుకే ఈ ప్రేమ పరమాత్మ గుణం. అందువలన మనకి అక్కడ మనకి ఉన్న దుఖమంతా పోతుంది ఆ ప్రేమ వలన. అంటే అర్థం, ప్రేమతో బంధించటమంటే వేరే ఏ విధంగాను బంధించటానికే మిగిలి లేదు.

ప్రేమ ఎప్పుడు ఉత్పన్నమౌతుంది? ఇప్పటి వరకు చేసిన తప్పులకు క్షమాపణ కోరుకోండి, అప్పుడు ప్రేమ ఉత్పన్నమౌతుంది.

వాళ్ళ దోషమేమీ లేదు కానీ నాకు కనిపించింది కనుక అది నా తప్పు.

ఎవరి పట్లయితే ప్రేమ స్వరూపులు అవదలచుకుంటే ఇలా చేయండి. అప్పుడు ప్రేమ ఉత్పన్నమౌతుంది. ప్రేమ కలిగించుకోవాలా వద్దా?

**ప్రశ్నకర్త:** ఔను దాదా.

**దాదాశ్రీ:** నా పద్ధతంతా ఇలాగే ఉంటుంది. నేను ఏ విధంగా గట్టెక్కానో అలాగే అందరినీ దాటిస్తాను.

మీరు ప్రేమను ఉత్పన్నం చేసుకుంటారు కదా! ప్రేమ స్వరూపులైనపుడు ఎదుటి వారిలో అభేదత కనిపిస్తుంది. అందరూ అలాగే మనతో అభేదంలో ఉంటారు. ఈ పద్ధతి స్పష్టం చేసింది.

## అందరిలో నేను ని చూసినవాడు ప్రేమమూర్తి

భేదం ఎంత పోతే అంత శుద్ధ ప్రేమ ఉత్పన్నమౌతుంది. శుద్ధ ప్రేమ ఉత్పన్నమయేందుకు మనలో నుంచి ఏం పోవాలి? ఏదైనా వస్తువు పోతే అప్పుడు ఆ వస్తువు వస్తుంది. అంటే ఈ వ్యాక్యూమ్ ఉండజాలదు. అందులోంచి భేదం అనేది పోతే, అప్పుడు శుద్ధ ప్రేమ ఉత్పన్నమౌతుంది. అందువలన, భేదం ఎంత వెళ్ళిపోతే శుద్ధ ప్రేమ అంత ఉత్పన్నమౌతుంది. ఇదే రీతి.

మీకు అర్థమైందా పాయింట్ ఆఫ్ వ్యూ? ఇది వేరే విధమైనది. ప్రేమ మూర్తిగా తయారవండి. అందరూ ఒకేలా అనిపించాలి కాని వేరుగా అనిపించగూడదు. 'ఇది మాది, ఇది మీది' అంటారు. కానీ ఇక్కడ నుంచి పోయేటప్పుడు 'మాది, మీది' అనేది ఉంటుందా? అందువలన ఈ రోగం వలనే వేరుగా కనిపిస్తారు. ఈ రోగం పోతే, ప్రేమ మూర్తి అయిపోతారు.

ప్రేమ అంటే అంతా 'నేనే', 'నేనే' కనిపిస్తాను. లేకపోతే 'నువ్వు' అనాల్సివస్తుంది. 'నేను' అన్నది కనపడకపోతే 'నువ్వు' కనిపిస్తుంది. రెండిటిలో ఏదో ఒకటైతే కనిపిస్తుంది కదా? వ్యవహారంలో, 'నువ్వు, నేను' అనండి కానీ, కనిపించటం మాత్రం 'నేను' కదా! ప్రేమ స్వరూపం అంటే ఏమిటి? అందరినీ అభేద భావంతో చూడటం, అభేద భావంతో ప్రవర్తించటం, అభేద భావంతో నడుచుకోవటం, అభేద భావంతో ఒప్పుకోవటం. 'ఇతను వేరు' ఇలా అలా అని తీసుకోవటాన్ని అంతా తీసివేయాలి. దాని పేరే ప్రేమ స్వరూపం. ఒకే కుటుంబంలోని వారిలా కనిపించాలి.

## జ్ఞానికి ఉండే అభేద ప్రేమ

విడిగా అనిపించనిదాని పేరే ప్రేమ. భేదం పెట్టుకోవద్దు. దాని పేరే ప్రేమ. అభేదం ఉండటమే ప్రేమ. ఆ ప్రేమ నార్మలిటీ అనిపించుకుంటుంది. భేదం ఉన్నపుడు మంచి పని జరిగితే ఆనందమనిపిస్తుంది. తర్వాత దానికి వ్యతిరేకంగా జరిగితే, అంటే, కప్పు కింద పడితే కోపం తెచ్చుకుంటారు. అంటే, అబౌ నార్మల్, బిలో నార్మల్ అవుతుంటారు. ప్రేమ అనేది ఆ పనిని చూడదు. మూల స్వభావాన్నే చూస్తుంది. పని అయితే, మనకి నార్మలిటీలో ప్రాబ్లమ్ ఉండని పని జరుగుతుంది.

**ప్రశ్నకర్త:** మాకు మీ పట్ల జాగృతమయ్యే భావం ఉందే, అదేమిటి?

**దాదాశ్రీ:** అది మా ప్రేమ మిమ్మల్ని పట్టుకుంటుంది. నిజమైన ప్రేమ అన్ని చోట్లా జగత్తునంతా పట్టుకుంటుంది. ప్రేమ ఎక్కడెక్కడ ఉంటుంది? అభేదం ఉండే చోట ప్రేమ ఉంటుంది. అంటే, జగత్తుతో అభేదమని ఎప్పుడు అనబడుతుంది? ప్రేమ స్వరూపులైనపుడు. జగత్తంతటితో అభేదం అనబడుతుంది. ఇక అక్కడ మరేమీ కనపడదు, ప్రేమ తప్ప.

ఆసక్తి అని ఎప్పుడు అంటారు? ఏదైనా ప్రాపంచికమైన వస్తువును తీసుకోవలసి వచ్చినపుడు. అప్పుడు ప్రాపంచిక వస్తువు కావలసివుంటుంది. ఇది నిజమైన సుఖం కోసం ఉపయోగకరం అవచ్చు, తప్పు లేదు. నా మీద ప్రేమ ఉంటే పరవాలేదు. అది మీకు హెల్ప్ చేస్తుంది. ఇతర వంకర చోట్లలో కలిగే ప్రేమ పోతుంది.

**ప్రశ్నకర్త:** అంటే, ఇందులో జాగృతమయ్యే భావం ఏదైతే ఉందో, అది మీ హృదయంలోని ప్రేమ పరిణామమే, అంతేనా?

**దాదాశ్రీ:** ఔను ప్రేమ పరిణామమే. అంటే ప్రేమ అనే ఆయుధంతోనే అవగాహన చేసుకుంటారు. కోప్పడ వలసిన అవసరం నాకు కలుగదు.

ఎవరితోనూ జగడం పెట్టుకోవటం నాకు ఇష్టం ఉండదు. నా దగ్గర ఉన్నది ఒకే ఒక్క ప్రేమ ఆయుధం. 'నేను ప్రేమతో జగాన్నే జయించాలనుకుంటాను.'

ఎందుకంటే ఆయుధాలను నేను కిందపడేసాను. ప్రపంచంలో ఆయుధాల కారణంగానే విరోధాలు తలెత్తుతాయి. క్రోధం-మానం-మాయ-లోభాల ఆయుధాలను నేను కిందపడేసాను. అందువలన నేను వాటిని ఉపయోగించను. నేను ప్రపంచాన్ని ప్రేమతోనే గెలవాలనుకుంటున్నాను. ప్రపంచం అర్థం చేసుకున్నదంతా లౌకిక ప్రేమ. ప్రేమ అంటే ఏమిటంటే, మీరు నన్ను తిట్టినప్పటికీ నేను డిప్రెస్ అవకపోతే, పూలమాల వేస్తే ఎలివేట్ అవకుండా ఉంటే దాని పేరే ప్రేమ. నిజమైన ప్రేమలో తేడాయే రాదు. ఈ దేహంలోని భావంలో తేడా రావొచ్చు కానీ శుద్ధ ప్రేమలో రాదు.

మనిషి ఎంత అందంగా ఉన్నా, అహంకారంతో అందవికారంగా కనిపిస్తాడు. అందంగా ఎప్పుడు కనిపిస్తాడు? ప్రేమాత్మ అయినప్పుడు అంటాను. అప్పుడు అందవికారి కూడా అందంగా కనపడతాడు. శుద్ధ ప్రేమ ప్రకటమైనప్పుడే అందంగా కనిపించటం మొదలుపెడతాడు. జగత్తులో మనుషులకు కావలసింది ఏమిటి? ముక్త ప్రేమ. అందులో స్వార్థపు వాసన కాని, మరే విధంగానూ ఆశించేది ఉండదు.

ఇది ప్రకృతి శాసనం. నేచురల్ లా! ఎందుకంటే, ప్రేమ స్వయంగా పరమాత్మ కనుక.

# ప్రేమే మోక్షానికి మార్గం

అంటే, ప్రేమ కనిపించని చోట, మోక్షానికి మార్గమే ఉండదు. నాకు చేతగాదు, రాదని చెప్పటమే. ఎలా మాట్లాడాలో రాకపోయినా, అప్పటికీ అవతలి వ్యక్తి ప్రేమగా ఉంటే, అప్పుడే అది సత్యమైనది.

అంటే, ఒకటి ప్రామాణికత. రెండవది, ప్రేమ– ఏదైతే తక్కువ ఎక్కువలు అవదో ఆ ప్రేమ. ఈ రెండు చోట్లా భగవాన్ ఉంటారు. ఎందుకంటే, ప్రేమ ఉన్నచోట నిష్ఠ ఉంటుంది, పవిత్రత ఉంటుంది, అక్కడ భగవాన్ ఉంటారు.

నెగెటివ్ డిపార్ట్‌మెంట్లన్నిటినీ దాటుకుని పోతే, అప్పుడు నిరాలంబమౌతారు. అప్పుడు ప్రేమ ఉత్పన్నమౌతుంది. 'జ్ఞానం' ఎక్కడ నిజమైనదౌతుంది? ప్రేమతో వ్యవహరిస్తున్నపుడు, ప్రేమ ఉన్న దగ్గర ఇచ్చిపుచ్చుకునేవి ఏమీ ఉండవు. ప్రేమ ఉన్న చోట ఏకత్వం ఉంటుంది. ఫీజ్ ఉన్న చోట ప్రేమ ఉండదు. మనుషులు ఫీజ్ పెడతారు కదా? ఐదు, పది రూపాయలు అలా? 'రండి మీరు వినాలంటే, ఇక్కడ తొమ్మిది రూపాయలు ఫీజు' అంటారు. అంటే వ్యాపరమే అయింది. అక్కడ ప్రేమ ఉండదు. రూపాయలు ఉన్న చోట ప్రేమ ఉండదు. మరొకటి ఏమిటంటే, ప్రేమ ఉన్న చోట ట్రిక్ ఉండదు, ట్రిక్ ఉంటే అక్కడ ప్రేమ ఉండదు.

ఎక్కడ పడుకుంటే అక్కడే అలవాటు అయిపోతారు. చాప మీద పడుకుంటే దాన్నే కోరుకుంటారు. డన్‌లప్ పరుపు మీద పడుకుంటే దానికి అలవాటు పడతారు. చాప మీద పడుకునే మనిషిని పరుపు మీద పడుకోపెడితే అతనికి నిద్ర రాదు. అలవాటై కోరుకోవటం విషం, కోరుకోకపోవటం అమృతం. జగత్తులో ప్రేమను సంపాదించేంత వరకు కోరుకోవటం ఆగదు. శుద్ధ ప్రేమ కోరుకోకుండా ఉంటేనే ఉత్పన్నమౌతుంది. ఆ శుద్ధ ప్రేమే పరమేశ్వరుడు.

అందువలన, ప్రేమ స్వరూపులు ఎప్పుడు అవుతారు? నియమాలు గియమాలు ఏమిటని చూడకండి అప్పుడు. నియమాలను వెతకటం మొదలుపెడితే ప్రేమ స్వరూపులు అవరు. 'ఎందుకు ఆలస్యంగా వచ్చావు?' అంటే వాళ్ళు ప్రేమ

స్వరూపులు అవరు. ప్రేమ స్వరూపులైనపుడు లోకంలో అంతా మీరు చెప్పేది వింటారు. ఔను, మీరు ఆసక్తివారు అయినపుడు మీ మాట ఎవరు వింటారు? మీకు డబ్బు కావాలి, పరాయి స్త్రీలు కావాలి అంటే అది ఆసక్తే కదా? శిష్యులను సమీకరించుకోవాలి అన్నది కూడా ఆసక్తే కదా?

## ప్రేమలో ఇమోషన్ అవటం ఉండదు

**ప్రశ్నకర్త:** ఈ ప్రేమ స్వరూపులు ఎవరైతే ఉన్నారో, వాళ్ళు కూడా హృదయం నుంచి వస్తుంది అని అంటారు, ఇమోషన్ కూడా వచ్చేది హృదయం నుంచే కదా?

**దాదాశ్రీ:** లేదు. అది ప్రేమ కాదు. ప్రేమంటే శుద్ధ ప్రేమ ఉండాలి. ఈ ట్రైన్‌లో అందరూ కూర్చున్నారు కదా, ట్రైన్ ఇమోషనల్ అయితే ఏమిటి పరిస్థితి?

**ప్రశ్నకర్త:** గడిబిడి అయిపోతుంది. యాక్సిడెంట్ అవుతుంది.

**దాదాశ్రీ:** మనుషులు చచ్చిపోతారు. అలాగే ఈ మనుషులు ఇమోషనల్ అయినపుడు లోపల ఎన్నో జీవులు మరణిస్తాయి, ఆ బాధ్యత మీ తల మీదకే వస్తుంది. ఇమోషనల్ అవటం వలన అలాంటి బాధ్యతలు ఎన్నో వస్తుంటాయి.

**ప్రశ్నకర్త:** ఇమోషన్ లేకపోతే మనిషి రాయిలా అయిపోడా?

**దాదాశ్రీ:** నేను ఇమోషన్ లేకుండా ఉన్నాను. మరి రాయిలా కనిపిస్తున్నానా? నాలో ఇమోషన్స్ ఏమాత్రం లేవు. ఇమోషన్ ఉన్నవారు మెకానికల్ అయిపోతారు. కానీ మోషన్‌వాడు మెకానికల్ అవడు.

**ప్రశ్నకర్త:** కానీ స్వయంగా సెల్ఫ్ రియలైజేషన్ జరగనప్పుడు అతను ఈ ఇమోషన్ అనేది లేకపోతే రాయిలాగానే కనిపిస్తాడు కదా?

**దాదాశ్రీ:** అలా జరగనే జరగదు. అలా అవనే అవదు. అలా ఎన్నటికీ జరగదు. లేకపోతే అతన్ని మెంటల్ హాస్పిటల్‌కి తీసుకెళ్తారు. కానీ ఆ మెంటల్ వాళ్ళు కూడా అందరూ ఇమోషనల్‌గానే ఉంటారు. ప్రపంచమంతా ఇమోషనలే.

## అశ్రువులతో వ్యక్తపరచటం అనేది నిజమైన *లాగణీ* కాదు

**ప్రశ్నకర్త:** ఈ ప్రపంచంలో జీవించటానికి *లాగణీ,* ఆవేశం (భావుకతతో కూడిన (ప్రేమ, అనుబంధం) అవసరం పడుతుంది. ఇష్టాన్ని చూపించవలసి వుంటుంది. అలా ఇష్టాన్ని ప్రదర్శించకపోతే మూఢుడు అనే అంటారు. ఇప్పుడు జ్ఞానం లభించిన తర్వాత, జ్ఞానం అంటే ఏమిటో అర్థమైన తర్వాత, ఇష్టాలను అంతగా ప్రదర్శించటం జరగదు. ఇప్పుడు మరి వ్యవహారంలో అలా చేయాలా?

**దాదాశ్రీ:** జరుగుతున్నదేమిటో దాన్ని చూడాలి.

**ప్రశ్నకర్త:** ఉదాహరణకు, అబ్బాయి చదువు కోసం మరో నగరానికి వెళ్ళాడు. ఎయిర్‌పోర్ట్‌కి తల్లిదండ్రులు వెళ్ళారు. అమ్మ కళ్ళ నుంచి నీరు కారింది కానీ తండ్రి ఏడవలేదు. అందువలన నువ్వు రాయిలా కఠోరమైనవాడవు అంటుంది.

**దాదాశ్రీ:** లేదు *లాగణీ* అనేది అలా ఉండదు. మరో చోటికి వెళ్తే ఏమిటి? ఆమె కళ్ళ వెంబడి నీళ్ళు కారాయి అంటే అందుకు ఆమెని కోప్పడాలి. ఈ విధంగా ఢీలా పడిపోతే ఎలా మోక్షానికి పోయే ఉద్దేశ్యం ఉన్నపుడు!

**ప్రశ్నకర్త:** కాదు, *లాగణీ* లేకపోతే ఆ వ్యక్తి కఠోరుడౌతాడు. అలా *లాగణీ* లేకపోతే మనిషి చాల కఠోరంగా తయారౌతాడు.

**దాదాశ్రీ:** *లాగణీ* వలన కళ్ళల్లోంచి నీరు రాదు. అతనిది నిజమైన *లాగణీ,* మీది అబద్ధపు *లాగణీ.* మీది బయటకు చూపించే *లాగణీ,* అతనిది నిజమైన *లాగణీ.* నిజమైన *లాగణీ* హార్ట్‌లీ అవుతుంది. వీళ్ళంతా తప్పుగా వ్యతిరేకంగా తీసుకున్నారు దాన్ని. *లాగణీ* ఏమీ బలవంతంగా కలిగేది కాదు. అది నేచురల్ గిఫ్ట్. రాయిలా కఠోరుడు అని అంటే, మరి *లాగణీ* ఉత్పన్నమౌతూనే పోతుంది. అలా ఏడవటం, వెంటనే మర్చిపోవటం, అది *లాగణీ* అనిపించుకోదు. లాగణీ అంటే ఏడవటమూ వద్దు, గుర్తు పెట్టుకోవాలి, అది *లాగణీ* అనిపించుకుంటుంది.

నేను కూడా *లాగణీ* వాడినే. ఎప్పుడూ ఏడవను. కానీ అందరి కోసం *లాగణీ* పెట్టుకున్నాను. ఎందుకంటే ఎంత ఎక్కువగా కలిస్తే, అంత ప్రతి రోజు నా జ్ఞానంలోకి అందరూ వస్తారు.

**ప్రశ్నకర్త:** తల్లిదండ్రులు తమ పిల్లల కోసం ఏ విధంగా లాగణీని వ్యక్త పరుస్తారంటే, చాలసార్లు వాళ్ళు బాగా ప్రదర్శన చేస్తున్నారనిపిస్తుంది.

**దాదాశ్రీ:** అదంతా ఇమోషనల్ మాత్రమే. తక్కువ చెప్పేవాడు కూడా ఇమోషనల్ అనబడతాడు. నార్మల్‌గా ఉండాలి. నార్మల్ అంటే కేవలం డ్రామాటిక్. డ్రామాలో స్త్రీతో డ్రామా చెయ్యటం అది నిజం ఎగ్జాక్ట్. ఏమాత్రం తప్పు చెయ్యలేదని అనుకుంటారు. కానీ బయటకు పోయిన తర్వాత ఆమెని, పద నాతో అంటే ఆమె వస్తుందా? అది డ్రామా వరకే అంటుంది. ఇది అర్థమైందా?

**ప్రశ్నకర్త:** ఆ. అర్థమైంది.

**దాదాశ్రీ:** అందువలన పిల్లలతో, 'రా కూర్చో నాన్నా. నువ్వు తప్ప నాకు మరెవరున్నారు?' అను. నేను కూడా హీరాబా తో అంటుండేవాడిని, నాకు నువ్వు లేకుండా బాగుండదు అని. వేరే చోటికి వెళ్ళినపుడు అక్కడ మీరు లేకుండా నాకు మంచిగనిపించదు.

**ప్రశ్నకర్త:** బాకి అది నిజమని అనిపించేది!

**దాదాశ్రీ:** అవును నిజమే అనిపిస్తుంది. లోపల ముట్టుకోనివ్వలేదు.

**ప్రశ్నకర్త:** పూర్వం తల్లిదండ్రులకు పిల్లలతో ప్రేమగా ఉండటం, వాళ్ళని చూసుకోవటానికి, అవన్నీ చెయ్యటానికి టైమే ఉండేది కాదు. ఎవరూ ప్రేమ చూపించేవారు కారు. ఎక్కువగా పట్టించుకునేవారు కాదు. ఈ కాలంలో తల్లిదండ్రులు పిల్లల మీద బాగా ప్రేమ చూపిస్తారు, బాగా చూసుకుంటారు అన్నీ చేస్తారు కానీ పిల్లలకు తల్లిదండ్రుల మీద ప్రేమ ఎందుకు ఉండదు?

**దాదాశ్రీ:** ఈ ప్రేమ ఎలాంటిదంటే, బయట ఉత్పన్నమయ్యే మోహం ఏదైతే ఉందో, దానిలోకి చిత్తం పోతుంది. పూర్వం మోహం చాల తక్కువగా ఉండేది. ఇప్పుడు మోహం స్థానం అధికమైపోయింది.

**ప్రశ్నకర్త:** ఔను. ఇక తల్లిదండ్రులు కూడా ప్రేమ కోసం తపిస్తుంటారు, నా పిల్లలు వినయంగా అలా ఉండాలని కోరుకుంటారు.

**దాదాశ్రీ:** ప్రేమే. జగత్తంతా ప్రేమాధీనం. మనుషులకు భౌతిక సుఖం ఎంత వద్దనుకుంటే, అంత ప్రేమ కావాలని ఉంటుంది. కానీ ప్రేమకి ఘర్షణకి లోనౌతుంది. ఏం చేద్దాం మరి? ప్రేమకు ఘర్షణలుండగూడదు.

**ప్రశ్నకర్త:** పిల్లలకు తల్లిదండ్రుల మీద ప్రేమ ఎక్కువగా ఉంటుంది.

**దాదాశ్రీ:** పిల్లలలో కూడా ఎక్కువే ఉంది! అయినా ఘర్షణలు జరుగుతుంటాయి.

## ఆసక్తి ఉన్నంత వరకు టెన్షన్

**ప్రశ్నకర్త:** ఎంత *లాగణీ* ఉంటే, వారిలో అంత ప్రేమ ఉందని నమ్ముతారు.

**దాదాశ్రీ:** అది ప్రేమే కాదు కదా! అంతా ఆసక్తే! ఈ జగత్తులో ప్రేమ అనే పదమే లేదు. దాన్ని ప్రేమ అనటం తప్పు. అది లోపల ఉన్న ఆసక్తి.

**ప్రశ్నకర్త:** ఈ *లాగణీ*, దాన్ని మించిన అధిక *లాగణీ* గురించి దయచేసి వివరించండి.

**దాదాశ్రీ:** *లాగణీ*, అధిక *లాగణీ* అది ఇమోషనల్‌లోకి వస్తుంది. వ్యక్తి మోషన్‌లో ఉండలేడు కనుకనే ఇమోషనల్ అయిపోతాడు.

**ప్రశ్నకర్త:** ఇంగ్లీషులో ఫీలింగ్, ఇమోషన్ అని రెండు పదాలున్నాయి.

**దాదాశ్రీ:** కానీ ఫీలింగ్ అనేది వేరే వస్తువు, ఇమోషన్ అనేది వేరే వస్తువు. *లాగణీ, లాగణీ* కంటే ఎక్కువగా ఇమోషనల్ లోకి పోతారు.

*లాగణీ*, ఆసక్తి, ఏదైనా ఉన్నంత వరకు మనిషిని టెన్షన్‌లో పడేస్తుంది, టెన్షన్‌లో ముఖం వికృతంగా తయారౌతుంది. ఇందులో ప్రేమ ఉంది కనుక టెన్షన్ లేకుండా ఉండగలుగుతారు. లేకపోతే ఇతరులు టెన్షన్ లేకుండా ఉండలేరు. టెన్షన్ అందరికీ ఉంటుంది. జగత్తంతా టెన్షన్‌తో కూడుకున్నదే.

## జ్ఞానికి *లాగణీ* ల ప్రవాహం

మాకు 'జ్ఞానిపురుష్' లకు *లాగణీ* ఉంటుంది. ఔను ఎలా జరగాలో అలా ఉంటుంది. నేను అతన్ని 'హోమ్' ని ముట్టుకోనివ్వను. లోపల 'హోమ్' ని ముట్టుకోనివ్వగూడదనే నియమేమీ లేదు. *లాగణీ* లేకపోతే మనిషని ఎలా అనబడతాడు?

**ప్రశ్నకర్త:** *లాగణీ* మాకు కూడా ఉంటుంది అని మీరు అన్నారు. మీకు ఎలా అయితే ఉంటుందో, మాకు దాని కంటే ఎక్కువ *లాగణీ* ఉంటుంది. అందరి కోసమూ ఉంటుంది.

**దాదాశ్రీ:** *లాగణీ* ఉంటుంది. నేను *లాగణీ* లేకుండా ఉండను.

**ప్రశ్నకర్త:** అయినా మిమ్మల్ని ఆ *లాగణీ* టచ్ చెయ్యదు.

**దాదాశ్రీ:** ప్రకృతి ప్రకారం పెట్టుకోవలసిన చోట మాత్రమే నేను పెట్టుకుంటాను. మీరు ప్రకృతి కానిచోట కూడా పెట్టుకుంటారు.

**ప్రశ్నకర్త:** ఆ డిమార్కేషన్‌ని కాస్త స్పష్టం చేయరూ?

**దాదాశ్రీ:** ఫారిన్ విషయాలను ఫారిన్‌లోనే ఉండనీయాలి. 'హోమ్' లోకి తీసుకునివెళ్ళగూడదు. మనుషులు 'హోమ్' లోకి తీసుకెళ్తారు. ఫారిన్‌లో ఉంచి, మనం 'హోమ్' లో ఉండాలి.

**ప్రశ్నకర్త:** కానీ ఆ లాగణీల ప్రవాహంలో ఉన్నపుడు ఫారిన్, 'హోమ్' అనే డిమార్కేషన్‌ని కానివ్వం కదా! రెండు భాగాలను వేరుగా చూడం కదా ఆ సమయంలో?

**దాదాశ్రీ:** జ్ఞానం తీసుకున్నావు కదా మరి దాన్నెందుకు కానివ్వలేదు?

**ప్రశ్నకర్త:** మీరు ఎలా అప్లై చేస్తారు అన్నది తెలుసుకోదలచుకున్నా.

**దాదాశ్రీ:** ఈ *లాగణీ* ని 'ఫారిన్' లో ఉంచి, 'హోమ్' లో కూర్చుంటాను. మరి *లాగణీ* లోపలికి దూరగానే, 'బయట కూర్చో' అంటాను. మీరైతే, 'రా రా, లోపలికి రా భాయ్' అంటారు.

## లోపల ముట్టుకోనివ్వక పోవటం వలన కలిగే పరిణామం

వీళ్ళంతా, 'దాదా మీరు మా కోసం ఎంతో చింత పడతారు కదా!' అంటారు. అది నిజమే కానీ, వాళ్ళకి తెలియనిది ఏమిటంటే, దాదా చింతని ముట్టుకోనివ్వడు. ఎందుకంటే, చింత పెట్టుకునే మనిషి ఏమీ చెయ్యలేడు, నిర్వీర్యం అయిపోతాడు. చింత పెట్టుకోకపోతే అన్నీ చేయగలడు. చింత పెట్టుకునే మనిషి నాశనం అవుతాడు. అందుకే వీళ్ళు అనేది అంతా నిజమే. నేను సూపర్‌ఫ్లువస్ పనులన్నీ చేస్తాను. కానీ నేను దాన్ని ముట్టుకోనివ్వను.

**ప్రశ్నకర్త:** అంటే, నిజంగా ఏమీ చెయ్యరా? ఎవరైనా మహాత్మకి దుఃఖం కలిగితే ఏమీ చెయ్యరా?

**దాదాశ్రీ:** చేస్తాను కదా! కానీ అదంతా సూపర్‌ఫ్లువస్, లోపల టచ్ కానివ్వను. బయటి భాగంలో అంతా పూర్తిగా చేస్తాను. బయటి భాగంలో ప్రయోగాలను అన్నిటినీ పూర్తిగా కానివ్వాలి, కానీ చింత పడటం మాత్రం ఉండగూడదు. చింత వలన అంతా చెడిపోతుంది పైగా. మీరేమంటారున్నారు? నన్ను చింతించమని అంటున్నారా?

ముట్టుకోనిస్తే అది పని కానివ్వదు. జగత్తునంతా పట్టుకుంటుంది కదా! లోపల అంటుకుంటుంది కనుకనే జగత్తులో పనులేమీ జరగవు. నేను లోపల అంటుకోనివ్వను కనుకనే పనులు జరుగుతాయి. ముట్టుకోనివ్వను కనుకనే నేను సేఫ్‌సైడ్, అది కూడా సేఫ్‌సైడ్. మీకు నచ్చిందా అలా ముట్టుకోనివ్వకుండా ఉండేది? మీరు అంటుకోనిచ్చారు కదా, లేదా?

నేను నా ఖాతా చూస్తే, అంటుకోనిచ్చినపుడు నిర్వీర్యం అవుతోంది, ఆ పని జరగదు. ముట్టుకోనివ్వకపోతే ఆత్మశక్తి ప్రకటమౌతుంది, ఆ పని జరుగుతుంది.

ఇది ప్రేమ స్వరూప విజ్ఞానం. ప్రేమలో క్రోధం-మానం-మాయ-లోభం ఏమీ ఉండవు. అవి ఉంటే ప్రేమ ఉండదు.

## శుద్ధ ప్రేమ ఇది, సాత్వికమైనది కాదు

**ప్రశ్నకర్త:** ఇప్పుడు ప్రపంచంలో అంతా శుద్ధ ప్రేమ కోసం వ్యర్థ ప్రయత్నాలు చేస్తున్నారు.

**దాదాశ్రీ:** శుద్ధ ప్రేమకే ఇది మార్గం. ఈ విజ్ఞానం ఉందే అది ఏ విధమైన, ఎలాంటి ఇచ్ఛా లేనిది కనుకనే శుద్ధ ప్రేమకి మార్గంగా ఇలా ఉద్భవించింది. లేకపోతే ఈ కాలంలో అయ్యేది కాదు. కానీ ఈ కాలంలో ఉద్భవించటం చమత్కారమే.

**ప్రశ్నకర్త:** శుద్ధ ప్రేమకి, సాత్విక ప్రేమకి మధ్య భేదాన్ని వివరించరూ?

**దాదాశ్రీ:** సాత్విక ప్రేమలో అహంకార సహితమైనది. శుద్ధ ప్రేమలో అహంకారం ఉండదు. సాత్విక ప్రేమలో కేవలం అహంకారమే ఉంటుంది. అందులో లోభం ఉండదు, కపటం ఉండదు, అందులే కేవలం మానమే ఉంటుంది. అహం-నేను, అంతే. తన అస్తిత్వం ఎరుక ఉంటుంది. శుద్ధ ప్రేమలో స్వయంగా అభేద స్వరూపంగా అవుతారు.

**ప్రశ్నకర్త:** కానీ, ఏ క్రియలోనైనా సాత్విక క్రియ ఉంటే, అది రజోగుణ క్రియే కాని లేక మరే రకమైన క్రియైనా, ఆ క్రియలో అహంకార తత్త్వం ఉండదు. ఇది తార్కికంగా నిజమేనా?

**దాదాశ్రీ:** అలా అవదు. అరె, అలా చెయ్యబోతే అది తప్పు అవుతుంది. ఎందుకంటే, అహంకారం లేకుండా క్రియే ఉండదు. సాత్విక క్రియైనా ఉండదు.

**ప్రశ్నకర్త:** శుద్ధ ప్రేమైతే ఉండాలి కదా? మరి అహంకారం లేకుండా దాని ధారణ ఎలా జరుగుతుంది? అహంకారం, శుద్ధ ప్రేమ, రెండూ కలిసి వుండలేవా?

**దాదాశ్రీ:** అహంకారం ఉన్నంత వరకు శుద్ధ ప్రేమ రానే రాదు కదా! అహంకారం, శుద్ధ ప్రేమ రెండూ కలిసి వుండలేవు. శుద్ధ ప్రేమ ఎప్పుడు వస్తుంది? అహంకారం విలయం అవుతూవుంటే శుద్ధ ప్రేమ రావటం మొదలౌతుంది. అహంకారం సంపూర్ణంగా విలయం అయిన తర్వాత, శుద్ధ ప్రేమ మూర్తులు అయిపోతారు. శుద్ధ ప్రేమ మూర్తే పరమాత్మ. అక్కడ మీకు అన్ని రకాలుగా మంగళమౌతుంది. అతను నిష్పక్షపాతి అవుతాడు. ఎటువంటి పక్షపాతమూ ఉండదు. శాస్త్రాలను మించి ఎదుగుతాడు. నాలుగు వేదాలు చదివితే వేదం స్వయంగా అంటుంది, 'దిస్ ఈజ్ నాట్ దట్, దిస్ ఈజ్ నాట్ దట్' అని. కనుక జ్ఞాని పురుష్, 'దిస్ ఈజ్ దట్' అంటాడు అంతే! 'జ్ఞాని పురుష్' శుద్ధ ప్రేమ కలిగినవాడైవుంటాడు కనుక వెంటనే ఆత్మను ఇస్తారు.

వాళ్ళల్లో ఉండేవి రెండే గుణాలు. అది శుద్ధ ప్రేమ, శుద్ధ న్యాయం. ఈ రెండూ ఉంటాయి ఆయన దగ్గర. శుద్ధ న్యాయం ఈ జగత్తులో ఉంటే, భగవానుని కృప కలిగిందని అర్థం చేసుకోండి. శుద్ధ న్యాయం! అలా కాకుండా, మిగతా న్యాయం సాపేక్ష న్యాయం!

## ప్రేమ వలన ఆత్మ ఐశ్వర్యం ప్రకటమౌతుంది

కరుణ అనేది సామాన్య భావం. అది అన్ని వైపులకూ పోతుంటుంది, ఈ జగత్తంతా ప్రాపంచిక దుఃఖంలో మునిగిపోయి వుంది, ఆ దుఃఖం ఎలా పోతుంది అని.

**ప్రశ్నకర్త:** కరుణ, ప్రేమల సంబంధమేమిటో నాకు కాస్త అర్థమయ్యేట్లుగా చెప్పండి.

**దాదాశ్రీ:** కరుణ ఏదైనా విశేషమైన దృష్టితో ఉంటే దాన్ని కరుణ అంటాము. వేరే ఏదైనా దృష్టితో ఉంటే అది ప్రేమ అనబడుతుంది. కరుణను ఎప్పుడు ఉపయోగిస్తారు? సామాన్యభావంతో అందరి దుఃఖాలను స్వయంగా చూడగలిగినపుడు. అక్కడ కరుణ ఉంటుంది. కనుక కరుణ అంటే ఏమిటి? ఒక రకంగా కృప. ఇక ప్రేమ అనేది వేరు. ప్రేమని విటమిన్ అనవచ్చు. ప్రేమను విటమిన్ అంటారు. అటువంటి ప్రేమలో విటమిన్ ఉత్పన్నమౌతుంది, ఆత్మ విటమిన్! దేహానికి కావలసిన విటమిన్లు చాలా రోజులుగా తింటున్నారు కానీ ఆత్మ కోసం విటమిన్లను తిననేలేదుగా! అందులో ఆత్మవీర్యం ఉత్పత్తి ప్రకటమౌతుంది. ఐశ్వర్యం ప్రకటమౌతుంది.

**ప్రశ్నకర్త:** అది సహజంగా అవుతుంది కదా దాదా?

**దాదాశ్రీ:** సహజంగా.

**ప్రశ్నకర్త:** అందుకే అందులో ఏమీ చెయ్యవలసిన పనే పడదు.

**దాదాశ్రీ:** ఏమీ ఉండదు. ఇదంతా సహజమార్గం.

## తిట్లు తిట్టేవాడి మీద కూడా ప్రేమ

**ప్రశ్నకర్త:** ఈ జ్ఞానం తర్వాత మాకు కలిగే అనుభవంలో ప్రేమ, ప్రేమ, ప్రేమ ఎగిసిపడుతుంటుంది. అదేమిటి?

**దాదాశ్రీ:** అది ప్రశస్త రాగం. ఈ రాగంతో ప్రపంచంలోని ఇతర రాగాలన్నీ వీడిపోతాయి. అలాంటి రాగం ఉత్పన్నమైనపుడు, ప్రపంచంలోని ఇతర రాగాలన్నీ ఎక్కడెక్కడ ఉన్నాయో, అవన్నీ తిరిగి వచ్చేస్తాయి. దీన్ని భగవాన్, ప్రశస్త రాగమని అన్నారు. ప్రశస్త రాగం ప్రత్యక్ష మోక్షానికి కారణమౌతుంది. అది బంధించే రాగం కాదు. ఎందుకంటే ఆ రాగంలో ప్రాపంచిక కారణమేమీ లేదు. ఉపకారం చేసినవారి పట్ల రాగం ఉత్పన్నమౌతుంది. అది ప్రశస్త రాగం. అది అన్ని ఇతర రాగాలనూ పోగొడుతుంది.

'దాదా' నిధిధ్యాసన్ చేసినట్లయితే అతనిలోని అందులోని గుణాలు ఏమైతే ఉన్నాయో అవి మనలో ఉత్పన్నమౌతాయి. మరొకటి ఏమిటంటే, జగత్తులోని ఏ వస్తువు స్పృహా ఉండకూడదు. భౌతిక వస్తువు స్పృహ పెట్టుకోవద్దు. ఆత్మ సుఖ వాంఛ తప్ప వేరే ఏ సుఖాన్ని వాంఛించవద్దు. ఎవరైనా తిట్లుతిట్టి వెళ్ళిపోయినా, అతని మీద ప్రేమ! ఈ మాత్రం చేస్తే చాలు పని జరిగిపోతుంది మరి.

## 'జ్ఞాని' సాటిలేని ప్రేమావతారం

**ప్రశ్నకర్త:** చాలసార్లు ఏమౌతుందంటే, పడుకుని వుంటాం, అర్ధజగత్ అవస్థ వస్తుంది, దాదా లోపల విరాజమానులైవుంటారు, 'దాదా' ది మొదలౌతుంది. ఏమిటది?

**దాదాశ్రీ:** అవును మొదలౌతుంది. 'దాదా' సూక్ష్మరూపంలో వర్ల్డ్ మొత్తం తిరుగుతుంటారు. నేను స్థూలరూపంలో ఇక్కడున్నాను. దాదా సూక్ష్మరూపంలో వర్ల్డ్‌లో తిరుగుతుంటారు. అన్ని కనిపెడుతుంటారు. అలా అని ఇతరులను పట్టించుకోరని కాదు.

అందువలన చాలమందికి కలల్లోకి వస్తుంటారు తనంతట తానుగానే. కొంతమందైతే పగలు కూడా 'దాదా' తో మాట్లాడుతుంటారు. వాళ్ళు నాతో, 'నాతో దాదా ఇలా మాట్లాడి వెళ్ళిపోయారు' అని చెప్తుంటారు. పగలు కళ్ళు తెరిచే దాదా అంటే వింటారు, తర్వాత రాస్తారు. ఎనిమిది గంటలకు రాసి, ఇంత చెప్పారు అంటారు. తిరిగి చదువుతారు కూడా.

అందువలన ఇవన్నీ జరుగుతుంటాయి. అయినా ఇందులో చమత్కారమనేది ఏమీ లేదు. ఇది స్వాభావికమే. ఏ మనిషికైనా ఆవరణ లేని స్థితి ఉంటుంది. తర్వాత కొద్దిగా కేవలజ్ఞానాన్ని పొంది, ఆ మాత్రం ఆవరణే ఉండి, జగత్తులో దేనితోనూ పోల్చలేనంత ప్రేమ ఉత్పన్నమైతే, ఎవరితోనూ పోల్చలేని ప్రేమావతారం అయ్యుంటే, అక్కడ అంతా జరుగుతుంది.

ఇక నిఃస్పృహ (స్పృహ లేని) ప్రేమ అనేది ఉంటుంది. కాని అది అహంకారం ఉన్న మనిషికి ఉంటుంది. అంటే అహంకారంలోకి అతన్ని అబ్జార్బ్ చేస్తుంది కదా, లేక చెయ్యదా? చేస్తుంది. అందువలన వారిలో నిఃస్పృహ సంపూర్ణంగా ఉండదు. అహంకారం పోయినప్పుడు అంతా నిజమైన ప్రేమ అవుతుంది.

అందుకే ఆయన ప్రేమావతారం. ఆయన ఎక్కడైనా ఎవరికైనా సహజంగా మనసులో బాధ కలిగితే అక్కడకు స్వయంగా వెళ్తారు!

## ప్రేమ అందరి మీదా సమానంగా

ఇది ఈశ్వరీయ ప్రేమ. అలా అన్ని చోట్లా జరగదు! ఇది ఏదో ఒక చోట అవుతుంటుంది, లేదా అవనే అవదు!

ఎవరైనా లావుగా కనిపిస్తే వాళ్ళ మీదా ప్రేమ, తెల్లగా కనిపిస్తే వాళ్ళ మీదా ప్రేమ, నల్లగా ఉంటే వాళ్ళ మీదా ప్రేమ, కుంటివాని మీదా ప్రేమ, శరీరాంగాలన్నీ బాగున్నతను కనిపిస్తే అతని మీదా ప్రేమ. అన్ని చోట్లలోను సమానమైన ప్రేమ కనిపిస్తుంది. ఎందుకంటే వాళ్ళ ఆత్మలనే చూస్తారు కనుక. వేరే ఏమీ చూడరు. ఈ ప్రపంచంలో మనుషులు, వేసుకున్న దుస్తులను కాక వాళ్ళ గుణాన్ని చూసినట్లుగా, 'జ్ఞాని పురుష్' భౌతికమైనవి చూడరు. భౌతిక లక్షణాలైతే కొందరిలో ఎక్కువ, కొందరిలో తక్కువా ఉంటాయి, అవి ఎలాగైనా ఉండవచ్చు కదా!

అటువంటి ప్రేమ ఉన్నచోట చిన్న పిల్లవాడు కూడా కూర్చుంటాడు. చదువుకోనివాడు కూర్చుంటాడు, చదువుకున్నవాడూ కూర్చుంటాడు, బుద్ధిశాలి కూర్చుంటాడు, అందరూ ఇముడుతారు. చిన్నపిల్లవాడు లేవడు. ఎందుకంటే వాతావరణం ఎంతో సుందరంగా ఉంటుంది.

## జ్ఞాని ప్రేమ స్వరూపం ఇలా ఉంటుంది

ప్రేమంటే 'జ్ఞాని పురుష్' దే చూడాలి! ఈరోజు యాభై వేల మంది కూర్చున్నారు. కానీ ఏ వ్యక్తి కూడా ఏమాత్రం ప్రేమ లేకుండా ఉండకపోవచ్చు. ఆ ప్రేమ వలనే జీవిస్తున్నారందరూ.

**ప్రశ్నకర్త:** అది చాల కష్టం.

**దాదాశ్రీ:** కానీ నాలో ఎలాంటి ప్రేమ ప్రకటమైందంటే, ఎంతమంది మన ప్రేమ వలన జీవిస్తున్నారో. నిరంతరం దాదా, దాదా, దాదా! తినటానికి లేకపోయినా ఏం పరవాలేదు. అంటే ప్రేమ అలాంటి వస్తువు.

ఈ ప్రేమతోనే అతని పాపాలన్నీ భస్మీభూతమౌతాయి. లేకపోతే కలియుగంలోని పాపాలను కడగగలిగేవేనా?

## అయినా కాస్త తేడా ఉండిపోయింది చతుర్దశి-పౌర్ణమిలో

జగత్తులో ఇంతవరకు చూడనటువంటి ప్రేమ ఉత్పన్నమైంది. ప్రేమ ఉత్పన్నమవటంతో అక్కడ వీతరాగం వచ్చింది. ఎందుకంటే, ఎక్కడైతే ప్రేమ ఉత్పన్నమౌతుందో అక్కడ సంపూర్ణ వీతరాగం ఉంటుంది. అందువలన అక్కడ ప్రేమ కనపడదు. నేను పచ్చిగా మిగిలిపోయాను. అందువలన ప్రేమ ఉండిపోయింది కాని సంపూర్ణ వీతరాగం రాలేదు.

**ప్రశ్నకర్త:** నేను ప్రేమస్వరూపుడను అయ్యాను, కానీ సంపూర్ణ వీతరాగం ఉత్పన్నమవలేదు అని మీరు అన్నారు కదా, దాన్ని కాస్త వివరించండి.

**దాదాశ్రీ:** ప్రేమ అంటే ఏమిటి? ఎవరి పట్లా ఏమాత్రం సహజంగానే భావం చెడిపోకుండా ఉంటే, దాని పేరు ప్రేమ. అంటే సంపూర్ణ వీతరాగ గుణాన్ని కూడా ప్రేమ అనే అనవచ్చు.

**ప్రశ్నకర్త:** మరి ప్రేమ స్థానం ఎక్కడ వచ్చింది? ఎక్కడ ఏ స్థితిలో ప్రేమ అని అంటారు?

**దాదాశ్రీ:** ప్రేమయితే, ఎంత వీతరాగం కలిగిందో అంత ప్రేమ ఉత్పన్నమైంది. సంపూర్ణ వీతరాగం, సంపూర్ణ ప్రేమ! అందువలన మీరంతా వీతద్వేషులైతే అయిపోయారు. ఇప్పుడు ప్రతి విషయంలోను, నెమ్మది నెమ్మదిగా వీతరాగులవుతూ వుంటే, అదేవిధంగా ప్రేమ ఉత్పన్నమౌతూవస్తుంది.

**ప్రశ్నకర్త:** మీరు అప్పుడు అన్నారు కదా నాది ప్రేమ అనబడుతుంది కాదు వీతరాగత్వం రాలేదని, ఏమిటది?

**దాదాశ్రీ:** వీతరాగత్వం అంటే, ఇది నా ప్రేమ ఏదైతే ఉందో అటువంటి ప్రేమ కనపడుతుంది. కానీ వీతరాగులు ప్రేమ అలా కనపడదు. కానీ వాళ్ళదే నిజమైన ప్రేమ. కానీ నా ప్రేమ లోకులకు కనిపిస్తుంది. కానీ అది నిజమైన ప్రేమ అనిపించుకోదు. ఎగ్జాక్ట్‌లీ ప్రేమ అని అనాల్సినదాన్ని ప్రేమ అనటం లేదు. ఎగ్జాక్ట్‌లీ అయితే, సంపూర్ణ వీతరాగులదే నిజమైన ప్రేమ. నాది చతుర్దశే కాని పౌర్ణమి కాదు.

**ప్రశ్నకర్త:** అంటే పౌర్ణమివాళ్ళది ఇంతకంటే ఎక్కువ ప్రేమ ఉంటుందా?

**దాదాశ్రీ:** ఆ పౌర్ణమివాళ్ళదే నిజమైన ప్రేమ! ఈ చతర్దశివారిలో ఏదో ఒక దగ్గర లోపం ఉంటుంది. అందువలన పౌర్ణమివాళ్ళదే నిజమైన ప్రేమ.

**ప్రశ్నకర్త:** సంపూర్ణ వీతరాగులైవుండి, ప్రేమ లేకపోవటం అనేది ఉండదు కదా?

**దాదాశ్రీ:** ప్రేమ లేకుండా ఉండనే లేరు కదా ఆయన!

**ప్రశ్నకర్త:** అంటే దాదా, పౌర్ణమి, చతుర్దశి మధ్య తేడా ఉంటుందా, ఇంత ఎక్కువ తేడా?

**దాదాశ్రీ:** చాలా తేడా! తనవాళ్ళకి పౌర్ణమిలాగానే కనిపించవచ్చు కానీ చాలా తేడా ఉంటుంది. నా చేతిలో ఏమైనా ఉంటే కదా! మరి వాళ్ళు, తీర్థంకరుల చేతిలో అయితే అంతా ఉంటుంది. నా చేతిలో ఏముంది? అయినా నాకు పౌర్ణమి అంత సంతోషం కలుగుతుంది! నా శక్తి, నాకోసం ఈ శక్తి ఎంత పనిచేస్తున్నదంటే, నాకు పౌర్ణమి కలిగినట్లుగా అనిపిస్తుంది.

## 'జ్ఞాని' 'ప్రేమతో' బంధింపబడతాడు

**ప్రశ్నకర్త:** ఇప్పుడు ఈ జ్ఞానం తీసుకున్న తర్వాత, రెండు మూడు జన్మలు మిగిలివుంటే, ఆ సమయంలో సంపూర్ణ కరుణ, సహాయత కోసం మీరు బంధింపబడే ఉన్నారు కదా?

**దాదాశ్రీ:** బంధంలో ఉన్నామంటే అర్థం నేను ప్రేమ వలన బంధితుడను. మీరు ఎప్పటి వరకు ప్రేమ పెట్టుకుంటారో అప్పటి వరకు బంధితుడను. మీ ప్రేమ వదిలిపోతే నేను ముక్తుడనౌతాను. నేను ప్రేమకి బందీని. మీ ప్రేమ ప్రాపంచికం వైపు మొగ్గితే నేను వేరైపోతాను. ఆత్మపట్ల ప్రేమ ఉంటే బందీని అవుతాను. ఎలా అనిపిస్తుంది మీకు? బంధంలోనైతే ఉన్నాను కదా! ప్రేమ వలన బంధంలో ఉన్నా కదా!

## శుద్ధ ప్రేమ స్వరూపులైనవారే పరమాత్మ

అహంకారిని సంతోషపెట్టటానికి సమయం పట్టదు. తియ్యతియ్యగా మాట్లాడితే అతను సంతోషపడతాడు. కానీ తియ్యని మాటలు చెప్పినా జ్ఞాని సంతోషపడడు. జ్ఞానిని సంతోషపెట్టే సాధనమేదీ జగత్తులో లేదు. కేవలం తన ప్రేమతోనే సంతోషంగా ఉంటాడు. ఎందుకంటే అతను ప్రేమ కలిగినవాడు. అతని దగ్గర ప్రేమ తప్ప మరేమీ లేదు. పూర్తిగా జగత్తు మీదనే అతని ప్రేమ.

'జ్ఞాని పురుష్' శుద్ధ ప్రేమ ఏదైతే కనిపిస్తుందో, ఎలా బయటకు కనిపిస్తుందో అదే పరమాత్మ. పరమాత్మ ఎవరో వేరుగా ఉన్నవారు కాదు. కనిపించే శుద్ధ ప్రేమ, ఏదైతే తరగదో, పెరగదో, ఎప్పుడూ సమానంగా ఉంటుందో, దాని పేరే పరమాత్మ. ప్రస్ఫుటంగా 'ఓపెన్' గా కనిపించే పరమాత్మ! ఇక జ్ఞానం, అది సూక్ష్మ పరమాత్మ, దాన్ని అర్థం చేసుకోవటానికి సమయం పడుతుంది. అందుకే పరమాత్మ బయట వెతికేది కాదు. బయట ఉన్నదంతా ఆసక్తి. పెరగినిది, తరగని ప్రేమ మాత్రమే ప్రేమ, అదే పరమాత్మ.

**-జై సచ్చిదానంద**

# నవకలమ్

(తొమ్మిది ప్రగాఢ అంతరంగ భావనలు)

(ప్రతిరోజూ మూడుసార్లు చదవండి)

1. ఓ దాదా భగవాన్! దేహధారియైన ఎ జీవాత్మ యొక్క అహంకారము కించిత్ మాత్రము కూడా గాయపడటకు నేను కర్తను, కారాయితను, ప్రేరకుడను, అనుమోదకుడను కాకుండునట్లు నాకు పరమశక్తిని ప్రసాదించండి.

   ఏ దేహధారి జీవాత్మ యొక్క అహంకారమును ఏ మాత్రము గాయపరచకుండు నట్టి సాత్విక వాణి, వార్తన, విచారము కలిగి ఉండునట్లు నాకు పరమశక్తిని ప్రసాదించండి.

2. ఓ దాదా భగవాన్! ఎవరి ధర్మ ప్రమాణములు కించిత్ మాత్రము కూడా కించపడుటకు నేను కర్తను, కారాయితను, ప్రేరకుడను, అనుమోదకుడను కాకుండునట్లు నాకు పరమశక్తిని ప్రసాదించండి.

   ఎవరి ధర్మము యొక్క ప్రమాణమును అణుమాత్రమైన కించపరచ కుండుటకు తగిన, అందరికీ ఆమోద్యమైన సాత్విక వాణి, వార్తన, విచారము కలిగి ఉండునట్లు నాకు పరమశక్తిని ప్రసాదించండి.

3. ఓ దాదా భగవాన్! ఏ దేహధారి ఉపదేశక సాధు, సాధ్వీ, ఆచార్యుల పట్ల అవర్ణవాదం,అపరాధం, అవినయం చేయకుండ ఉండే పరమ శక్తిని ప్రసాదించండి.

4. ఓ దాదా భగవాన్! ఏ దేహధారి జీవాత్మ పట్ల ఏమాత్రమైనా అభావం, తిరస్కారం, నానుండి ఎప్పుడూ జరగకుండా, జరిగించకుండా, కర్తగా ఆమోదించకుండా ఉండగల పరమ శక్తిని ప్రసాదించండి.

5. ఓ దాదా భగవాన్! నేను ఏ దేహధారి జీవాత్మ పట్ల ఎప్పుడూ కఠోరమైన పదజాలంతో, జగడాలమారి పదజాలంతో మాట్లాడకుండా, మాట్లాడించకుండా, లేదా మాట్లాడటానికి ఆమోదించకుండా ఉండగల పరమ శక్తిని ప్రసాదించండి.

ఎవరైనా కఠోరంగా, తగవులాడే భాషలో మాట్లాడితే నేను మృదు సరళ భాషలో మాట్లాడేందుకు పరమ శక్తిని ప్రసాదించండి.

6. ఓ దాదా భగవాన్! నేను ఏ దేహధారి జీవాత్మ పట్ల, స్త్రీ పురుష నపుంసకులు ఏ లింగానికి చెందినవారైనా, వారిపట్ల ఏమాత్రమైనా విషయవికార సంబంధ దోషాలు, కోరికలు, చేష్టలు, లేక ఆలోచనల దోషాలు ఉండకుండా, అలా చేయించకుండా లేదా కర్తగా ఆమోదించకుండా ఉండే పరమ శక్తిని ప్రసాదించండి.

   నేను నిరంతరం నిర్వికారిగా ఉండగల పరమ శక్తిని ప్రసాదించండి.

7. ఓ దాదా భగవాన్! నేను ఏ విధమైన ప్రత్యేక రుచికీ అలవాటుపడకుండా ఉండే శక్తిని ప్రసాదించండి.

   సమరస ఆహారాన్ని తీసుకునే పరమ శక్తిని ప్రసాదించండి.

8. ఓ దాదా భగవాన్! ఏ దేహధారి జీవాత్మ యొక్క ప్రత్యక్ష లేదా పరోక్ష, జీవించివున్నా లేదా మరణించినా, ఎవరిపట్లనైనా ఏమాత్రమైనా అవర్ణవాదం, అపరాధం, అవినయానికి పాల్పడకుండా, అలా చేయించకుండా, లేక కర్తగా ఆమోదించకుండా ఉండగల పరమ శక్తిని ప్రసాదించండి.

9. ఓ దాదా భగవాన్! జగత్ కళ్యాణ కార్యములో సాధనముగా మారుటకు నాకు పరమ శక్తిని ప్రసాదించండి, శక్తిని ప్రసాదించండి, శక్తిని ప్రసాదించండి.

   (పై విధంగా దాదా భగవాన్ని అడుగుతూ ఉండండి. ఇది ప్రతిరోజూ యాంత్రికంగా చదవాల్సిన విషయం కాదు, హృదయంలో ఉంచుకోవలసిన విషయం. ఇది ప్రతిరోజూ ఉపయోగ పూర్వకముగా అనుభూతి చెందాల్సిన విషయం. ఈ నవరత్నాలలో సమస్త శాస్త్రాల సారము ఇమిడి ఉన్నది)

# తెలుగులో దాదా భగవాన్ పుస్తకాలు

| | |
|---|---|
| 1. | అన్ని చోట్లా సర్దుబాటు |
| 2. | విభేదాలను తొలగించడానికి |
| 3. | ఎలాగైనా జస్టిస్ జరిగింది |
| 4. | బాధితుడు తప్పిదము |
| 5. | క్రోధం |
| 6. | చింత |
| 7. | నేను ఎవరు? |
| 8. | భావనతో మెరుగుపడతాయి జన్మ-జన్మలు |
| 9. | మృత్యు సమయం దానికి ముందు, దాని తర్వాత... |
| 10. | ఆత్మ సాక్షాత్కారం |
| 11. | మానవ ధర్మం |
| 12. | సేవ, పరోపకారం |
| 13. | ప్రతిక్రమణ |
| 14. | భార్యాభర్తల దివ్య వ్యవహారం |
| 15. | అంతఃకరణ స్వరూపం |
| 16. | పాప-పుణ్యం |
| 17. | తల్లి-తండ్రి, పిల్లల వ్యవహారం |
| 18. | దాదా భగవాన్? |
| 19. | కర్మ విజ్ఞానం |
| 20. | జగత్తుకి కర్త ఎవరు? |
| 21. | ప్రేమ |


❖ తెలుగులో మరిన్ని పుస్తకాలు జోడించబడుతున్నాయి మరియు త్వరలో అందుబాటులోకి వస్తాయి.

❖ దాదా భగవాన్ పుస్తకాలు వివిధ భాషలలో అందుబాటులో ఉన్నాయి. గుజరాతీ, హిందీ, ఇంగ్లీష్, మరాఠీ, తెలుగు, కన్నడ, ఒరియా, మలయాళం, బెంగాలీ, పంజాబీ, అస్సామీ, తమిళం, జర్మన్, స్పానిష్, రష్యన్, మొదలైనవి.

❖ 'దాదావాణి' పత్రిక ప్రతి నెలా మూడు భాషలలో ప్రచురితమవుతుంది : గుజరాతీ, హిందీ & ఇంగ్లీష్.

❖ అన్ని దాదా భగవాన్ పుస్తకాలు మరియు మ్యాగజైన్‌లు ఆన్‌లైన్ పుస్తక దుకాణంలో కూడా అందుబాటులో ఉన్నాయి : https://store.dadabhagwan.org

# దాదా భగవాన్ ఫౌండేషన్ తెలుగు యూట్యూబ్ ఛానల్




❖ ఇది అడాలజ్ దాదా భగవాన్ ఫౌండేషన్ యొక్క అధికారిక తెలుగు యూట్యూబ్ ఛానెల్.

❖ దిగువ లింక్ నుండి తెలుగు భాషలో సత్సంగ వీడియోలను చూడండి.

**‘Dada Bhagwan Foundation Telugu’ Channel:**

https://dbf.adalaj.org/yttelugu

*Open Link OR*

*Scan QR*

---

*Dada Bhagwan Foundation Youtube video channels are available in other regional languages: Gujarati, Hindi, Marathi, Bengali, Tamil, Telugu, Kannada, Malayalam, Spanish, Portuguese, etc.*

# Persons to Contact

## Dada Bhagwan Foundation

**Adalaj** : **Trimandir**, Simandhar City, Ahmedabad-Kalol Highway
P/O: Adalaj, Dist. Gandhinagar - 382421, Gujarat, India.
Tel: +91-9328661166 / 9328661177
E-mail : info@dadabhagwan.org

**Mumbai** : **Trimandir**, Rushivan, Kajupada, Borivali (E)
Tel: +91-9323528901

| | | | |
|---|---|---|---|
| **Kolkata:** | 9830093230 | **Delhi:** | 9810098564 |
| **Jaipur:** | 9351408285 | **Chennai:** | 7200740000 |
| **Bhopal:** | 9425024405 | **Patna:** | 7352723132 |
| **Indore:** | 9039936173 | **Amravati:** | 9422915064 |
| **Raipur:** | 9329644433 | **Bangalore:** | 9590979099 |
| **Chandigarh:** | 9780732237 | **Hyderabad:** | 9885058771 |
| **Kanpur:** | 9452525981 | **Pune:** | 9422660497 |
| **Bhubaneswar:** | 8763073111 | **Jalandhar**: | 9814063043 |
| **Varanasi:** | 9795228541 | **Sangli:** | 9423870798 |

| | |
|---|---|
| **USA: Dada Bhagwan Vignan Institute**<br>Tel: + 1-877-505-DADA (3232)<br>Email: info@us.dadabhagwan.org | **U.K: Dada Darshan (UK)**<br>Tel: +44 330-111-DADA (3232)<br>Email: info@uk.dadabhagwan.org |
| **Germany** : +49 700 32327474<br>**UAE** : +97 1557316937<br>**Kenya** : +25 4722722063<br>**Dubai** : +971 501364530 | **Australia** : +61 421127947<br>**Singapore** : +65 81129229<br>**New Zealand** : +64 210376434 |

Website : www.dadabhagwan.org



## శుద్ధ ప్రేమ స్వరూపూపమే పరమాత్మ

'జ్ఞాని పురుష్' శుద్ధ ప్రేమ ఏదైతే కనిపిస్తుందో, ఎలా బయటకు కనిపిస్తుందో అదే పరమాత్మ. పరమాత్మ వేరే ఎవరో వేరుగా ఉన్నవారు కారు. కనిపించే శుద్ధ ప్రేమ, ఏదైతే తరగదో, పెరగదో, ఎప్పుడూ సమానంగా ఉంటుందో, దాని పేరే పరమాత్మ. ప్రస్ఫుటంగా (ఓపెన్‌గా) పైకి కనిపించే పరమాత్మ! ఇక జ్ఞానం సూక్ష్మ పరమాత్మ. దాన్ని అర్థం చేసుకోవటానికి సమయం పడుతుంది. అందుకే పరమాత్మ బయట వెతికేది కాదు. బయట మొత్తం ఆసక్తే ఉన్నది.

-దాదాశ్రీ

मूल दीपक से प्रकटे दीपमाला

dadabhagwan.org

9 788198 166760

Printed in India

Price ₹70